www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
విజయవాడ సిటీ

గురువారం | 22-2-2018 | పేజీలు: 16 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 58 సంచిక: 308 | శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, శుక్లపక్షం; తిథి: సప్తమి రా. 2.29 తదుపరి అష్టమి; నక్షత్రం: భరణి మ. 1.34 తదుపరి కృత్తిక; వర్జ్యం: రా. 1.08-2.41; దుర్ముహూర్తం: ఉ. 10.34-11.20; మ. 3.11-3.58; అమృతఘడియలు: ఉ. 8.52-10.26; రాహుకాలం: మ. 1.30-3.00; సూర్యోదయం: 6.42; సూర్యాస్తమయం: 6.16

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



సెల్వరాజ్‌ను తీసుకెళుతున్న గ్రామస్తులు

వృద్ధాశ్రమంలో శవ దందా!

మృతదేహాలను కుళ్లబెట్టి ఎముకలు విదేశాలకు..

కాంచీపురం ఆశ్రమంలో నెలకు 40మంది మృతి

మృతుల్లో తెలుగువాళ్లూ?

16

పీఎన్‌బీ జీఎం జిందాల్ అరెస్టు

నీరవ్‌కు ఎల్‌వోయూలు ఆయన హయాంలోనే

ఈపీఎఫ్ వడ్డీలో కోత

8.65 నుంచి 8.55 శాతానికి తగ్గింపు

16

టెట్ పేపర్-2 (సోషల్)

గ్రాండ్ టెస్ట్

-నేటి టాబ్లాయిడ్‌లో



అమరావతిలో సాధికార మిత్రలతో నేరుగాను, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న సీఎం

5 కోట్ల ఆంధ్రులది

ఒకే మాట ఒకే బాట

ఇవ్వాల్సిన నిధులివ్వకుంటే వదిలిపెట్టం

ఆంధ్రుల కసి అందరికీ తెలుసు

కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించారు

పాలకుల తప్పులకు ప్రజల్ని బలిచేయొద్దు

పోరాడుతూనే అభివృద్ధి సాధిస్తాం

'సాధికార మిత్ర'లతో చంద్రబాబు

అమరావతి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): "ఐదు కోట్ల ఆంధ్రులది ఒకే మాట, ఒకే బాట! రాష్ట్రాభివృద్ధికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుంటే వదిలిపెట్టేది లేదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం ఆయన సాధికార మిత్రలతో నేరుగాను, వీడియో కాన్ఫరెన్స్ ద్వారాను

మిగతా 14వ పేజీలో...

రౌడీల ఫొటోలు ఆన్‌లైన్‌లో.. 14

ఉద్యోగులకు డీఏ పెంపు

2.096 శాతం పెరుగుదల

ఏసీబీలో 350 పోస్టులు

రెవెన్యూ సహాయకులకు అదనంగా రూ.300

4188 కోట్లతో నాన్-అమృత్ పట్టణాల అభివృద్ధి

రాష్ట్ర ఆర్థికాభివృద్ధి బోర్డుకు స్వయం ప్రతిపత్తి

కేబినెట్ కీలక నిర్ణయాలు

14

భూ రికార్డులు సరిచేయడమెలా?!

కేబినెట్‌లో 'భూధార్'పై చర్చ

కేంద్ర నిధుల కోసం మంత్రులు ప్రయత్నించాలి: సీఎం

గిట్టుబాటు ధరకై 500 కోట్లు



న్యాయం కోసం!

కమల్ కొత్త పార్టీ ప్రారంభం



పేరు.. 'మక్కల్ నీది మయ్యం'

దక్షిణాది రాష్ట్రాల సంకేతంగా జెండా

మదురైలో భారీ బహిరంగ సభ

అవినీతిపరుల బండారం బయటపెడతా

కార్యకర్తలు, అభిమానులే నా ధైర్యం

ఉద్వేగంగా ప్రసంగించిన కమల్

చెన్నై, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): విలక్షణ విశ్వ నటుడు కమల్ హాసన్ రాజకీయ అరంగేట్రం చేశారు. 'మక్కల్ నీది మయ్యం' (ప్రజా న్యాయ కేంద్రం) పేరిట సొంత పార్టీని స్థాపించారు. బుధవారం రామేశ్వరంలో అబ్దుల్‌కలాం నివాసం నుంచి యాత్ర ప్రారంభించిన ఆయన... మదురైలో జరిగిన

మిగతా 5వ పేజీలో...

చంద్రబాబు నా హీరో

5

ఆయన ఆదర్శ పాలకుడు

అనుకున్నది సాధించే పట్టుదల

ప్రజాకాంక్షలే రాజకీయ విధానమన్నారు

బహిరంగ సభలో కమల్ హాసన్ వెల్లడి

మా మనోస్థైర్యం

దెబ్బతీయొద్దు

నిస్వార్థంగా సతీశ్‌చంద్ర సేవలు

ఆయన్ను బెదిరించడం బాధ్యతారాహిత్యం

విజయసాయిరెడ్డి తీరు గర్హనీయం

ఐఏఎస్ అధికారుల సంఘం ధ్వజం

2

నో బిల్లింగ్.. నో క్యాష్

పేదలకు ఉచితంగా సేవలు.. 200 కోట్లతో కేన్సర్ ఆస్పత్రి

బెంగళూరులో నిర్మాణం.. బెజవాడ వ్యాపారి ఔదార్యం



ఢిల్లీ ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శించిన కియ కారు

కియ.. కమాల్

భారతీయులను ఆకట్టుకునే డిజైన్

అత్యుత్తమ సాంకేతికత, నైపుణ్యం

అనంతలో వచ్చే మార్చినాటికే సిద్ధం

2019 దీపావళికి మార్కెట్‌లోకి

'కియ' ప్రతినిధుల ప్రకటన

నేడు కియ ప్లాంటుకు చంద్రబాబు

12

నవ్యాంధ్రలో ఏర్పాటవుతున్న అతి భారీ ఆటోమొబైల్ పరిశ్రమ 'కియ'లో గురువారం కీలకఘట్టం నమోదవుతోంది. అనంతపురం జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంటులో 'ఫ్రేమింగ్ ఇన్‌స్టలేషన్' పనులను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా బెంగళూరులో 'కియ' ప్రతినిధులు బుధవారం తమ కార్లను ప్రదర్శించారు. అనంతపురం ప్లాంటులో మూడేళ్లలో ఎలక్ట్రిక్ కారును కూడా ఉత్పత్తి చేస్తామన్నారు.

గ్రూప్-1 శిఖరంపై

రైతు బిడ్డలు

లక్ష్య సాధనలో అడ్డురాని పేదరికం

ప్రభుత్వ బడిలో చదివొచ్చిన టాపర్

టీచర్ నుంచి గ్రూప్1 వరకు

2వ ర్యాంకర్ విజయ ప్రస్థానం

ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉంటూనే

మరికొందరి సక్సెస్



ఆకుల వెంకటరమణ (1వ ర్యాంకర్)




హేమలత (2వ ర్యాంకర్)

వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినా..ప్రభుత్వ పాఠశాలలో చదివినా ఉన్నత లక్ష్యాలను అందుకోవచ్చని చాటారు ఆకుల వెంకటరమణ, హేమలత. గ్రూప్-1లో వెంకట రమణ మొదటి ర్యాంకు సాధించగా... హేమలత రెండో ర్యాంకర్. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన వెంకటరమణ తల్లిదండ్రులు ఆకుల శ్రీరాములు, లక్ష్మీ నరసమ్మ. వ్యసాయదారుల కుటుంబం. వీరికి నలుగురు సంతానం కాగా, వెంకటరమణ మూడోవాడు. ప్రాథమిక విద్యాభ్యాసం మున్సిపల్

మిగతా 2వ పేజీలో...

'ఆంధ్రజ్యోతి'తో విజేతల మనోగతం -2లో..



సాయి.. సద్గురువా? దేవుడా?



పరంజ్యోతి Paramjyothi

షిర్డీ సాయి ఎవరు? దేవుడా? గురువా? ఎప్పుడైనా సాయి తనను తాను దేవుడిగా ప్రకటించుకున్నారా? కేవలం గురువుగా మాత్రమే మార్గదర్శకత్వం చేశారా?.. మొదలైన ప్రశ్నలు గత కొద్దికాలంగా తలెత్తుతూనే ఉన్నాయి. తరచి చూస్తే వీటికి సమాధానాలన్నీ సాయి జీవితం నుంచి మనకు లభిస్తాయి. సాయితత్వం అంటే ప్రేమతత్వం అనే విషయం అందరికీ తెలిసినదే. మరి ఆయన దేవుడా? లేక సద్గురువా అనే విషయంలోకి వెళ్లే ముందు.. ఈ రెండు పదాలకు మధ్య ఉన్న తేడాని మనం గమనించాలి. సద్గురువు తన శిష్యులకు జ్ఞానమార్గాన్ని చూపించి వారిని తనతో పాటు ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తూ దైవానికి దగ్గర చేస్తాడు. శిష్యుల అజ్ఞానాన్ని పటాపంచలు చేసి జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు. ఇక దేవుడు మానవరూపం ధరిస్తే దాన్ని అవతారం అంటారు. అవతారమూర్తికి పంచతత్వాలపై నియంత్రణ ఉంటుంది. సాయిలో ఈ రెండు లక్షణాలూ స్పష్టంగా మనకు కనపడతాయి. చాలా మంది భక్తులకు షిర్డీ సాయి సన్నిధిలో అన్ని బాధలూ తొలగిపోయినట్లు అనిపిస్తాయి. మరికొందరు భక్తులకు అవసరమైన సందర్భాల్లో సాయి మహిమలు చూపాడు తప్ప తాను దేవుడిని అని ప్రకటించుకుని ప్రజలను నమ్మించలేదు. అందుకే సాయి కొందరికి సద్గురువు. కొందరికి దేవుడు. సాయి బోధనలైన జీవకారుణ్యం, సర్వమత సమానత్వం, సామాజిక సౌభ్రాతృత్వం మొదలైనవన్నీ మన ఆధునిక సమాజానికి పనికొచ్చేవే! అందుకే ఆయన ప్రవచించిన ప్రేమతత్వం ఆయన మరణించిన ఇన్నేళ్ల తర్వాత కూడా ఖండఖండాంతరాల్లోనూ వ్యాప్తి చెందుతోంది. ఈ సమయంలో ఆయన దేవుడా? లేక కేవలం గురువా? అనే విషయంపై చర్చ కన్నా ఆయన చెప్పిన విలువలను పాటించడం మంచిది!

- భానుచంద్ర సత్పతి

మా మనోస్థైర్యం దెబ్బతీయొద్దు

- నిస్వార్థంగా సతీశ్‌చంద్ర సేవలు
- ఆయన్ను బెదిరించడం బాధ్యతారాహిత్యం
- విజయసాయిరెడ్డి తీరు గర్హనీయం
- ఐఏఎస్ అధికారుల సంఘం ధ్వజం

అమరావతి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి):ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీశ్‌చంద్రపై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన విమర్శలను రాష్ట్ర ఐఏఎస్ అధికారుల సంఘం ఖండించింది. తాము అధికారంలోకి వస్తే సతీశ్‌చంద్ర సంగతి చూస్తామని హెచ్చరించడం బాధ్యతా రాహిత్యమని సంఘం రాష్ట్ర కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రానికి సతీశ్‌చంద్ర నిస్వార్థంగా సేవలందిస్తున్నారని.. అమరావతి నుంచి పాలన నడిచేలా తగిన ఏర్పాట్లు ఒక క్రమపద్ధతిలో చేసుకుంటూ వస్తున్నారని వివరించారు. అనేక సవాళ్లతో లక్ష్యాలను సాధించేందుకు శ్రమిస్తున్న సివిల్ సర్వీసు అధికారుల మనోధైర్యం దెబ్బతీసేలా మాట్లాడడం తగదని పేర్కొన్నారు. అలాగే ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై జరిగిన దాడిని కూడా తమ సంఘం ఖండిస్తోందని తెలిపారు.

ఏ-2 వ్యాఖ్యలను ఖండిస్తున్నాం: సోమిరెడ్డి

వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ కుడిభుజం విజయసాయిరెడ్డి సివిల్ సర్వీసు అధికారులనుద్దేశించి చేసిన వ్యాఖ్యలపై వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 11 అవినీతి కేసుల్లో రెండో ముద్దాయిగా ఉన్న వ్యక్తి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 'ఈ ఇద్దరు అధికారులు పిలిస్తే పరిగెత్తే అసమర్థులా మీ ఎమ్మెల్యేలు? వైఎస్ హయాంలో 12 మంది ఐఏఎస్‌లు జగన్ స్వార్థానికి కేసుల్లో ఇరుక్కుని కోర్టు బోనుల్లో నిలబడాల్సి వచ్చింది' అని అన్నారు. ఢిల్లీ సీఎస్‌పై దాడి జరిగినా సీఎం అరవింద కేజ్రీవాల్ చూస్తూ కూర్చోవడం దురదృష్టకరమన్నారు.

గ్రూప్-1 శిఖరంపై రైతు బిడ్డలు

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలలోను.. టెన్త్ వరకూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్ జూనియర్ కళాశాలలోనూ సాగింది. విజయవాడ కేఎల్ వర్సిటీలో బీటెక్ పూర్తయిన తర్వాత క్యాంపస్ సెలక్షన్‌లో హైదరాబాద్‌లోని క్వార్‌కోర్ లాజిక్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతుండగానే తండి చనిపోయినా తల్లి, సోదరులు ఇచ్చిన ప్రోత్సాహంతో లక్ష్యందిశగా అడుగులు వేశారు. 2011లో గ్రూప్-1 పరీక్షలు రాసి... నిన్నటి ఇంటర్వ్యూల వరకూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లారు. మొదటి ప్రయత్నంలోనే గ్రూప్-1కు ఎంపికై సత్తాచాటారు. రెండో ర్యాంకర్ హేమలతది కూడా వ్యవసాయ కుటుంబమే. శ్రీకాకుళం జిల్లా కనుగులవాని పేటకు చెందిన ఆమె తండ్రి కనుగుల ప్రసాదరావు రైతు. తల్లి సుజాత గృహిణి. హైదరాబాద్ అంబేద్కర్ యూనివర్సిటీలో ఎంఏ, 2004లో డీఎడ్ అయిన తర్వాత 2005లో డీఎస్సీ ద్వారా ఎస్జీటీగా ఎంపికయ్యారు. శ్రీకాకుళం జిల్లా ఎల్ ఎన్‌పేటలో ఆరున్నరేళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు. 2012లో గణాంకాధికారిగా పనిచేశారు. 2014లో పార్వతీపురం పంచాయతీరాజ్ కార్యాలయంలో డివిజనల్ గణాంక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ విధుల్లో ఉంటూనే తన లక్ష్యం దిశగా అడుగులు వేసి సక్సెస్ అయ్యారు హేమలత.

- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్

టాపర్ల మనోగతం

మనం ఎక్కడి నుంచి వచ్చాం అన్నది కాదు. మన మార్గం ఏమిటన్నదే ముఖ్యం. మన లక్ష్యం ఏమిటన్నదే కీలకం. అది సాధించాలనే పట్టుదల ఉంటే ఎలాంటి కష్టాన్నైనా అధిగమిస్తాం. విజయాన్ని అందుకుంటాం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1 (2011) ర్యాంకర్లుగా నిలిచిన వారందరిదీ ఇదే నేపథ్యం. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడిన వారంతా.. తమ విజయానికి దోహదపడిన అంశాలను వెల్లడించారు.

ప్రణాళిక అవసరం



ప్రకాశం జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నాను. మహిళల విభాగంలో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకర్‌ని. ప్రణాళికాబద్ధంగా చదవడంవల్లే ర్యాంకు సాధించా. మాది చీరాల సమీపంలోని కొత్తపేట. చీరాలలోనే చదువుకున్నాను. గుంటూరులోని కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ బయోటెక్నాలజీ పూర్తిచేశాను. 2011లో గ్రూపు-1 రాయగా, కోర్టు కేసులతో ఆ ఫలితాలు నిలిచిపోవడంతో, 2012లో గ్రూపు-2 రాసి డిప్యూటీ తహశీల్దార్‌గా ఉద్యోగం పొందాను. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో డిప్యూటీ తహశీల్దారుగా పనిచేసి పదోన్నతిపై ప్రస్తుతం కలెక్టరేట్‌లో సెక్షన్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్నాను.

- మారెళ్ల సృజన (ఆరో ర్యాంకర్)

బట్టీ చదువులకు కాలం చెల్లింది

బట్టీ చదువులకు కాలం చెల్లింది. విషయంపై అవగాహన, లోతైన విశ్లేషణ చేయగలిగితే పోటీ ప్రపంచంలో గెలుపొందవచ్చు. చదువుపై ఏకాగ్రత, పట్టుదల ముఖ్యం. ప్రభుత్వం ఏ అవకాశం ఇచ్చినా వ్యవసాయం, విద్యారంగాలపై ప్రత్యేక దృష్టి పెడతాను. మార్కాపురంలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్య, రైతాంగం పడుతున్న ఇబ్బందులు, ఆర్థిక సమస్యలతో విద్యకు దూరమవుతున్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కార మార్గాలపై దృష్టి పెడతా.

- ఆకుల వెంకట రమణ (మొదటి ర్యాంకర్)

ప్రభుత్వ కొలువుల్లో ఉంటూనే!

ఈసారి శ్రీకాకుళం జిల్లా నుంచి గ్రూప్-1 పరీక్షల్లో అభ్యర్థులు సత్తా చాటారు. సరుబుజ్జిలి మండలం కూనజమ్మన్నపేటకు చెందిన కిల్లి మన్మథరావు జిల్లా రిజిస్ట్రార్‌గా, పొందూరుకు చెందిన మొగదాల వీర్రాజు వాణిజ్య పన్నులశాఖ అధికారిగా, శ్రీకాకుళం పట్టణానికి చెందిన కుప్పిలి ఫణీంద్ర గ్రూప్-1 పోస్టుకు ఎంపికయ్యారు. వీరంతా వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ రేయింబవళ్లు శ్రమించి గ్రూప్-1 సాధించడం విశేషం.

శ్రమయేవ జయతే



లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతి ఒక్కరూ సంపూర్ణంగా శ్రమించాలి. గ్రూప్-1 పరీక్షల్లో 783 మార్కులకు గాను 470 మార్కులు వచ్చాయి. నిరంతర సాధనతోనే గ్రూప్-1లో విజయం సాధించాను.

- హేమలత (రెండో ర్యాంకర్)

ఇష్టపడి చదివితే విజయం



లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి.. కష్టపడి చదివా. ఈ విజయంలో కుటుంబ సభ్యుల సహకారం కూడా ఉంది. టైమ్‌టేబుల్ వేసుకుని రోజుకు 13 గంటలు చదివేవాడిని. మాది విజయనగరం జిల్లా పార్వతీపురం. నాన్న అప్పలనాయుడు తోటపల్లి బ్యారేజీ యూనిట్-1లో డిప్యూటీ తహశీల్దారు. తల్లి గృహిణి. హైదరాబాద్‌లో గ్రూప్ పరీక్షల కోసం కోచింగ్ తీసుకున్నా. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైంది.

- భవానీ శంకర్ (మూడో ర్యాంకర్)



క్షమాభిక్ష పథకం కింద సొంతగడ్డకు తిరిగి రావాలనుకొంటున్న ప్రవాసాంధ్రులకు సాయపడేందుకు మంత్రి కొల్లు రవీంద్ర బృందం కువైత్ వెళ్లింది. బుధవారం రాష్ట్రానికి పయనమైన ప్రవాసాంధ్రులతో కువైత్ ఎంబసీ వద్ద మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ఆన్‌లైన్ నుంచే ఖజానాలోకి!

- 26న సీఎం చేతుల మీదుగా ప్రారంభం.. క్షణాల్లోనే నగదు జమ

అమరావతి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి):ఖజానా శాఖలో బ్రిటిష్ కాలం నుంచి అమలవుతున్న పద్ధతులకు స్వస్తి పలికేందుకు ఆర్థిక శాఖ సిద్ధమైంది. నిధులు జమ చేసేందుకు ప్రస్తుతం సుదీర్ఘ విధానాన్ని అనుసరిస్తున్నారు. దీంతో జమలు ఆలస్యమైపోతున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఆర్థిక శాఖ ఇకపై ఆన్‌లైన్ నుంచే ఖజానాకు నిధులు క్షణాల్లోనే జమయ్యే ఏర్పాట్లు చేసింది. కొత్త విధానంలో మొబైల్, నెట్ బ్యాంకింగ్ ద్వారా ఖజానాలో నిధులు జమ చేయవచ్చు. ఈ విధానాన్ని ఈ నెల 26న సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నట్టు టెక్నికల్ అధికారులు చెప్పారు. ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్ సర్వీసెస్ ద్వారా సమగ్ర ఆర్థిక పర్యవేక్షణా విధానంతో దీనిని అమలు చేయనున్నారు. ఏ బ్యాంకు ద్వారానైనా ఆన్‌లైన్ విధానంలో ఖజానాకు నిధులు జమ చేయవచ్చు. దీనికి సంబంధించిన సమగ్ర వివరాల కోసం త్వరలో టోల్‌ఫ్రీ నెంబరును కూడా అందుబాటులోకి తేనున్నారు.

సమ్మెలోకి విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు

- ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు.. అవుట్ సోర్సింగ్‌ను వాడుకోండి
- ఇంధన శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశం

అమరావతి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ విద్యుత్ కాంట్రాక్టు సిబ్బంది బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఇంధన శాఖ అధికారులను ఆదేశించింది. కాగా, కాంట్రాక్టు సిబ్బంది సమస్యలపై ఇంధన శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావు మంగళవారం సానుకూలంగా స్పందించినా.. సిబ్బంది సమ్మెకు దిగడంపై ప్రభుత్వం ఆవేదన వ్యక్తం చేసింది. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అసౌర్యం కలగకుండా నిరంతర సరఫరా జరిగేందుకు వీలుగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో అవుట్ సోర్సింగ్ సిబ్బందికి సెలవులను రద్దు చేశారు. మరోపక్క, ఇంధన పంపిణీ, సరఫరా సంస్థల చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఇతర సిబ్బందితో సీఎండీ విజయానంద్ వీడియో, టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాగా, కాంట్రాక్టు సంస్థల ద్వారా జీతాల చెల్లింపులు జరపడం వల్ల 33% వేతనంలో కోత వస్తోందని, ఇకపై ఇంధన సంస్థలే జీతాలు చెల్లించాలని, ఉద్యోగుల సీనియారిటీని బట్టి జీతభత్యాల చెల్లింపు ఉండాలని, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

వారసత్వ హక్కు అమలు చేయండి:అర్చక సమాఖ్య

అమరావతి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి):వారసత్వ హక్కుకు సంబంధించిన తుది నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేసి, అమలు చేయాలని అర్చక సమాఖ్య ప్రతినిధులు దేవదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావును కోరారు. బుధవారం సచివాలయంలో వారు మంత్రిని కలిశారు. అర్చకుల ఆత్మావలోకన సదస్సులో తీర్మానించిన డిమాండ్లను మంత్రికి వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి మార్చి మొదటి వారంలో అధికారులు, అర్చక సమాఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ సమావేశంలోనే అర్చకుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, టి.డి.జనార్థన్ అర్చకుల సమస్యలపై చర్చించారు.



కమ్రుద్దీన్ దంపతులతో డాక్టర్ సుందరాచారీ, న్యూరాలజీ వైద్యులు

దారికొచ్చిన 'గజనీ'!

- జీజీహెచ్‌లో అరుదైన చికిత్స

గుంటూరు (మెడికల్) ఫిబ్రవరి 21: గజనీ సినిమాలో హీరో ప్రవర్తన ఎలా ఉంటుందో మనకు తెలిసిందే. అలాంటి పరిస్థితే ఎదురైంది గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన ఒక వ్యక్తికి. ఒక ప్రవేట్ కంపెనీలో అకౌంట్‌గా పనిచేస్తున్న కమ్రుద్దీన్(50) ప్రవర్తనలో కిందటి ఏడాది అక్టోబరు నుంచి మార్పు వచ్చింది. 'మాట తీరు మారింది. ఫ్యాంటు మీద ఫ్యాంటు వేసుకోవడం, మన గేదెలు ఏవీ? అని ప్రశ్నించడం, ఎప్పుడూ పిల్లలపై చేయి చేసుకోని అతను అదే పనిగా వారిని కొట్టడం, వీధుల్లో పరుగెత్తడం' వంటివి చేస్తుండంతో కుటుంబసభ్యులు అతనికి దెయ్యం పట్టిందని భావించి తాయెత్తులు కట్టించారు. రూ.3 లక్షలు ఖర్చు చేసినా గుణం కుదరలేదు. చివరికి గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో జబ్బు నయం కావడంతో కుటుంబసభ్యులే ఆశ్చర్యపోయారు.

ఇదొక న్యూరో సైకియాట్రి సమస్య. 'ఆటోఇమ్యూన్ ఎన్‌సెఫలైటిస్'. వైద్య విద్యార్థులు పుస్తకాల్లో చదువుకోవడం తప్ప ప్రత్యక్షంగా రోగులను చూడటం ఇదేనని జీజీహెచ్ న్యూరాలజీ అధిపతి డాక్టర్ ఎన్‌వీ సుందరాచారి బుధవారం విలేకర్లకు తెలిపారు. 'మెదడులో ల్యూసిన్ గ్లయోమా ఇనిహ్బిటెడ్" (ఎల్‌జీఐ-1) అనే ప్రోటీన్ ఉంటుంది. ఇది మెదడు ఉపరితల కణాలను సమన్వయపరుస్తుంది. ఆటోఇమ్యూన్ ఎన్‌సెఫలైటిస్ రోగుల్లో యాంటీబాడీస్ తయారై ఈ ప్రోటీన్‌పై దాడి చేస్తాయి. దీనివల్ల ఈ కణాలు దెబ్బతిని వ్యక్తి ప్రవర్తనలో వింత మార్పులు కనిపిస్తాయి' అని డాక్టర్ సుందరాచారి తెలిపారు. స్టెరాయిడ్లతో చికిత్స చేయడంతో కొద్ది రోజుల్లోనే బాధితుడు పూర్తిగా కోలుకున్నట్లు ఆయన చెప్పారు.

సాఫీగా టెట్

- తొలిరోజు 92.56% మంది హాజరు.. నందిగామ కేంద్రంలో సర్వర్ ఇబ్బంది
- హైదరాబాద్‌లో సెంటర్ మార్పు.. గందరగోళం

ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్: ఏపీ సహా హైదరాబాద్‌లో బుధవారం ప్రారంభించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) తొలిరోజు సాఫీగా ముగిసింది. తొలిరోజు ఉదయం, మధ్యాహ్నం నిర్వహించిన పేపర్-1 పరీక్షకు 92.56% మంది అభ్యర్థులు హాజరయ్యారు. విశాఖలో 6,437 మంది అభ్యర్థులు 18 కేంద్రాల్లో పరీక్ష రాశారు. కడపలో 10 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 2,791 మంది హాజరయ్యారు. విజయవాడలో 16 కేంద్రాల్లో 2,851 మంది పరీక్ష రాశారు. కృష్ణా జిల్లా నందిగామలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో సర్వర్ సమస్య తలెత్తడంతో దాదాపు అరగంటసేపు పరీక్ష నిలిచిపోయింది. హైదరాబాద్‌లో చివరి నిముషంలో పరీక్షా కేంద్రాన్ని మార్చడంతో 600 మంది అభ్యర్థులు ఆందోళనకు గురయ్యారు. చర్లపల్లి ఫేజ్-5లోని లక్ష్మణ్ ఐటీ అకాడమీలో 600 మంది పరీక్ష రాయాల్సి ఉంది. ఈ కేంద్రాన్ని హయత్‌నగర్‌లోని వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌తో పాటు బోడుప్పల్‌లోని సూర్య టెక్నాలజీ అకాడమీలకు మార్చారు. విషయం తెలియని అభ్యర్థులు లక్ష్మణ్ అకాడమీకి చేరుకున్నారు. ఈ సమయంలో కేంద్రాన్ని మార్చారని తెలియడంతో ఆందోళనకు గురయ్యారు. అయితే, యాజమాన్యం 9 గంటల సమయంలో వాహనాలలో అభ్యర్థులను హయత్‌నగర్‌కు తరలించింది.





తల్లులు పరీక్ష రాసేందుకు వెళ్లగా.. ఆయా పరీక్షా కేంద్రాల దగ్గర చిన్నారులను చూసుకుంటున్న కుటుంబ సభ్యులు.

విజయనగరం జిల్లా కొత్తవలసకు చెందిన దేముడు ఉదయం 8.03 గంటలకు వధువు మెడలో తాళికట్టి.. పెళ్లిదుస్తుల్లోనే ఉదయం 9.30కి పరీక్షకు వెళ్లాడు

నో బిల్లింగ్.. నో క్యాష్

- పేదలకు ఉచితంగా సేవలు
- 200 కోట్లతో కేన్సర్ ఆస్పత్రి
- బెంగళూరు శివారులో నిర్మాణం
- విజయవాడ వ్యాపార వేత్త ఔదార్యం

బెంగళూరు, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): తల్లి కేన్సర్‌తో చనిపోయింది. సోదరికి బ్రెస్ట్ కేన్సర్, సోదరుడికి లుకేమియా. ఇలా కుటుంబసభ్యులు పడిన బాధను చూసిన ఆ వ్యాపారవేత్త చలించిపోయారు. తమకే ఇలా ఉంటే ఇక పేదల సంగతి ఏమిటని ఆవేదన చెందారు. అంతటితో ఆగకుండా సమాజానికి ఏదో ఒకటి చేయాలని భావించి ఒక మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టారు. పేదల కోసం రూ.200 కోట్లతో కేన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నారు. ఇక్కడన్నీ ఉచిత సేవలే. ఆయనే విజయ్ తాతా. విజయవాడకు చెందిన ఈ వ్యాపారవేత్త కర్ణాటకలో స్థిరపడ్డారు. రియల్‌ఎస్టేట్, నిర్మాణరంగంలో మంచి పేరు సంపాదించుకున్నారు. బెంగళూరు శివారు అత్తిబెలెలో నిర్మించబోతున్న ఈ కేన్సర్ ఆస్పత్రి వివరాలను కుమార్తె సాంచి ఆరో పుట్టినరోజు సందర్భంగా భార్య అమృతా తాతాతో కలిసి బుధవారం మీడియాకు వివరించారు. రియల్‌ఎస్టేట్, నిర్మాణరంగాల ద్వారా ఆశించనంత సంపాదించామని, ఇక తన వంతుగా సమాజానికి ఏదైనా మంచి చేయాలనే తపనతో కేన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం రూ.100 కోట్లతో 50 ఎకరాల భూమి కొనుగోలు చేసి, మరో రూ.వంద కోట్లతో ఆస్పత్రి భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. న్యూ ఇండియా ట్రస్టు ద్వారా ఉచితంగా సేవలు అందిస్తామన్నారు. దాతల సహకారం తీసుకోబోమని, బిల్లింగ్, క్యాష్ కౌంటర్‌లు ఉండబోవని పూర్తిగా సొంత నిధులతోనే ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. కేవలం పేద రోగులకు మాత్రమే వైద్యం ఉంటుందని స్పష్టం చేశారు. నాలుగేళ్లుగా 40 మంది అనాథ చిన్నారులకు ప్రత్యేక వసతిని కల్పించి విద్యాభ్యాసం అందిస్తున్నట్లు వివరించారు. ప్రతి పండుగ, వేడుకను వారిమధ్యనే జరుపుకుంటున్నట్లు విజయ్ తాతా తెలిపారు. ఈ ఆసుపత్రికి 150 పడకల సామర్థ్యం ఉంటుందని, డిసెంబరు చివరికి ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు ఇమ్రాన్‌హష్మి మాట్లాడుతూ కేన్సర్‌తో కుమారుడిని కోల్పోయానని అందుకే ఉచితంగా కేన్సర్ ఆస్పత్రి నిర్మిస్తున్నారని తెలిసి వచ్చానన్నారు.



మీడియా సమావేశంలో విజయ్‌తాతా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్‌హష్మి తదితరులు

లోకం తీరు



ఉష్ణోగ్రతలు


కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
శ్రీకాకుళం	16.0	35.0
కడప	17.0	38.0
అనంతపురం	17.4	35.0
విశాఖపట్నం	18.4	32.4
గుంటూరు	19.5	36.0
హైదరాబాద్	19.9	32.3
విజయవాడ	20.0	32.9
కర్నూలు	21.1	35.9

ఎండలు పెరుగుతున్నాయ్

- గ్లోబల్ వామింగ్‌పై అధ్యయనం జరగాలి
- ఎన్డీఎంఏ సభ్యుడు ఆర్కే జైన్



అమరావతి, విజయవాడ, ఫిబ్రవరి 21(ఆంధ్ర జ్యోతి): ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో వస్తున్న మార్పులతో రాబోయే రోజుల్లో వేసవిలో వడగాడ్పులు, వేడి మరింతగా పెరుగుతాయని జాతీయ విపత్తుల నివారణ సంస్థ సభ్యుడు ఆర్‌కే జైన్ స్పష్టం చేశారు. గ్లోబల్ వామింగ్‌కు సంబంధించిన అంశాలపై ఇంకా పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. వేసవిలో వడగాడ్పులు- ముందస్తు ఉపశమన చర్యలు అంశంపై విజయవాడలోని ఓ ప్రైవేటు హోటల్‌లో జాతీయస్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆర్‌కే జైన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జపాన్‌లోని సెండాయ్‌లో 2015లో నిర్వహించిన సదస్సులో 175 దేశాలు ఈ అంశంపై చర్చించాయని గుర్తు చేశారు. ప్రపంచ దేశాల్లో వడగాడ్పులపై అవలంబిస్తున్న విధానాలను పరిశీలించి మనదేశంలో అమలుపరిచేలా కార్యాచరణను రూపొందించాలని కోరారు. జాతీయ విపత్తుల నివారణ శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ వి. తిరుప్పగ మాట్లాడుతూ వడగాడ్పుల తీవ్రత వాతావరణంలో వచ్చే మార్పులపై ఆధారపడి ఉంటుందన్నారు.



మార్కెట్లో బక్రాలు లేరనుకుంటున్నా!

మార్కెట్లో 'బక్రాలు' ఉన్నారని నేను అనుకోవడం లేదు. రూ.70,000 కోట్లు కూడబెట్టి, ఎయిర్ ఇండియాను కొనాలంటే ఏ ఒక్కరూ ముందుకురారని అనుకుంటున్నాను.

- అశోక్ గజపతిరాజు, కేంద్ర మంత్రి



రాహుల్ ఓ బచ్చా!

ఆ బచ్చాను (రాహుల్‌గాంధీ) కర్ణాటకకు తీసుకొచ్చారు. ఇప్పుడు 150కిపైగా సీట్లలో గెలుస్తామని మాకు ఇంకా నమ్మకం కుదిరింది. 70 ఏళ్లుగా కాంగ్రెస్ 'గరీబీ హటావో' అంటోంది గానీ పేదల బతుకులు మురికివాడల్లోనే తెల్లారిపోతున్నాయి. పేదల అభ్యున్నతి మాతోనే సాధ్యం.

-యడ్యూరప్ప, బీజేపీ నేత (పార్టీ సోషల్ మీడియా కాంక్లేవ్‌లో)

లేజర్ కిరణాలతో స్మార్ట్‌ఫోన్లకు వైర్‌లైస్ చార్జింగ్

వాషింగ్టన్, ఫిబ్రవరి 21: ప్రస్తుతం వైర్‌లెస్ చార్జింగ్‌పై ఆసక్తి పెరుగుతోంది. అందుకే గదిలో ఎక్కడి నుంచైనా సరే లేజర్ కిరణాలతో స్మార్ట్‌ఫోన్లను చార్జ్ చేసే కొత్త వ్యవస్థను రూపొందించారు అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ శాస్త్రవేత్తలు. ఇందుకోసం మొబైల్ వెనుకాల పలుచని పవర్ సెల్‌ను అమర్చుతారు. దీని ద్వారా లేజర్ బీమ్ చుట్టూ 4.3మీటర్ల పరిధిలో మొబైల్‌ను చార్జింగ్ చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా యూఎస్‌బీ కేబుల్ కంటే వేగంగా చార్జింగ్ ఎక్కుతుందని చెప్పారు.

డాక్టర్ల అజాగ్రత్త..

మహిళకు రెండుసార్లు శస్త్రచికిత్స .. కాన్పు కోసం ఒకటి.. తెల్లారి మరొకటి

- విజయవాడ ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్వాకం
- జీజీహెచ్‌లో చావుబతుకుల్లో బాలింత

గుంటూరు/విజయవాడ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కాన్పుకోసం వస్తే బిడ్డను బయటకు తీసి తల్లిని ప్రాణాపాయ స్థితిలోకి నెట్టిన ఘటన విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చోటు చేసుకుంది. శస్త్రచికిత్స సమయంలో మూత్రాశయానికి అయిన గాయాన్ని వైద్యులు గమనించకపోవడంతో ప్రస్తుతం ఆ బాలింత గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. వివరాల్లోకి వెళితే.. కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన కృపారావు, చిట్టెమ్మ దంపతులకు రెండేళ్ళ క్రితం తొలి కాన్పులో శస్త్రచికిత్స ద్వారా అమ్మాయి పుట్టింది. రెండో కాన్పులోనూ ఆపరేషన్ తప్పకపోవడంతో చిట్టెమ్మ ఆదివారం కైకలూరు ప్రభుత్వాసుపత్రికి వెళ్ళింది. ఏలూరు గానీ విజయవాడకు గానీ తీసుకెళ్ళాలని అక్కడి వైద్యులు చెప్పడంతో ఆదివారం రాత్రి 11 గంటలకు ఆమెను విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడి వైద్యులు రాత్రి ఒంటి గంటకు శస్త్ర చికిత్స చేసి ఆడ శిశువును బయటకు తీశారు. అయితే శస్త్ర చికిత్స సమయంలో డాక్టర్ల అజాగ్రత్త కారణంగా మూత్రాశయానికి గాయమైంది. ఇది చూసుకోని వైద్యులు శస్త్ర చికిత్స పూర్తయిందని చెప్పారు. సోమవారం రక్తస్రావం కావమైై విపరీతమైన కడుపునొప్పి రావడంతో చిట్టెమ్మ వైద్యుడిని సంప్రదించింది. మరో సర్జరీ చేయాలని చెప్పి అదేరోజు మధ్యాహ్నం ఆమెకు మరలా శస్త్రచికిత్స నిర్వహించారు. అయినా ఫలితం లేకపోగా.. మూత్రం రావడం పూర్తిగా తగ్గిపోయింది. దీంతో ఆమె అపస్మారక స్థితికి చేరుకుంది. ఇక్కడ నెఫ్రాలజీ వార్డు లేకపోవడంతో గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్ళాలని సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను మంగళవారం మధ్యాహ్నం జీజీహెచ్‌కు తరలించగా.. వెంటనే వెంటిలేటర్‌పై ఉంచి ఆమెకు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగానే ఉందని జీజీహెచ్ వైద్యులు తెలిపారు. చిట్టెమ్మకు పుట్టిన పాప మాత్రం ఆరోగ్యంగానే ఉంది.

ఘటనపై విచారణకు ఆదేశించిన డీఎంఈ

విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగిన ఘటనపై వైద్యఆరోగ్యశాఖ డీఎంఈ సుబ్బారావు విచారణకు ఆదేశించారు. అసలు ఆపరేషన్ ఎప్పుడు చేశారు? ఎందుకు ఫెయిల్ అయింది? ఆపరేషన్ చేసిన చోట బ్లీడింగ్ కావడానికి కారణమేమిటి? ఎవరి నిర్లక్ష్యం? అనే విషయాలపై విచారణ జరిపి సమగ్ర నివేదిక అందించాలని ప్రభుత్వాస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ బాబూలాల్‌ను బుధవారం ఆదేశించారు. దీనిపై ఆయన సర్జరీ విభాగాధిపతి డాక్టర్ శివశంకర్, అనస్థీసియా ప్రొఫెసర్ సూర్యశ్రీ, డాక్టర్ మోహన్‌లతో విచారణ కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు ఆంధ్రజ్యోతికి చెప్పారు.

యథాస్థానాలకు సీసీఐ భోక్తలు

- మూడు నెలల తరువాత డిప్యూటేషన్‌ల రద్దు

గుంటూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా సీసీఐ భోక్తలను యథాస్థానాలకు బదిలీ చేశారు. నవంబర్‌లో సీసీఐ పత్తి కొనుగోళ్లను దృష్టిలో ఉంచుకొని మార్కెటింగ్‌శాఖలో సుమారు 150 మందిని బదిలీ చేశారు. 2014-15లో సీసీఐ పత్తి కొనుగోళ్లలో అవకతవకలు జరిగిన మార్కెట్ యార్డులను 2017లో పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫికేషన్ ఇచ్చారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అప్పటిలో అవకతవకలకు పాల్పడిన సుమారు 75 మందిని ఇతర ప్రాంతాలకు డిప్యూటేషన్‌పై బదిలీచేశారు. అక్కడ పనిచేస్తున్న వారిని అంతకుముందు సీసీఐ భోక్తలు పనిచేసిన కేంద్రాల్లో నియమించారు. పత్తి కొనుగోళ్ల ప్రక్రియ పూర్తవడం, రైతుల వద్ద పత్తి నిల్వలు లేకపోవడంతో.. డిప్యూటేషన్‌పై ఇతర యార్డులకు పంపిన భోక్తలను యథాస్థానాలకు బదిలీ చేసింది. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.రాజశేఖర్, కమిషనర్ శామ్యూల్ ఆనంద్‌లు బుధవారం ఆదేశాలు జారీచేశారు. కాగా.. అప్పట్లో గుంటూరు యార్డు కార్యదర్శిగా పనిచేస్తున్న దివాకర్‌ను బందర్ యార్డుకు డిప్యూటేషన్‌పై నియమించారు. ప్రస్తుతం దివాకర్ మినహా మిగిలిన వారి డిప్యూటేషన్లను రద్దుచేసి యథాస్థానాల్లో నియమించారు. ప్రస్తుతం గుంటూరు మార్కెటింగ్ శాఖ డీడీ శ్రీనివాసరావు యార్డు ఇన్‌చార్జ్ కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

పది రోజుల్లో పరిష్కారం

ఆర్టీసీ కార్మికులకు మంత్రి అచ్చెన్న భరోసా.. ఆర్ఎం కార్యాలయాల ముట్టడి వాయిదా

అమరావతి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ గుర్తింపు యూనియన్ ఎన్ఎంయూ ఈనెల 22న తలపెట్టిన ఆర్ఎం కార్యాలయాల ముట్టడి వాయిదాపడింది. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కీలక సమస్యల పరిష్కారానికి అన్ని ప్రయత్నాలు చేసిన ఎన్ఎంయూ నేతలు ఉద్యమబాట పట్టేందుకు సిద్ధమయ్యారు. నాలుగున్నరేళ్ల క్రితం నాటి సమైక్య సమ్మె ప్రత్యేక సెలవులు సహా కార్మికుల సమస్యలు, సంస్థకు సంబంధించిన ఇబ్బందులు పరిష్కారం కాలేదని గత కొంతకాలంగా కార్మికులు అసంతృప్తితో ఉన్నారు. యాజమాన్యంతో చర్చించినా ఫలితం లేక పోవడంతో చివరకు సీఎంకు విన్నవించారు. సీఎం ఆదేశించినా ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకోలేదు. దీంతో ఈ నెల 22న అన్ని జిల్లాల్లో ఆర్ఎం కార్యాలయాల ముట్టడికి గుర్తింపు యూనియన్ పిలుపునిచ్చింది. దీంతో రవాణాశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రంగంలోకి దిగారు. అమరావతిలో బుధవారం ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావుల బృందంతో చర్చించారు. అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ప్రధానమైన ఎనిమిది సమస్యలు పది రోజుల్లో పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. దీంతో ఆర్ఎం కార్యాలయాల ముట్టడిని తాత్కాలికంగా వాయిదా వేసినట్టు చల్లా చంద్రయ్య తెలిపారు.



ఎన్ఎంయూ అధ్యక్షుడు చల్లాచంద్రయ్య బృందంతో మంత్రి అచ్చెన్నాయుడు చర్చలు

24న విశ్వభారతి స్వర్ణోత్సవం



- ఒత్తిడిలేని విద్య అందించడమే లక్ష్యం
- చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ

గుడివాడ (రాజేంద్రనగర్), ఫిబ్రవరి 21: విశ్వభారతి విద్యాసంస్థ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 24వ తేదీన స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్టు చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. పెదపారుపూడి మండలం వానపాముల గ్రామంలో వైజ్‌ఉడ్స్ క్యాంపస్‌లో జరిగే ఈ వేడుకలను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ప్రారంభిస్తారని చెప్పారు. ఒత్తిడి లేని విద్యనందించి జాతికి రత్నాల్లాంటి పౌరులను అందించటమే లక్ష్యంగా 50 ఏళ్ల క్రితం విశ్వభారతి పాఠశాలను స్థాపించినట్లు ఆయన వెల్లడించారు. విశ్వభారతి స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని పాఠశాలలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడలో మాజీ ఎమ్మెల్యే రావి శోభనాద్రి సహకారంతో 1968వ సంవత్సరం జూన్ 20వ తేదీన 70 మంది విద్యార్థులతో, ఏడుగురు ఉపాధ్యాయులతో విశ్వభారతి పాఠశాల నెలకొల్పినట్టు తెలిపారు. క్రమశిక్షణే ఊపిరిగా పాఠశాలను తీర్చిదిద్దటం వల్ల అద్భుత విజయాలు సాధించి దేశంలోనే పేరెన్నికగన్న విద్యాసంస్థగా విశ్వభారతిని తీర్చిదిద్దామన్నారు. అక్కినేని నాగేశ్వరరావు ప్రోత్సాహంతో 2005 ఫిబ్రవరిలో ఐఐటీ ఫౌండేషన్‌ను ప్రారంభించామని చెప్పారు.

రామ్‌గోపాల్ వర్మపై కేసు నమోదు

విశాఖపట్నం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎంవీపీ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. గాడ్ సెక్స్ అండ్ ట్రూత్ సినిమాపై ఓ టీవీ చానల్ నిర్వహించిన చర్చ సందర్భంగా వర్మ తనను కించపరచడంతో పాటు అసభ్యంగా మాట్లాడారంటూ ఐద్వా నగర సహాయ కార్యదర్శి పి.మణి ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే అది సైబర్‌క్రైమ్ కిందకు వస్తుంది కాబట్టి అక్కడే ఫిర్యాదు చేయాలంటూ వారు ఫిర్యాదు స్వీకరించేందుకు నిరాకరించారు. సైబర్ క్రైమ్ పోలీసులు కూడా ఈ వ్యవహారం తమ పరిధిలోకి రాదని చెప్పారు. దీంతో వర్మపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళా సంఘాలన్నీ కొద్దిరోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నాయి. బుధవారం మహిళా సంఘాల ప్రతినిధులు విశాఖలో 48గంటల నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప నగర పోలీస్ కమిషనర్ యోగానంద్‌కు ఫోన్‌చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిసింది. సీపీ ఆదేశాల మేరకు వర్మపై కేసు నమోదు చేశామని సీఐ మళ్ల మహేష్ తెలిపారు.

రైల్వే ఉన్నతాధికారి అసభ్య ప్రవర్తన

- కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు

దేవీచౌక్ (రాజమహేంద్రవరం), ఫిబ్రవరి 21: రైలులో మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన రైల్వే ఉన్నతాధికారిపై రాజమహేంద్రవరం రైల్వే పోలీసులు కేసు నమోదుచేశారు. యడ్ల సతీశ్ విజయవాడ రైల్వే డివిజన్ హెడ్‌క్వార్టర్స్‌లో అసిస్టెంట్ ఆపరేటింగ్ మేనేజర్ (ఏవోఎం మూమెంట్స్)గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి గుడివాడ స్టేషన్‌లో విశాఖపట్నం వెళ్తున్న పాసింజర్ ఎస్-1 బోగీలో ఎక్కిన సతీశ్ ఓ యువతితో అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా టీటీఈని బెదిరించాడు. ప్రయాణికుల ఫిర్యాదుతో ఆర్పీఎఫ్ సిబ్బంది రాజమహేంద్రవరం స్టేషన్‌లో సతీశ్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

- శ్రీవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



తిరుమల, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): తెలుగు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శంకర నారాయణ బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. జస్టిస్ శంకర నారాయణకు ఆలయ అధికారులు ప్రత్యేకంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి లడ్డూప్రసాదాలు అందజేశారు.

ఆస్ట్రేలియన్‌కు రెండేళ్ల జైలుశిక్ష

విశాఖపట్నం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆస్ట్రేలియాకు చెందిన అలెన్‌హెచ్.రోజ్ అనే వ్యక్తి (74) కొత్తవలస, విజయనగరం, ఒడిశాలో అనాథాశ్రమాలు నిర్వహించేవాడు. 2001లో ఫిర్యాదులు రావడంతో విశాఖ మూడో పట్టణ పోలీసులు కేసు నమోదుచేశారు. దీనిని రైల్వే కోర్టు విచారణ చేపట్టి, ఆరోపణలు రుజువు కావడంతో నిందితునికి రెండేళ్ల జైలుశిక్ష, 32 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది.

'ఓఎంసీ' కేసులు ఎత్తివేయాలి:ఎర్రబెల్లి

రాయదుర్గం: ఓఎంసీ అక్రమాలపై అప్పట్లో టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు సంబంధించిన కేసులను ఎత్తివేయించాలని టీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు కోరారు. బుధవారం ఆయన అనంతపురం జిల్లా రాయదుర్గంలోని కోర్టుకు హాజరయ్యారు. అనంతరం ఓ హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వం జీవో ఇచ్చినప్పటికీ అమలు కాలేదన్నారు.

ఘరానా దొంగలు!

తమ దొంగతనాన్ని గుర్తించినందుకు దొంగలే తిరిగి బెదిరించే పాడుకాలం దాపురించింది. విదేశాలకు పారిపోయిన నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాంకును ఉద్దేశించి రాసిన లేఖ ఎంతో ఆశ్చర్యం కలిగిస్తున్నది. బాకీ పడిన మొత్తాన్ని తీర్చస్తానని చెప్పినప్పటికీ, బ్యాంకు ఫిర్యాదు కారణంగానూ, మీడియా వెంటపడినందునా ఇప్పుడు తాను బాకీలు తీర్చలేని స్థితిలోకి నెట్టబడ్డానన్నది ఆ ఉత్తరం సారాంశం. ఎత్తుకుపోయిన సొత్తును ఇన్‌స్టాల్‌మెంట్లలో తిరిగిచ్చేస్తానని దొంగలు హామీ ఇచ్చిన తరువాత కూడా పోలీసులు కేసులు పెడితే ఎలా? బాకీలు చెల్లిస్తానని నీరవ్ మోదీ మాటమాత్రంగానైనా అన్నందుకు ఎగిరిగంతేయాల్సిన బ్యాంకు సీబీఐకి, ఆర్బీఐకి ఫిర్యాదు చేస్తే ఎలా? ఇలా తన బ్రాండ్‌ను, వ్యాపారాన్ని సర్వనాశనం చేశారని బ్యాంకును తిట్టిపోస్తూ, అది ఈ పాపానికి పాల్పడినందువల్ల ఇక అప్పు తీర్చేది లేదు పొమ్మంటున్నాడు నీరవ్. స్తంభింపచేయాల్సిన తన ఖాతా సొమ్మును తన ఉద్యోగుల జీతాలు చెల్లించడానికి వాడమన్న నీరవ్ ఇప్పుడు తన ఉద్యోగులను వేరే ఉద్యోగాలు చూసుకోమంటూ లేఖ రాశాడు. ఇప్పుడిక ఆయన పూర్తిగా చేతులు దులిపేసినట్టే. దేశాన్ని ముంచిపోయిన విజయ్‌మాల్యా కూడా ఆరంభంలో ఇలాంటి లేఖలే వరుసగా రాశాడు. ఒకసారి దేశం నుంచి సకుటుంబ సపరివారంగా ఎగిరిపోయిన తరువాత తమను ఎవరూ తాకలేరన్న విషయం మోడీలకు, మాల్యాలకు బాగా తెలుసు.

నీరవ్ పేరులో మోదీ ఉండటం ప్రధానికి ఎంతో ఇబ్బంది కలిగించే అంశం. చిన్న మోదీ అంటూ కాంగ్రెస్ చేస్తున్న విమర్శలు అటుంచితే, దేశ ప్రజలు కూడా ఈ మారు ఎందుకో షాక్ తిన్నారు. రెండేళ్ళక్రితం మద్యం వ్యాపారి విజయ్ మాల్యా బ్యాంకులకు ఓ పదివేల కోట్లు ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయినప్పుడు అందులో అధికంగా యూపీయే పాపమే తప్ప మోదీ ప్రభుత్వం తప్పు వారికి కనిపించలేదు. మాల్యాను మీరే దేశంనుంచి తప్పించారు అని బీజేపీ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంతగా ఆడిపోసుకున్నా ఆ విమర్శలు ప్రజల మనసులను తాకలేదు. కొత్తగా అధికారంలోకి వచ్చిన మోదీకి ఈ దేశాన్ని ప్రక్షాళించేందుకు కొంత సమయం పడుతుంది కదా అని సరిపెట్టుకున్నారు. కానీ, నీరవ్ వ్యవహారం చూసిన తరువాత మోదీ కూడా తమను మోసగించారని వారికి అనిపించడం సహజం.

మాల్యాతో పోలిస్తే నీరవ్ మోసం భిన్నమైనది. తీసుకున్న అప్పులు ఎగ్గొట్టి మాల్యా బ్యాంకులను ముంచేశాడు. నీరవ్ ఏకంగా బ్యాంకులోనే తిష్టవేసి, జేబునుంచి రూపాయి తీయకుండా సాంకేతిక మాయతో వేలకోట్ల వ్యాపారం చేసుకున్నాడు, బ్యాంకు సొమ్మతో అప్పులు తీర్చుకున్నాడు. బీజేపీ చెబుతున్నట్టుగా ఇది ఎనిమిదేళ్ళుగా సాగుతున్న మోసమే. పంజాబ్ నేషనల్ బ్యాంకుకు చెందిన ఓ బ్రాంచి కేంద్రంగా సాగిన ఈ దారుణంతో మోదీకి కానీ, ప్రభుత్వ పెద్దలకు కానీ సంబంధం లేదన్నదీ వాస్తవమే. కానీ మాల్యావంటి మరో మోసకారి ఈ దేశంనుంచి పెళ్ళాం పిల్లలతో ఇంత సునాయాసంగా ఎగిరిపోగలగడమే ప్రజలు ఆశ్చర్యపరుస్తున్నది. అవినీతి వ్యతిరేక ఎన్నికల ప్రచారంలో తాను కాపలాదారుగా ఉంటానని మోదీ హామీ ఇవ్వడం, అవినీతి విషయంలో మన్మోహన్ సింగ్ నిష్క్రియాపరత్వాన్ని ఎద్దేవా చేస్తూ ఆయనను 'మౌన్' మోహన్‌గా అభివర్ణించడం ఇప్పుడు అనేకులకు గుర్తుకు వస్తున్నాయి. నీరవ్ మోసాలపై ప్రధానమంత్రి కార్యాలయంతో సహా రెండేళ్ళుగా అనేక స్థాయిల్లో ఫిర్యాదులు అందినప్పటికీ చర్యలు తీసుకోలేదన్న విమర్శలు రేగడం, డావోస్‌లో మోదీతో పాటు ఫోటో దిగిన పారిశ్రామికవేత్తల్లో నీరవ్ కూడా ఉండటం వంటివి సహజంగానే ప్రజల్లో అనుమానాలు పెంచుతాయి. మాటకారిగా మారిన రాహుల్ గాంధీ సోషల్ మీడియాలోనూ క్రియాశీలకంగా ఉంటూ నిమో–నమో వంటి మాటలతోనూ, చిన్న మోదీ–పెద్ద మోదీ వంటి ప్రయోగాలతోనూ విమర్శలు చేయడం అన్యాయమే అయినప్పటికీ, ఇప్పటి కక్షపూరిత రాజకీయాల్లో న్యాయాన్యాయాలకు చోటెక్కడిది?

నీరవ్ చేసిన మోసం ఐదువేల కోట్లా, 20వేల కోట్లా అన్న లెక్కల్లో తేడా ఉండవచ్చునేమో కానీ, బ్యాంకులను ఇలా ఏదో పేరుతో ముంచిన కారణంగా పోగుబడిన నిరర్థక ఆస్తులు మాత్రం 8లక్షల కోట్ల పైచిలుకే. ఈ లెక్కన ప్రతి దేశ పౌరుడి నెత్తిన ఏడున్నరవేల రూపాయల భారం ఉన్నట్టేనని ఓ సంస్థ లెక్కలు వేస్తున్నది. 'ఎంత స్వేచ్ఛనిచ్చినా ఇలా చేస్తున్నారేమిటి?' అంటూ నిన్నగాక మొన్న అరుణ్‌జైట్లీ ఏదో సందర్భంగా నీరవ్ పేరు ఎత్తకుండా బ్యాంకులపై ఆగ్రహించారు. ఈ పాపంలో తమ పాత్ర లేదనీ, బ్యాంకుల చేతకానితనమే ఇందుకు కారణమని చెప్పే ప్రయత్నం ఇది. కానీ, యూపీఏ నుంచి ఎన్డీయే వరకూ బ్యాంకింగ్ వ్యవస్థను లోపరహితంగా మార్చే ప్రయత్నమేదీ ప్రధానంగా సాగలేదని ఈ కుంభకోణం చెబుతున్నది. నిరర్థక ఆస్తులతో కుదేలైన బ్యాంకులను మోదీ ప్రభుత్వం తిరిగి రెండు లక్షల కోట్లతో నిలబెడుతున్నది. మరోపక్కన ఎఫ్ఆర్‌డీఐ బిల్లు ద్వారా ప్రజల ఖాతాలకే ఎసరు పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న విమర్శ కూడా ఉన్నది. ప్రజల సొమ్మతో బ్యాంకు ఖజానాలు నింపి, తిరిగి మోదీలకు, మాల్యాలకు సమర్పించే ఈ విన్యాసానికి ఎప్పటికి తెరపడుతుందో చూడాలి.


అంబేడ్కర్ సత్యశోధన

ఆర్య ద్రావిడ వివాదం గురించి అంబేడ్కర్ వైఖరి ఏమిటనే విషయమ్మై జనవరి 25న రామ్ విలాస్ శర్మ వ్యాసానికి అనువాదం, దానికి జవాబుగా ఫిబ్రవరి 11న మల్ల విజయకుమార్ వ్యాసం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమయ్యాయి. తన వ్యాసం రామ్ విలాస్ శర్మ రాసిన వ్యాసానికి సమాధానమని విజయకుమార్ రాశారు. ఆర్యులు బయట నుంచి వచ్చారనే వాదన అబద్ధమని హిందూత్వ వాదులు ప్రచారం చేస్తున్నారని చెబుతూ అది ఎట్లా తప్పో నిరూపించడానికి విజయ కుమార్ ప్రయత్నించారు.

రామ్ విలాస్ శర్మ హిందూత్వ వాది కాదు. హిందీలో చాలా ప్రఖ్యాత అభ్యుదయ సాహితీ విమర్శకుడు. అంతమాత్రాన ఆయన తప్పు అభిప్రాయాలు వ్యక్తం చేయడని కాదు. కాకపోతే ఇక్కడ ప్రధానమైన చర్చనీయాంశం రాం విలాస్ శర్మ అభిప్రాయాల చర్చ కాదు. ఆర్య, ద్రావిడ లేదా ఆర్య, శూద్ర విషయానికి సంబంధించి అంబేడ్కర్ ఏ అభిప్రాయాలు వ్యక్తపరిచాడనేది ముఖ్య విషయం. విజయకుమార్ ఈ విషయాన్ని ఏ మాత్రం తడమకుండా అంబేడ్కర్ రచనలకు వక్రభాష్యం చెప్పారని చెప్పి, చరిత్రహీనులుగా మిగిలిపోతారని శాపనార్థాలు మాత్రం పెట్టారు.

శర్మ వ్యాసంలో అంబేడ్కర్‌ను ఉటంకించిన విషయాలను స్వతంత్రంగా అంబేడ్కర్ రచనల నుంచి నేరుగా సరిచూసుకునే అవకాశం ప్రస్తుతం నాకు లేదు. శర్మ నిజాయితీగానే అంబేడ్కర్‌ను ఉటంకించాడని భావిస్తున్నాను. ఆర్యులు బయటి నుంచి వచ్చారని మనకు ఈనాడు ఏ సందేహమూ అవసరమూ లేదు. (కరడు గట్టిన హిందూత్వవాదులను వదిలేస్తే). ఆర్యుల దాడి వల్లనే సింధు నాగరికత నాశనమయ్యిందనే వాదన మాత్రం సరికాదని కూడా పురావస్తు శాస్త్రవేత్తల, చరిత్రకారుల వాదన. ఆర్యుల దాడులు కూడా జరిగాయనడానికి తగిన సాహిత్య ఆధారాలు మాత్రం ఉన్నాయి. ఈ దాడులు కూడా సింధు నాగరికత నశించిపోవడానికి దోహదపడినాయి. తొలినాళ్ళలో ఆర్యులలోనే మూడు వర్ణాలు ఏర్పడినాయి. సమాజాభివృద్ధి జరిగేకొద్దీ, శ్రమ విభజన పెంపొందే కొద్దీ ఆర్యులలో కూడా కొందరు శూద్రులయ్యారు. కానీ, ప్రధానంగా శూద్రులు మాత్రం ఆర్యులు ఓడించి లొంగదీసుకొన్న అనార్య తెగలనుంచే ఏర్పడినారు. ఆర్యుల నుంచే కొద్దిమందైనా బానిసలు కూడా ఏర్పడినారనడానికి ఎన్నో ఉదాహరణలు చూపవచ్చు. హరిశ్చంద్రుడు, ద్రౌపదిల కంటే పెద్ద ఉదాహరణలేముంటాయి? వాటి వివరాలకు వ్యాసపరిధి

> ఆర్యులు విదేశీయులు, శూద్రులు మూలవాసులు అనడం అంబేడ్కర్ రాజకీయ లక్ష్యానికి చాలా ఉపయోగకరమైన నిర్ధారణ. కానీ అంబేడ్కర్ అందుకు పూనుకోలేదు. సాక్ష్యాధారాలను విశ్లేషించి వాటి ఆధారంగా నిర్ధారణలకు వచ్చాడు. పూర్వాభిప్రాయాలతో కాకుండా, సాక్ష్యాధారాల ద్వారా విషయ నిర్ధారణ చేసే పద్ధతి– అంబేడ్కర్ వాదులు కానీ, సామాజిక శాస్త్రవేత్తలు కానీ, సమాజాన్ని మార్చాలనుకొనేవారు కానీ అవలంబించాల్సిన పద్ధతి.



రీత్యా పోలేము కానీ, కులవ్యవస్థ బలంగా వేళ్ళూనుకోక ముందు ఆర్యులు, అనార్యులు కలిసి కులాలుగా ఏర్పడడం మొదలైందనేది వాస్తవం. ప్రధానంగా ఆర్యుల నుంచి కూడా పూజారి వర్గాన్ని లేదా అందులోని ఒక సెక్షనును బ్రాహ్మణులలో కలుపుకున్నారు. శూద్రుల నుంచి కూడా రాజులైనారు. విదేశాల నుంచి దండయాత్రలు చేసి రాజులైనవారు కూడా తమను తాము క్షత్రియులుగా చెప్పుకున్నారు. బ్రాహ్మణులతో వంశవృక్షాలు రాయించుకున్నారు.

అంబేడ్కర్ ఈ విషయాలలో కొన్ని తప్పు నిర్ధారణలకు వచ్చాడని శర్మ వ్యాసంలో అంబేడ్కర్ అభిప్రాయాలను చదివినా అంబేడ్కర్ ఇతర రచనలను చదివినా అర్థమవుతుంది. అంబేడ్కర్ అవలంబించిన సంవిధానం (మెథడాలజీ) ఇందుకు కొంత కారణమైతే అంబేడ్కర్ కొన్ని రచనలు చేసేనాటికి పురావస్తు అధ్యయనాలు అంతగా అభివృద్ధి చెందకపోవడం మరొక కారణం. అంబేడ్కర్ రచనలు చేసేనాటికి సింధూ నాగరికత తవ్వకాలు, అప్పుడప్పుడే మొదలై బయటపడినాయి. వాటి పైన ఇంకా పూర్తి నిర్ధారణలు బయటకురాలేదు. ఆ అధ్యయనాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అంబేడ్కర్ అనుసరించిన సంవిధానంలో పూర్తిగా బ్రాహ్మణ సాహిత్యం పైనే ఆధారపడినాడు. వాటిపై విదేశీ పండితులు చేసిన టీకా టిప్పణీలపై ఆధారపడినాడు. వీటి ఆధారంగా చరిత్రను పునర్వ్యాఖ్యానించడానికి ప్రయత్నం చేశాడు. ఆ తరువాతి కాలంలో డి.డి. కొశాంబి అభివృద్ధి చేసిన సంవిధానాన్ని చూస్తే– కొశాంబి బ్రాహ్మణ సాహిత్యంపై ఆధారపడుతూనే (మరేదీ లేదు కాబట్టి) అందులో ఉన్న విషయాలను పురావస్తు పరిశోధనలతో, వర్తమానంలో ఉన్న మౌఖిక సాహిత్యంతో, సంస్కృతీ సంబంధిత విషయాలతో, అభివృద్ధి అవుతూ వస్తున్న భాషా శాస్త్రం తదితరాలతో పోల్చిచూస్తూ వీటన్నింటికీ తోడు, అంతకంటే ముఖ్యంగా ఈ పరిణామాల వెనుకనున్న ఆర్థిక మూలాలను పరిగణనలోకి తీసుకొంటూ చరిత్ర రచనా సంవిధానాన్ని అభివృద్ధి పరిచాడు. అంబేడ్కర్ అవలంబించిన సంవిధానంలో సాంస్కృతిక కారణమొక్కటే ప్రధానం.

మాతంగులు ఒకప్పుడు క్షత్రియులేనని పూలే అన్నా, శూద్రులు ఆర్యులలో భాగమేనని అంబేడ్కర్ అన్నా బ్రాహ్మణవాదంపై పోరాడాలన్న రాజకీయ లక్ష్యం ప్రధానమైంది. వారి ఈ రాజకీయ లక్ష్యాన్ని సమున్నతంగా ఎత్తిపడుతూ, కొనసాగిస్తూ, ముందుకు తీసుకుపోవాలి. కానీ అందుకు వారు చరిత్రను వ్యాఖ్యానించిన ప్రతి అంశాన్నీ సరియైందే అనవలసిన అవసరం లేదు. వారు చేసిన నిర్ధారణలలో తప్పులే ఎన్నకూడదు, ప్రశ్నించకూడదు, ప్రశ్నించటమే తప్పు, పాపమన్న రీతిలో స్పందనలుంటే అది అహేతుకం; బ్రాహ్మణవాద పద్ధతి. ఇప్పుడు చర్చలో ఉన్న వ్యాసాల విషయానికొస్తే రాం విలాస్ శర్మ వ్యాసంలో అంబేడ్కర్ చేసిన నిర్ధారణలంటూ పేర్కొన్న విషయాలు అంబేడ్కర్‌వి కావు అనుకుంటే ఆ విషయాన్ని నిరూపించాలి. అవి అంబేడ్కర్ చేసిన నిర్ధారణలే అయితే ఈ విషయానికి సంబంధించి అంబేడ్కర్ చేసిన నిర్ధారణలూ, వాటి ఆధారంగానూ, వాటి చాటునా రాం విలాస్ శర్మ చేసిన నిర్ధారణలూ, వ్యాఖ్యలూ తప్పు.

అంబేడ్కర్ నిర్ధారణలను చూసి అంబేడ్కర్ అనుసరించిన ఒక సరియైన పద్ధతి నుంచి మనం నేర్చుకోవాల్సి ఉంది. అంబేడ్కర్ పూర్వాభిప్రాయాలతో విషయాన్ని పరిశీలించలేదు. ఒక విజ్ఞానవేత్త అనుసరించాల్సిన పద్ధతిలో తన ముందున్న సాహిత్యాన్ని పరిశీలించి నిర్ధారణలకు వచ్చే ప్రయత్నం చేశాడు. ఆర్యులు విదేశీయులు, శూద్రులు మూలవాసులు అనడం అంబేడ్కర్ రాజకీయ లక్ష్యానికి ఉపయోగకరమైన నిర్ధారణ. కానీ అంబేడ్కర్ అందుకు పూనుకోలేదు. సాక్ష్యాధారాలను విశ్లేషించి వాటి ఆధారంగా నిర్ధారణలకు వచ్చాడు. ఆ నిర్ధారణలు తప్పని ఆ తరువాత అభివృద్ధి చెందిన జ్ఞానం వల్ల తెలియవచ్చు. అదివేరే విషయం. కానీ పూర్వాభిప్రాయాలతో కాకుండా, సాక్ష్యాధారాల ద్వారా విషయ నిర్ధారణ చేసే పద్ధతి అంబేడ్కర్ వాదులుకానీ, సామాజిక శాస్త్రవేత్తలు కానీ, సమాజాన్ని మార్చాలనుకొనేవారు కానీ అవలంబించాల్సిన పద్ధతి.

■ ఎన్. రవి

కనబడని గోడలు కడుతున్నారు

హతుడు ఫలానా మతానికి చెందినవాడన్న కారణంగా ఆ హత్యను సమర్థించవచ్చా? పూణేలో దాదాపు నాలుగేళ్ల క్రితం జరిగిన ఒక హత్య కేసులో నిందితులకు బెయిలు మంజూరు చేయడానికి బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి చూపిన కారణం అదే. ఆ బెయిలును మొన్న రద్దు చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం, ఆ హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యలను తీవ్రంగా ఆక్షేపించింది.

2014 జూన్ రెండవ తేదీ రాత్రి పూణేలో 23 మంది యువకులు తమకు దారిలో తారసపడిన షేక్ మొహసిన్ అనే 24 ఏళ్ల ఐటి ఉద్యోగిని హాకీ బ్యాట్లతో కొట్టి చంపారు. ఆ యువకులు హిందూ రాష్ట్ర సేన అనే ఓ సంస్థ సమావేశంలో పాల్గొని తిరిగి వెళుతున్నారు. షేక్ మొహసిన్ మసీదులో ప్రార్థన ముగించుకుని ఇంటికి వెళుతున్నాడు. అతని వంటి మీద ఆకుపచ్చ చొక్కా ఉంది. ముఖానికి గడ్డం ఉంది. చూడగానే ముస్లిం అని తెలిసిపోతున్నది. ఎదురొచ్చిన హిందూ యువకులకు మొహసిన్‌తో పరిచయం కూడా లేదు. ముస్లిం కాబట్టి మూకుమ్మడిగా దాడి చేసి ఓ నిస్సహాయుడిని, నిరాయుధుడిని కొట్టి చంపారు.

వారికి బెయిల్ ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తికి ఆ అంశమే బెయిల్ ఇవ్వడానికి తగిన కారణంగా కనిపించింది. "హతుడికీ నిందితులకీ మధ్య వ్యక్తిగత వైరం లేదు. హతుడు ముస్లిం కాబట్టి మతపరమైన విద్వేషంతో నిందితులు అతడిని హతమార్చారు. ఈ హత్యకు ఇతరత్రా కారణం ఏమీ లేదు. హతుడి తప్పల్లా అతను వేరే మతానికి చెందిన వాడు కావడమే" ఇలా సాగింది బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి వాదన.

అంతకు ముందు నిందితులకు బెయిల్ నిరాకరించిన పూణే సెషన్స్ కోర్టు అందుకు ఇదే కారణం చూపింది. "ముస్లిం లాగా కనబడినంతమాత్రాన ఎలాంటి వైరం లేకుండా చంపేస్తారా? ఇంత ఘోరమైన నేరం చేసిన వారికి బెయిల్ ఎలా ఇస్తాం?" అని సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ప్రశ్నించారు. బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఇదే ప్రశ్న వేసింది.

మత విద్వేషాలను పెంచి పోషించేందుకు హిందుత్వశక్తులు శతవిధాలా ప్రయత్నిస్తున్న ప్రస్తుత తరుణంలో సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఉంది. ఇటీవల జమ్మూ ప్రాంతంలోని సుంజువాన్ సైనిక శిబిరంపై టెర్రరిస్టులు జరిపిన దాడి అనంతరం సైనిక జవాన్ల మతం చర్చలోకి వచ్చింది. టెర్రరిస్టులతో పోరాడుతూ ప్రాణాలు అర్పించిన జవాన్లలో ముగ్గురు కాశ్మీరీ ముస్లింలేనని మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్య ఈ చర్చకు దారి తీసింది.

"ఇండియాలో ముస్లింలను కొందరు పాకిస్థానీలని అంటున్నారు. టెర్రరిస్టులు ఇక్కడ ముస్లింలను కూడా చంపుతున్నారు" అని ఒవైసీ అన్నారు. ఇందుకు సమాధానంగా ఆర్మీ ఉన్నతాధికారి ఒకరు శ్రీనగర్‌లో మాట్లాడుతూ, "మేము సైనికులను మతపరంగా చూడం. భారత ఆర్మీ సర్వమతాల కూడలి" అన్నారు. ఆ అధికారి అన్నది నిజమే. అందులో సందేహం లేదు. 2002లో గుజరాత్‌లో గోధ్రా అనంతరం ముస్లిం ఊచకోత సైనిక బలగాలు రంగప్రవేశం చేసిన తర్వాత మాత్రమే ఆగింది.

సైనిక జవాన్లను మతపరంగా చూడాల్సిన అవసరం లేదు కానీ, అసదుద్దీన్ ఒవైసీ ఆ మాటలు ఎందుకు అనాల్సి వచ్చిందో చూడక తప్పదు.

భారత ముస్లింల పట్ల నిర్హేతుకమైన ద్వేషాన్ని హిందువులలో నూరిపోసేందుకు హిందుత్వ శక్తులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ విద్వేష ప్రచారానికి అందివచ్చిన ప్రతి సందర్భాన్నీ వినియోగించుకుంటున్నాయి. సోషల్ మీడియా ద్వారా అసత్యాలనూ, అర్ధసత్యాలనూ ప్రచారంలో పెడుతున్నాయి.

అక్కడక్కడా జరిగే ఒకటి రెండు అవాంఛనీయ సంఘటనలను అందిపుచ్చుకుని, గోరంతలు కొండంతలుగా చిత్రీకరించి భారత ముస్లింల దేశభక్తినీ, విధేయతనూ ప్రశ్నిస్తున్నారు. భారత సమాజాన్ని మత ప్రాతిపదికన నిట్టనిలువునా చీల్చేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. 'కౌబెల్ట్'గా పిలిచే ఉత్తరాది రాష్ట్రాలలో ఈ ధోరణి మరీ ఎక్కువగా విజృంభిస్తోంది. 2014 ఎన్నికలలో బిజెపిని సొంత మెజారిటీతో అధికారంలోకి తీసుకు రావడానికి తోడ్పడిన అంశాలలో ఈ 'చీలిక' కూడా ఒకటి.



> విషాదం ఏమిటంటే హిందుత్వ శక్తులు కడుతున్న ఈ కనబడని గోడలు అంతకంతకూ ఎంతో కొంత విస్తరిస్తున్నాయి. రేపు బిజెపి ఓడిపోయి మరో పార్టీ అధికారంలోకి వచ్చినా ఆ గోడలు అలాగే ఉంటాయి. వాటిని పగలగొట్టడం అంత తేలిక కాదు.

మళ్లీ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ మతపరమైన చీలికను మరింత లోతుగా విస్తరించేందుకు హిందుత్వ శక్తులు నిరంతరం పావులు కదుపుతున్నాయి. తమ ఎజెండాను అమలు పరచగల భారతీయ జనతా పార్టీని ఈ సారి కూడా అధికారంలోకి తీసుకు రావాలంటే దక్షిణాది రాష్ట్రాలలో కూడా సమాజాన్ని మత ప్రాతిపదికపై చీల్చాల్సిన అవసరం ఉందని ఆ శక్తులు భావిస్తున్నాయి. ఆ దిశగా ఇక్కడ కూడా ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో ఇటీవలి పరిణామాలను ఈ కోణం నుంచే చూడాలి.

నిజానికి భారత సమాజంలో ఈ చీలిక ఎంతో కొంత ముందు నుంచే ఉంది. 1992 నాటి బాబ్రీ మసీదు విధ్వంసం ఫలితంగా, తదనంతరం చోటు చేసుకున్న అనేక పరిణామాల ఫలితంగా ఈ చీలిక ఉండేకొద్దీ ప్రస్ఫుటమవుతూ వచ్చింది. ముంబై మహా నగరంలోని కొన్ని ప్రాంతాలలో ముస్లింలకు ఇల్లు అద్దెకు ఇవ్వకపోవడం చాలా కాలంగా ఉంది. ఇప్పుడు ఢిల్లీ, నోయిడా, గురుగావ్ లాంటి నగరాలకు కూడా ఈ వివక్ష పాకింది. గుజరాత్‌లో హిందువులు నడిపే వ్యాపారాలలో, పరిశ్రమలలో ముస్లింలకు ఉద్యోగాలు దొరకడం చాలా కష్టం.

మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా ఇది వాస్తవ పరిస్థితి. ఈ వాస్తవాన్ని మనం అంగీకరించకపోవడం దానిని ఉపేక్షించడం కన్నా ప్రమాదకరం. వ్యక్తిగతమైన మంచి చెడ్డల ఆధారంగా కాకుండా మతం ప్రాతిపదికన మనిషిని తూకం వేసే ఈ విషాదాన్ని మరింత లోతుగా, మరింత గాఢంగా దేశవ్యాపితం చేసేందుకు సంఘ్ పరివార్ నాయకత్వంలోని హిందుత్వ శక్తులు కంకణం కట్టుకున్నాయి.

2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ ప్రయత్నాలకు గట్టి ఊతం లభించింది. అడ్డూ ఆపూ లేని గో సంరక్షక దళాల అరాచకాలూ, లవ్‌జిహాద్ బూచి పేరిట సాగుతున్న ప్రచారం అసలు లక్ష్యం ఇదే. సంకుచిత జాతీయవాదాన్ని దేశభక్తిగా చిత్రించే యత్నాలు ముమ్మరం అయ్యాయి. వందేమాతర గీతం, సూర్య నమస్కారాల వంటి యోగాసనాల వివాదాలు అందుకే పుంజుకుంటున్నాయి. అధికారపీఠాలలో ఉన్నవారు కూడా నిస్సంకోచంగా ఈ అగ్నిలో ఆజ్యం పోస్తున్నారు.

చట్టాలను చేసే అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థ మన పార్లమెంటు. బిజెపి తరపున ప్రజాప్రతినిధిగా అందులో అడుగుపెట్టిన వినయ్ కత్యార్ అనే పెద్దమనిషి ఇటీవల, భారత దేశంలోని ముస్లింలందరూ పాకిస్థాన్ వెళ్లిపోవాలని అన్నారు. "భారత దేశాన్ని 1947లో మత ప్రాతిపదికన విభజించింది ముస్లింలే. వారికి ఇక్కడేం పని? అందరూ పాకిస్థాన్ వెళ్లిపోవాల్సిందే' అన్నారాయన. ఒక లోక్‌సభ సభ్యుడు ఇంత తీవ్రమైన ప్రకటన చేస్తే బిజెపి నాయకత్వం అదేమిటని అనలేదు. వినయ్ కత్యార్ ఎప్పుడూ అలాగే వివాదాస్పద ప్రకటనలు చేస్తాడులే అని మనమూ సరిపెట్టుకుంటున్నాం. కానీ ఆ ప్రకటన ఎంతమంది మనసులను విషపూరితం చేస్తుందో ఆలోచించడం లేదు.

నిజానికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బిజెపి గత ఏడాది ఉత్తర ప్రదేశ్ ఎన్నికలలో చేసిన ప్రకటన ముందు ఇవన్నీ దిగదుడుపే. ఆ ఎన్నికలలో 403 సీట్ల అసెంబ్లీలో 384 స్థానాలకు బిజెపి అభ్యర్థులు పోటీ చేశారు. వారిలో ఒక్కరంటే ఒక్కరు కూడా ముస్లిం అభ్యర్థి లేరు. జనాభాలో 20 శాతం వరకూ ముస్లింలున్న రాష్ట్రంలో అధికారం చేపట్టే లక్ష్యంతో ఎన్నికల గోదాలోకి దిగిన బిజెపి తమకు ఒక్క ముస్లిం అభ్యర్థి కూడా అక్కర్లేదని నిర్ణయించుకుంది. ముస్లింలకు వ్యతిరేకంగా నేరుగా ఒక్కమాట కూడా మాట్లాడకుండా బిజెపి చేసిన అతిపెద్ద రాజకీయ ప్రకటన ఇది.

ఇంకా అనుమానాలకు ఆస్కారం ఉందా? హిందుత్వ శక్తులు, భారతీయ జనతా పార్టీ కలిసి భారత సమాజం గతిని ఎలా మార్చాలనుకుంటున్నదీ స్పష్టంగా అర్థం కావడం లేదా? ఇలాంటి వాతావరణంలో ముస్లిం ఎవరైనా తన దేశభక్తిని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని భావించినట్లయితే అతనిని ఎలా తప్పుపట్టగలం? విషాదం ఏమిటంటే హిందుత్వ శక్తులు కడుతున్న ఈ కనబడని గోడలు అంతకంతకూ ఎంతోకొంత విస్తరిస్తున్నాయి. రేపు బిజెపి ఓడిపోయి మరో పార్టీ అధికారంలోకి వచ్చినా ఆ గోడలు అలాగే ఉంటాయి. వాటిని పగలగొట్టడం అంత తేలిక కాదు.

■ ఆలపాటి సురేశ్ కుమార్
సీనియర్ జర్నలిస్టు

ఆంధ్రులతో మరలా ఆటలా!

ఆంధ్రుల మీద కాంగ్రెస్ కక్ష కొనసాగుతోంది. ఆంధ్ర ప్రాంతాన్ని అధోపాతాళానికి తొక్కేసిన ఆనందం ఆ పార్టీ నేతలకు సరిపోయినట్టు లేదు. తిరిగి మరోమారు ఆంధ్రులను అవహేళన చేసేందుకు వస్తున్నారు. నాలుగేళ్లుగా ఆంధ్రుల గురించి ఒక్కసారి కూడా ఆలోచించని కాంగ్రెస్ అధినాయకత్వం ఇప్పుడు ట్వీట్స్ ద్వారా మొసలి కన్నీరు కారుస్తుంటే, ఆ పార్టీలోని మిగిలిన చీడపురుగులు ఆంధ్రదేశంలోకి వచ్చి మరోసారి ఆంధ్రుల మూలాలను తినేందుకు సిద్ధమవుతున్నాయి. సరైన సమయంలో కాంగ్రెస్ విషపాములను చావకొట్టినా ఆంధ్రుల దెబ్బ వారికి సరిపోలేదు. తిరిగి మరోసారి ఆంధ్ర సమాజం మీద విషప్రయోగం చేసేందుకు వస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడిన తాత్కాలిక విభేదాలను అనుకూలంగా మలచుకుని, పడగ ఎత్తి విషం చిమ్మే అవకాశం కోసం కాచుకుని కూర్చున్నది ఆ పార్టీ.


నాలుగేళ్ళు గడిచినా భారతదేశపు తొలి భాషాప్రయుక్త రాష్ట్రాన్ని ఎందుకు విభజించిందీ చెప్పని పార్టీ కాంగ్రెస్. ఆంధ్రులంటే ఆ పార్టీకి ఉన్న చిన్నచూపు ఎటువంటిదో విభజన బిల్లు తెచ్చిన తీరులోనే తెలిసిపోతుంది. ఎన్ని రకాల కుళ్ళు నాటకాలు నాటి హోంమంత్రి ఆడిందీ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఒక్కసారైనా దానిని నేరుగా క్యాబినెట్ ఎజెండాలో చేర్చారా? అన్నీ రహస్యంగానే. అంతా కుట్రగానే. ఆంధ్రుల భవిష్యత్తు టేబుల్ ఐటమ్ కన్నా విలువైనది కాదని కాంగ్రెస్ స్పష్టం చేసింది. అయినా అవన్నీ మరచి తిరిగి తమ పార్టీని ఆదరించాలని కాంగ్రెస్ నేతలు కోరుకోవడం చూస్తుంటే వారికి పదవులు, అధికారం తప్పించి ఆంధ్రుల సంక్షేమం, ఆంధ్రుల ఆత్మాభిమానం గురించి ఇసుమంతైనా ఆలోచన లేదని అర్థమవుతోంది.

ప్రస్తుత ఎన్.డి.ఎ. ప్రభుత్వం తలాక్ రద్దు బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినపుడు కాంగ్రెస్ నేతలు చెబుతున్న సూక్తులు ఏమిటి? ఆ బిల్లు ఎవరి మీదైతే ప్రభావం చూపుతుందో ఆయా వర్గాల వారితో సంప్రదించాలంటున్నాయి. ముస్లిం సంస్థలతో సంప్రదించి అటువంటి చట్టం తీసుకురావాలట! నేడు కాంగ్రెస్ చెపుతున్న ఈ నీతులన్నీ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం తెచ్చేనాడు కాంగ్రెస్ నాయకులకు గుర్తులేవా?

ఆంధ్రప్రదేశ్ విభజన నిర్ణయం కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసిలో తీసుకున్న నాటి నుంచి ఆ పార్టీ ఆంధ్ర ప్రజలతో దొంగ నాటకం ఆడింది నిజం కాదా అన్నది ప్రశ్న. ఒక్క దశలోనైనా నిజాయితీతో వ్యవహరించిందా కాంగ్రెస్ ప్రభుత్వం? చట్టంలో పెట్టబోయే అంశాలను గురించి ఆంధ్రప్రదేశ్‌లోని రాజకీయ వర్గాలతో చర్చించారా! ఆ చట్టం రూపకల్పనలో సహకరించమని ఆంధ్రప్రదేశ్‌లోని నాటి ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశాన్ని అడిగారా? సీనియర్ రాజకీయ నేత అయిన చంద్రబాబు నాయుడుతో సంప్రదించారా? ఏ ప్రాంతం వారికి సంబంధించి చట్టం తెస్తున్నారో వారితో సంప్రదించాలన్న కనీస మర్యాద పాటించనివారా నేడు ఆంధ్ర ప్రజల గురించి మాట్లాడేది? అసలు ఆ పార్టీకి ఆంధ్ర ప్రజల గురించి ప్రస్తావించేందుకు కనీస నైతికత లేదు.

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం కర్త, కర్మ, క్రియ నేనేనని ఆనాడు గర్వంగా ప్రకటించుకుని, మీ జాతిని నిట్టనిలువునా చీలుస్తా ఏం చేస్తారో చేసుకోండి అని సవాలు విసిరిన జైరాం రమేశ్ తిరుపతి వచ్చి విభజన చట్టం అద్భుతంగా చేశాం అని నిర్లజ్జగా ప్రకటించడం ఆంధ్రులకు తగిలిన గాయాల మీద కారం చల్లటమే. పైగా అందులోని లోపాలు ఏమిటో చూపించమని సవాలు విసరటం అంటే ఆంధ్రులు చేతకానివారని మరోసారి కాంగ్రెస్ చెప్పటమే.

అసలు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో సహేతుక అంశం ఒక్కటైనా ఉందా? గతంలో వాజపేయి నేతృత్వంలో మూడు రాష్ట్రాల విభజన జరిగింది. నాడు ప్రధాని వాజపేయి, హోంమంత్రి అద్వానీ ప్రదర్శించిన విజ్ఞత పార్లమెంటరీ రికార్డుల్లో నమోదయివుంది కదా! ఒక విధానాన్ని రూపకల్పన చేశారు కదా! ఆయా రాష్ట్రాల శాసనసభలు విభజన తీర్మానం చేసిన తర్వాత కదా నాడు రాష్ట్ర విభజనలు జరిగాయి. ఆయా రాష్ట్రాలలో నాడున్నది కాంగ్రెసేతర ప్రభుత్వాలు కదా! అయినా వారిని కూడా సంప్రదించి, వారి అనుమతిని తీసుకుని తీర్మానం చేయించి కదా ముందుకెళ్ళింది? ఈ విధానానికీ కాంగ్రెస్ పార్టీ అనుసరించిన విధానానికీ పోలిక ఉందా? ఆంధ్రప్రదేశ్‌లో నాడున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. అయినా నాటి ముఖ్యమంత్రిని సంప్రదించింది లేదు. పైగా విభజనకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ తీర్మానం చేసింది. అయినా మాకు పార్లమెంటరీ సాంప్రదాయాలకన్నా రాజకీయ స్వప్రయోజనాలే ముఖ్యమనే కదా కాంగ్రెస్ పార్టీ నాడు విభజన బిల్లు తెచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలకు వ్యతిరేకంగా తెచ్చిన బిల్లు కూడా సైంటిఫిక్‌గా చేసిన బిల్లు అంటే ప్రజాస్వామ్యవాదులు ముక్కు మీద వేలేసుకుంటున్నారు.



ఇక విభజన చట్టం తెచ్చిన రోజు పార్లమెంట్‌లో ఏంజరిగిందో ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఏ ప్రజాస్వామ్య దేశంలోనూ జరగని సంఘటనలు నాడు పార్లమెంట్‌లో జరిగాయి. లోక్‌సభ తలుపులు మూసివేసి, టెలివిజన్ ప్రసారాలు నిలిపివేసి, సిపిఎం పార్టీ సభ్యుడు డివిజన్ కోరినా ఓటింగ్ చేపట్టకుండా బిల్లుకు ఆమోదం సంపాదించటాన్ని జైరామ్ రమేశ్ ఎలా సమర్థించుకుంటాడో అర్థం కాదు. భారతదేశ పార్లమెంటరీ చరిత్రలో చీకటి రోజు అది. ప్రజాస్వామ్య గొంతుకలను నొక్కి, ప్రతిపక్షాల వారందరినీ జైళ్లలో నెట్టి, అత్యవసర పరిస్థితి సమయంలో అడ్డగోలు చట్టాలు చేసుకున్న చరిత్ర కాంగ్రెస్‌ది. అటువంటి పార్టీ అంతకన్నా భిన్నంగా వ్యవహరిస్తుందని అనుకోలేం.

విభజన చట్టం చాలా సైంటిఫిక్‌గా, నిశితంగా ఆలోచించి ఉభయ ప్రాంతాలకూ లబ్ధి చేకూరేలా చేశామని ఎటువంటి సంకోచం లేకుండా చెప్పటం మరోసారి ఆంధ్రులను అవమానించటం కాదా జైరామ్‌రమేశ్? పోలవరం ప్రాజెక్టు ఆంధ్రలో, ముంపు మండలాలు తెలంగాణలో ఉంచుతూ చేసిన విభజన వెనుక కాంగ్రెస్ కుట్ర ఉన్నదా లేక సైంటిఫిక్ తత్వమున్నదా? బ్రిటిష్ వాడు భారత్, పాకిస్థాన్ మధ్య పెట్టిన కాశ్మీర్ చిచ్చు వంటిది ఆంధ్ర, తెలంగాణ మధ్య పెట్టటమే కాదా కాంగ్రెస్ కుట్ర? అయినా ఆంధ్రులకు లబ్ధి చేకూరేలా విభజన చట్టం తెచ్చామని మీరు చెపుతారా!

> ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం కర్త, కర్మ, క్రియ నేనేనని ఆనాడు గర్వంగా ప్రకటించుకుని, మీ జాతిని నిట్టనిలువునా చీలుస్తా ఏం చేస్తారో చేసుకోండి అని సవాలు విసిరిన జైరాం రమేశ్ తిరుపతి వచ్చి విభజన చట్టం అద్భుతంగా చేశాం అని నిర్లజ్జగా ప్రకటించడం ఆంధ్రులకు తగిలిన గాయాల మీద కారం చల్లటమే. పైగా అందులోని లోపాలు ఏమిటో చూపించమని సవాలు విసరటం అంటే ఆంధ్రులు చేతకానివారని మరోసారి కాంగ్రెస్ చెప్పటమే.

రాష్ట్రాన్ని విడగొట్టి, తమ భూభాగం పరిధిలోకి రాని హైదరాబాద్‌ని ఉమ్మడి రాజధానిగా చట్టంలో పెట్టటం ఆంధ్రులను అవమానించటం కాక మరేమిటి? మీ ప్రాంతంలో రాజధానికి తగిన నగరం లేదని ఎద్దేవా చెయ్యటమేగా కాంగ్రెస్ ఉద్దేశ్యం. జార్ఖండ్, చత్తీస్‌గఢ్‌లకన్నా ఆంధ్రా ప్రాంతం వెనుకబడిందనేగా మీరు ఆంధ్రుల నెత్తిన ఉమ్మడి రాజధానిగా రుద్దింది. ఆంధ్రుల నివాసానికి 200 కి.మీ. దూరరంలో ఉన్న నగరాన్ని పదేళ్లపాటు రాజధానిగా భరించమనటం ఏం సైంటిఫిక్ అంశమో జైరామ్ రమేశ్ చెప్పాలి.

ఆంధ్రాకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నిజంగా విశ్వసిస్తున్నదా! బిల్లు తయారీ సమయంలో ఆ అన్యాయం గురించి మీరు ఆలోచించారా? ఆలోచించి ఉంటే ప్రత్యేక హోదా అంశం చట్టంలో ఎందుకు చేర్చలేదు! రాజ్యసభలో వెంకయ్యనాయుడు లేవనెత్తే వరకు అసలు ప్రత్యేక హోదా ఆలోచనే కాంగ్రెస్‌లో లేదు కదా! ఒకవేళ నిజంగా ఆంధ్రుల మీద అంత ప్రేమ ఉంటే రాజ్యసభలో బిల్లును ఆపి, తిరిగి ప్రత్యేక హోదా అంశం చట్టంలో చేర్చి పార్లమెంట్ ఆమోదం పొంది వుండవచ్చు కదా! ఎందుకు ఆ పని చెయ్యలేదు కాంగ్రెస్. అంత హడావుడిగా ఆంధ్రప్రదేశ్‌ని విభజించాల్సిన అవసరం ఏమిటి? జూన్ 2014లో విభజన జరగకపోతే ఆకాశం రాలి మీద పడేదా? దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత నుండి కాంగ్రెస్ తప్పించుకోలేదు.

విభజన బిల్లులో తాము పెట్టిన అంశాలన్నీ అమలు చేసి ఉంటే ఐదేళ్లలో హైదరాబాద్‌ని తలదన్నే పది నగరాలు ఆంధ్రలో తయారై ఉండేవి అనేది జైరామ్ రమేశ్ తిరుపతిలో చెప్పిన మాట. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రులతో ఇప్పటికీ తమ మోసపూరిత విధానం కొనసాగిస్తున్నదనే దానికి మచ్చుతునక జైరామ్ రమేశ్ ప్రకటన. ఆయన్ని రెండుసార్లు రాజ్యసభకు పంపినందుకు ఆంధ్ర ప్రజలను ఎద్దేవా చేయటం ఆయనకే చెల్లింది. హైదరాబాద్ నగరం ఐదేళ్లలో నిర్మాణమైందనుకుంటున్న జైరామ్ రమేశ్‌ది అమాయకత్వమో లేక ఏమి మాట్లాడినా ఆంధ్రుల దగ్గర చెల్లిపోతుందన్న అహంకారమో అర్థం కాదు.

తిరుపతిలో జైరామ్ రమేశ్ చేసిన ప్రకటనలోని మరో ఆశ్చర్యకరమైన విషయం– ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర సంస్థల స్థాపనకు చట్టంలో వెసులుబాటు కల్పించటమే కాదు అందుకు నిధులు కూడా విడుదల చేశాం అనటం. అసలు ఆ బిల్లు ఎప్పుడు పార్లమెంట్ ఆమోదం పొందింది? ఆ తర్వాత అసలు పార్లమెంట్ జరిగిందా? ఎప్పుడు నిధులు ఎవరు కేటాయించారు? ఈ ప్రశ్నలు ఎవరూ అడగలేరని తానొక్కడే మేధావినని జైరామ్ రమేశ్ భావించుకుంటున్నాడేమో తెలియదు. ఆంధ్రుల కోసం అవి చేశాం, ఇవి చేశాం అని కాంగ్రెస్ తరపున మాట్లాడకుండా ఉంటే ఆయన మర్యాద కాపాడుకున్న వాడవుతాడు.

హాయిగా పరిగెడుతున్న ఒక ఆటగాడి కాళ్ళకు అడ్డం పెట్టి, అతని కాళ్ళు విరిగేలా చేసి, నీకేం పరవాలేదు నిన్ను పుత్తూరు రాజుల దగ్గరికి తీసుకెళ్ళి కట్లు కట్టిస్తా, ఒకవేళ కాలు తీసేయాల్సిన పరిస్థితి వస్తే జైపూర్ పాదం పెట్టిస్తా అని చెప్పటం ఎంత విడ్డూరంగా ఉంటుందో అంతే విడ్డూరం నేడు జైరామ్ రమేశ్ చెపుతున్న విభజన చట్టంలోని రైల్వే జోన్, కడప ఉక్కు కర్మాగారం, పోలవరం ప్రాజెక్టు. అంటే ఆంధ్రులను మెడబట్టి బైటికి గెంటి గాయాలకు మందులు పూస్తారా జైరామ్ రమేశ్. విభజన అంగీకరిస్తేగాని ఆంధ్రప్రదేశ్‌కి కేంద్ర సంస్థల అవసరం లేదా జైరాం రమేశ్? నువ్వు చెపుతున్నది అత్యాచారం చేసి ఆ తర్వాత భారీ నష్టపరిహారం ఇస్తాననే భూకామందు మాటలా ఉంది. అందుకే ఆంధ్రులు కాంగ్రెస్‌ని అథోపాతాళానికి తొక్కివేశారు. ఆంధ్రులు ఆ గాయాలు మరచిపోయి ఉంటారు, తిరిగి మనం అడుగుపెడదాం అనుకుంటున్నారేమో ఖబడ్దార్. మా గాయపడిన మనసులు అప్పటిలాగానే రగులుతున్నాయి. ఎక్కడ గొంతెత్తినా ఆంధ్రులుగా ప్రశ్నిస్తాం. మా ఆత్మగౌరవం దెబ్బ ఎటువంటిదో నాడు ఎన్టీయార్ మీకు రుచి చూపించారు. 2014లో మళ్లీ మీరు రుచి చూశారు. దయచేసి ఇప్పటికైనా ఆంధ్రులతో నాటకాలు ఆపండి. తమ దారిన తమ పరిమిత వనరులకు తగినట్లుగా నవ్యాంధ్రను నిర్మించుకునేందుకు చేస్తున్న సమయంలో మరోసారి అవమానించకండి. మీరు చేసిన తప్పుల గురించి మీ పార్టీలో చర్చించుకోండి. అంతేకాని రాజకీయం చేసేందుకు ఆంధ్రాకి రాకండి. ఈ విషయం జైరామ్ రమేశ్ అతని కాంగ్రెస్ బృందం గుర్తుపెట్టుకుంటే మంచిది.

■ డా. కె. లక్ష్మీనారాయణ

చంద్రబాబు నా హీరో

- ఆయన ఆదర్శ పాలకుడు
- ప్రజాకాంక్షలే రాజకీయ విధానమన్నారు
- ఫోన్‌చేసి శుభాకాంక్షలు చెప్పారు: కమల్

చెన్నై, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన హీరో అని విశ్వనటుడు కమల్‌హాసన్ పేర్కొన్నారు. ఆయన దేశంలోనే ఆదర్శ పాలకుడని.. అనుకున్నది సాధించే పట్టుదల ఉన్న నాయకుడని కొనియాడారు. బుధవారం ఉదయం రామేశ్వరంలోని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నివాసానికి వెళ్లి.. ఆయన కుటుంబ సభ్యులను, తదనంతరం మత్స్యకారులను కలిసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు మంగళవారం రాత్రి తనకు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారని వెల్లడించారు. తాను కమల్ అభిమానినని, మదురై సభకు రాలేకపోతున్నానని చెప్పారని అన్నారు. 'మీ కార్యాచరణను ప్రారంభించండని ఆయన నన్ను ప్రోత్సహించారు. మీ సిద్ధాంతాలు, నా సిద్ధాంతాలు వేర్వేరు. అయినా నేను మీ వీరాభిమానినని ఆయనకు చెప్పాను. ఇజాల గురించి పట్టించుకోవద్దు.. ప్రజల ఆకాంక్షే మీ రాజకీయ విధానంగా చేసుకోండని చెప్పారు. ప్రజలకు ఏది అవసరమో అదే చేయండి.. సంక్షేమ పథకాల జాబితా సిద్ధం చేసుకోండని సూచించారు. ఆయన అలా చెప్పడం నాకెంతో మనోధైర్యాన్నిచ్చింది. నాలో పట్టుదల రేపింది. ఆయన సిద్ధాంతాలు అందరికీ నచ్చుతాయి. చంద్రబాబు మాటలు శిరసావహిస్తాను' అని కమల్ పేర్కొన్నారు. పార్టీ పెట్టేవారెవరూ నిద్రపోరని, అయితే చంద్రబాబు ఇచ్చిన భరోసాతో రాత్రి హాయిగా నిద్రపోయానని చెప్పారు.

కమల్... రియల్ 'నాయకన్' కావాలి: కేటీఆర్

హైదరాబాద్, ఆంధ్రజ్యోతి: 'నాయకన్' సినిమాలో అద్భుతంగా నటించిన కమల్ హాసన్.. నిజజీవితంలోనూ 'నాయకన్'గా రాణించాలని ఆశిస్తున్నానని తెలంగాణ ఐటీ మంత్రి కేటీఆర్ అన్నారు. కొత్త పార్టీని ప్రకటించిన సందర్భంగా కమల్‌కు శుభాకాంక్షలు చెబుతూ బుధవారం ట్వీట్ చేశారు. 'మీ పార్టీ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు. అనివార్య కారణాల వల్ల రాలేకపోతున్నాను. కొత్త ఇన్నింగ్స్‌లోను మీరు రాణించాలి.' అని పేర్కొన్నారు. దీనిపై కమల్ స్పందించారు. 'థాంక్యూ కేటీఆర్‌జీ. మిమ్మల్ని మిస్ అయ్యాను. భవిష్యత్‌లో మా కార్యక్రమాలకు హాజరవుతారని ఆశిస్తున్నాన'న్నారు.





న్యాయం కోసం!

(మొదటి పేజీ తరువాయి)

భారీ బహిరంగ సభలో, భారీగా తరలి వచ్చిన అభిమానుల సమక్షంలో తన పార్టీ పేరు, చిహ్నం, జెండా, అజెండా ప్రకటించారు. పార్టీ జెండాలో ఉన్న ఆరు చేతులు దక్షిణాదిలోని ఆరు రాష్ట్రాలకు గుర్తు అని, నడుమనున్న నక్షత్రమే ప్రజలని వివరించారు. ఈ కార్యక్రమానికి 'ఆప్' అధినేత, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కూడా హాజరై, కమల్‌కు సంఘీభావం ప్రకటించారు. "ఓటును అమ్ముకుని ఏళ్ల తరబడి కష్టాలపాలవుతున్న ప్రజలను గట్టెక్కించేందుకే రాజకీయ పార్టీని ప్రారంభించాను" అని కమల్ ఉద్వేగభరిత ప్రకటన చేశారు. 37 సంవత్సరాల పాటు తన అభిమాన సంఘాలు ప్రజలకు సేవ చేసి రాటు దేలాయని, తన వెంట నడిచేందుకు లక్షలాదిమంది అభిమానులు, కార్యకర్తలున్నారని తెలిపారు. వారి అండతోనే ధైర్యంగా పార్టీని ప్రారంభించానన్నారు. "రాష్ట్రంలో అవినీతి, అక్రమాలను చూసి లోలోపల రగిలిపోయినా... అవన్నీ మనకెందుకులే అనుకుంటూ అభిమాన సంఘాలతో ప్రజా సేవా కార్యక్రమాలు కొనసాగించాను. అయినా అభిమాన సంఘాల సేవలకు పాలకులు అడ్డంకులు సృష్టించారు. అవన్నీ గతం గతః అని మరచిపోయినా, వాటి వల్ల కలిగిన బాధను గుర్తు పెట్టుకోవాల్సిందే. అవినీతిపరుల బండారం బయటపడే రోజు దగ్గరపడుతోంది. ప్రజలంతా నీతి కోసం, ధర్మం కోసం ఎదురు చూస్తున్నారు. వారి ఆశలను నెరవేర్చాలన్న తపనతోనే పార్టీని పెట్టాను. అవినీతిని చూస్తూ మూగవాళ్లగా ఊరుకోకూడదనే దృఢ నిర్ణయానికి వచ్చాను" అని కమల్ ఉద్ఘాటించారు. తొలిరోజు సభలో ప్రచారం ఎందుకులే అనుకున్నానని, అయితే... కేజ్రీవాల్ తన మాటలతో కొత్త పార్టీ వేగం పెంచారని కమల్ తెలిపారు. 'పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎనిమిది గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాం. ఆ తర్వాత మన సత్తా ఏమిటో తెలుస్తుంది' అని తెలిపారు.



కమల్ కొత్త చరిత్ర: కేజ్రీవాల్

విశ్వనటుడు కమల్ హాసన్‌కు తమిళ ప్రజల అండ పుష్కలంగా ఉందని, అశేషంగా తరలి వచ్చిన ప్రజానీకాన్ని చూస్తుంటే ఈ విషయం అవగతమవుతోందని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పేర్కొన్నారు. "మేం పార్టీ పెట్టిన ఏడాది లోపే ఢిల్లీ ప్రజలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను కాదని మాకు అధికారం అప్పగించారు. ఇప్పుడు తమిళనాడు ప్రజల స్పందన చూస్తుంటే ఢిల్లీ ప్రజల రికార్డును బద్దలు కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. నేను కమల్‌హాసన్‌కు వీరాభిమానిని. ఆయన నిజ జీవితంలోనూ హీరోయే" అని కొనియాడారు. మతవాద శక్తులకూ, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడగల ధైర్యముందని ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరు కాలేకపోయిన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సందేశమిచ్చారు. పలు సంస్కరణల కోసం ఉద్యమాలు నడిపిన రాష్ట్రంగా తమిళనాడు పేరు గడించిందని... కమల్ ఆధ్వర్యంలో తమిళనాడు-కేరళ రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.




మధురైలో బహిరంగ సభకు హాజరైన జనం

చర్చలతో అన్నీ సాధ్యం

కావేరీ జలాల వివాదాన్ని కూడా కమల్ హాసన్ ప్రస్తావించారు. "ఇప్పటిదాకా నీటి కోసం పగలు, కక్షలు పెంచుకున్నారు. ఇరుపక్షాలు చర్చలు జరుపుకొంటే కావేరీ జలాలే కాదు... కర్ణాటక నుంచి రక్తాన్ని కూడా తెప్పించగలం" అంటూ, రక్తమంటే రక్తదానం అని వివరణ ఇచ్చారు. చెన్నైలో వరదలు, ఇతర వైపరీత్యాల సమయంలో బెంగళూరు నుంచి తన అభిమానులు తరలివచ్చి రక్తదానం చేశారని కమల్ గుర్తు చేశారు.



పార్టీ లోగో



ప్రజల ప్రశ్నలకు సమాధానాలు

వేదికపై తన ప్రసంగం ముగిసిన అనంతరం కమల్.. ప్రజలు సంధించిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. 'ఈ కలాం ఏంటి? రామేశ్వరం ఏంటి?' అన్న ప్రశ్నకు.. 'రామేశ్వరంలో కలాం! అందుకే వచ్చాను. మంచి ఎక్కడ ఉంటుందో అదే తనకు దైవం' అని పేర్కొన్నారు. 'అంబేడ్కర్, గాంధీజీ, అన్నాదురై, కామరాజ్ నాడర్.. వీరిలో ఎవరంటే మీకిష్టం?' అన్న ప్రశ్నకు.. "నేను నాస్తికుణ్ని. మీ భాషలో చెబుతాను. కుమారస్వామి, పరమేశ్వరుడు, వెంకటేశ్వరులలో ఎవరంటే మీకిష్టం అంటే ఏం చెబుతారు? మీరు అందరు దేవుళ్లను ఎలా పూజిస్తారో, నేను కూడా అంబేడ్కర్, గాంధీజీ వంటి వారందరినీ ప్రేమిస్తా. చంద్రబాబు, కేజ్రీవాల్, పినరయి విజయన్ కూడా నాకిష్టమే" అని తనదైన శైలిలో సమాధానమిచ్చారు. బహిరంగ సభ ముగిసిన అనంతరం ప్రజలు కరతాళ ధ్వనులు చేయడానికి భిన్నంగా.. వేదికపై ఉన్న నేతలే చప్పట్లు కొడుతూ తమ కార్యక్రమానికి వచ్చినందుకు ప్రజల్ని అభినందించారు. కమల్ పార్టీ ప్రారంభోత్సవానికి సుమారు 10 వేల మంది హాజరయ్యారు. వీరంతా స్వచ్ఛందంగా తరలివచ్చిన వారే కావడం విశేషం. వేదికపై ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, ఢిల్లీ ఎమ్మెల్యే సోమ్‌నాథ్ భారతి, రైతు సంఘం నాయకుడు పీఆర్ పాండ్యన్, పార్టీ ఉన్నతస్థాయి కమిటీ నిర్వాహకులు ఆసీనులయ్యారు.

రహదారి రక్తదాహం

- రెండు కార్లు ఢీకొని 9 మంది మృతి
- టైర్ పేలి, డివైడర్‌పై నుంచి దూసుకెళ్లిన కారు
- ఆరోడ్డులో వస్తున్న మరో కారుతో ఢీ
- వనపర్తి జిల్లా కొత్తకోటలో ఘోరం

హైదరాబాద్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ నుంచి స్నేహితుల బృందం వనపర్తి జిల్లాలో జాతరకు వెళుతోంది. కర్నూలు జిల్లాలో వివాహానికి హాజరై మరో కుటుంబం హైదరాబాద్‌కు తిరిగివస్తోంది. వారిది మహీంద్ర వెరిటో కారైతే వీరిది రేనాల్ట్ పల్స్. జాతరకు వెళుతున్న బృందం కారు మరో ఐదు నిమిషాలైతే జాతీయ రహదారిని వీడి పల్లె రోడ్డులోకి అడుగు పెట్టేది. ఇంతలో వారి కారు వెనుక టైర్ టైరు హఠాత్తుగా పేలింది. వాహనం అదుపుతప్పి డివైడర్ దాటి అమాంతం అవతలివైపు రోడ్డు మీదకు వచ్చేసింది. ఎదురుగా వస్తున్న రేనాల్ట్ కారును వేగంగా ఢీకొంది. హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై రెప్పపాటులో జరిగిన ఈ ఘోర ప్రమాదంలో ఇరు వాహనాల్లోని తొమ్మిది మంది మరణించారు. హైదరాబాద్‌లోని మల్లాపురం కాలనీలో నివాసముంటున్న వారు చిన్నచింతకుంట మండలంలోని నెల్లికొండి గ్రామంలో జరుగుతున్న జాతరలో పాల్గొనడానికి బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి కారులో బయలుదేరారు. మొత్తం కారులో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. వారిలో బీరయ్య(26), మల్లేష్(28), రాజు(38), ఆంజనేయులు(40), నరేశ్(40) మృతి చెందారు. మొగులన్న మహబూబ్‌నగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కర్నూలు జిల్లా కల్లూరు నుంచి వస్తున్న పెళ్లి బృందం కారులోని వారి పరిస్థితి మరింత దయనీయం. వారి మానాన వారు తమ రోడ్డులో వెళుతుండగా ఉరుములేని పిడుగులా పక్కరోడ్డు మీద నుంచి కారు వీరి మీదకు దూసుకొచ్చింది. కారులో ఐదుగురుప్రయాణిస్తుండగా సూరిబాబు(45), రాజమ్మ (65), ప్రసూనాంబ (70)లు అక్కడికక్కడే మృతిచెందారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సూరిబాబు భార్య సునీత(40) తుది శ్వాస విడిచింది. సూరిబాబు కూతురు కల్పన ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. వీరంతా హైదరాబాద్ శివారు బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేటకు చెందిన వారిగా పోలీసులు నిర్ధారించారు. దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే ఆయా గ్రామాల్లో బంధువులంతా శోకసంద్రంలో మునిగిపోయారు.



వనపర్తి-కొత్తకోటరహదారిపై జరిగిన ప్రమాద దృశ్యం

ప్రమాదాలపై ఫొటోలతో అవగాహన కల్పించండి:సీఎస్

అమరావతి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని, ప్రమాదాలు జరిగిన ఫొటోలను అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించని వారికి, మద్యం తాగి వాహనం నడిపేవారికి భారీ జరిమానా వేయాలని ఆదేశించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్-2017లో కాన్‌స్టేబుల్/ డ్రైవర్ & కాన్‌స్టేబుల్/DCPO (ఫైర్ సర్వీస్ కొరకు డ్రైవర్లు) నియామకం

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌లో పే మ్యాట్రిక్స్ (రూ. 21,700-69,100/-) (ప్రీ రివైజ్డ్ పే బ్యాండ్ -1 రూ. 5200-20200 + గ్రేడ్ పే రూ. 2000/-) ప్లస్ కాలానుగతంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వబడే మరియు అనుమతించదగ్గ అలవెన్సులకు కాన్‌స్టేబుల్స్ / డ్రైవర్ మరియు కాన్‌స్టేబుల్ / డ్రైవర్-కమ్-పంప్-ఆపరేటర్ (ఫైర్ సర్వీసులకు డ్రైవర్) వంటి దిగువ తాత్కాలిక ఉద్యోగాలు భర్తీ చేయుటకు భారతీయ పురుష అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఉద్యోగం పేరు	కేటగిరీ UR [A]	SC [B]	ST [C]	OBC [D]	Total [E]	ESM 10% of [E]
కాన్‌స్టేబుల్ / డ్రైవర్ – డైరెక్ట్ (ప్రస్తుత ఖాళీలు)	176	51	25	92	344	34
కాన్‌స్టేబుల్ / (డ్రైవర్ – కమ్ – పంప్ – ఆపరేటర్) (అనగా ఫైర్ సర్వీసెస్ కొరకు డ్రైవర్) –డైరెక్ట్ (ప్రస్తుత ఖాళీలు)	54	15	07	27	103	10

ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు సమయంలో దిగువ అర్హతా నిబంధనలు నెరవేర్చు అభ్యర్థులు మాత్రమే పరిశీలించబడతారు. వయస్సు (19.03.2018 నాటికి) – 21 మరియు 27 సంవత్సరాలు మధ్య ఉండాలి. సడలింపు దిగువ విధంగా ఉంటుంది :-

1) SC/ST అభ్యర్థులకు 5 సంవత్సరాలు
2) OBC అభ్యర్థులకు 3 సంవత్సరాలు
3) CISF సిబ్బందితో కలుపుకుని ప్రభుత్వ ఉద్యోగులకు- జనరల్ కొరకు మరియు OBC అభ్యర్థులకు 40 సంవత్సరాల వరకు, SC/ST అభ్యర్థులకు 45 సంవత్సరాల వరకు.

విద్య మరియు ఇతర విద్యార్హతలు:

1) గుర్తింపు పొందిన బోర్డ్ నుండి మెట్రిక్యులేషన్ లేదా తత్సమానం.
2) ఎ) భారీ మోటార్ వాహనం లేదా రవాణా వాహనం; బి) తేలికపాటి మోటార్ వాహనం & సి) గేర్‌తో మోటార్ సైకిల్ కొరకు చెల్లుబాటులోగల డ్రైవింగ్ లైసెన్స్.
3) దరఖాస్తు ముగింపు తేది నాటికి భారీ మోటార్ వాహనం/ రవాణా వాహనం లేదా తేలికపాటి మోటార్ వాహనం & మోటార్ సైకిల్ నడుపుటలో 03 సంవత్సరాల అనుభవం. తేలికపాటి మోటారు వాహనం లైసెన్స్ జారీ తేది నుండి అనుభవం లెక్కించబడును.

శారీరక ప్రమాణాలు:-

		ఎత్తు	ఛాతి
ఎ)	జనరల్, SC మరియు OBC కొరకు	167 సెం.మీలు	కనీసం 05 సెం.మీల వ్యాకోచంతో 80 సెం.మీలు అనగా **80-85 సెం.మీలు**
బి)	**సరళీకృత ప్రమాణాలు:-** (i) నిర్దిష్ట నమూనాలో సర్టిఫికెట్ దాఖలుకు లోబడి గర్వాలీలు, కుమానీస్, గుర్ఖాలు, డోగ్రాలు, మరాఠాలు మరియు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్, మిజోరాం, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర మరియు జమ్ము & కశ్మీర్ రాష్ట్రాలలో గల వక్తుల కొరకు	160 సెం.మీలు	కనీసం 05 సెం.మీల వ్యాకోచంతో 78 సెం.మీలు అనగా **78-83 సెం.మీలు**
సి)	షెడ్యూలు తెగలకు చెందిన అభ్యర్థులందరికి	160 సెం.మీలు	కనీసం 05 సెం.మీల వ్యాకోచంతో 76 సెం.మీలు అనగా **76-81 సెం.మీలు**
డి)	**మాజీ సైనికోద్యోగులు శారీరక ప్రమాణాలలో మొత్తం మినహాయింపుకు అర్హులు**		

దరఖాస్తు చేయు విధానం :

దరఖాస్తును సంబంధిత RRCలకు తప్పనిసరిగా ఆన్‌లైన్ విధానం ద్వారా దాఖలు చేయాలి. ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు చేయుటకు సౌకర్యాలు CISF వెబ్‌సైట్ https://cisfrectt.inలో లభిస్తాయి. ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తి చేయుటకు సవివరమైన సూచనలు వెబ్‌సైట్‌లో లభిస్తాయి.

అభ్యర్థి వారి ఆన్‌లైన్ దరఖాస్తులు దాఖలు చేయుటకు స్టేట్ బ్యాంక్ చలాన్ లేదా ఏదేని బ్యాంక్ యొక్క నెట్ బ్యాంకింగ్/ క్రెడిట్ / డెబిట్ కార్డ్ ద్వారా రూ 100/- (రూపాయలు ఒక వంద మాత్రమే) రుసుము చెల్లించాలి. షెడ్యూల్డ్ కులము, షెడ్యూల్డ్ తెగలు మరియు రిజర్వేషన్ కొరకు అర్హత గల మాజీ సైనికోద్యోగులకు చెందిన అభ్యర్థులు రుసుము చెల్లింపు నుండి మినహాయించబడతారు.

ప్రకటన పూర్తి వివరాల కొరకు, దరఖాస్తుదారులు 10.02.2018 తేది గల రోజ్‌గార్ సమాచార్/ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో మరియు CISF వెబ్‌సైట్ https://cisfrectt.inలో ప్రకటన/నోటిఫికేషన్ చూడగలరు. దరఖాస్తుదారులు ఉద్యోగానికి దరఖాస్తు చేయుటకు ముందు శ్రద్ధగా పూర్తి సమాచారాన్ని చదివి అర్థం చేసుకొనగలరు.


ముగింపు తేది: ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలుకు ముగింపు తేది 19.03.2018 నార్త్ ఈస్ట్ రీజియన్ అభ్యర్థులు కలుపుకుని.

DAVP 19113/11/0012/1718

డ్వాక్రా మహిళలకు అండగా ఉంటాం

- అధికారంలోకి వస్తే వారికి రుణమాఫీ: వైసీపీ అధినేత జగన్

పొన్నలూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పొదుపు సంఘాల మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు చేపడతామని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రకటించారు. బుధవారం ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం తిమ్మపాలెం నుంచి ప్రారంభమైన జగన్ పాదయాత్ర చెరుకుంపాలెం మీదుగా అగ్రహారం సెంటర్‌కు చేరుకుంది. కాగా, ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అగ్రహారంలో పాదయాత్రను అడ్డుకున్నారు.



ప్రకాశం జిల్లా చెరుకుంపాలెంలో విద్యార్థినులతో పాదయాత్ర చేస్తున్న జగన్

హిందూయేతర ఉద్యోగులకు ఊరట!

- తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకూ వారిని తొలగించొద్దు: హైకోర్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న హిందూయేతర ఉద్యోగులను తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు తొలగించొద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ రంగనాథన్, జస్టిస్ కె. విజయలక్ష్మితో కూడిన ధర్మాసనం బుధవారం టీటీడీ ఈవోకు ఆదేశాలు జారీచేసింది. టీటీడీ ఇచ్చిన నోటీసులు ప్రాథమికంగా సమర్థించే విధంగా లేవని వ్యాఖ్యానించింది. ఈ వ్యాజ్యంలో పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

వ్యక్తిగత హాజరు నుంచి మినహాయించండి

- జగన్ సంస్థల్లో పెట్టుబడుల కేసులో హైకోర్టుకు శ్రీనివాసన్ వినతి

హైదరాబాద్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): వైఎస్ జగన్ సంస్థల్లో ఇండియా సిమెంట్స్ పెట్టుబడులకు సంబంధించి ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌పై ప్రత్యేక కోర్టు జరిపే విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ ఇండియా సిమెంట్స్ అధినేత, బీసీసీఐ మాజీ చైర్మన్ శ్రీనివాసన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ బుధవారం విచారించారు. ఇరువురి తరఫు వాదనలు విన్న న్యాయమూర్తి విచారణను ఈ నెల 27కు వాయిదా వేశారు.

సీవోటీ నిర్లక్ష్యంపై కత్తి!

- టెండర్ల ఆమోదంలో జాప్యానికి అడ్డుకట్ట
- ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ భేటీలో నిర్ణయం

అమరావతి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనుల టెండర్ల ఆమోదంలో కమిషనర్ ఆఫ్ టెండర్స్(సీవోటీ) చూపిస్తున్న అంతులేని నిర్లక్ష్యానికి ముగింపు పలకనున్నారు. ఈ క్రమంలో సీవోటీలోని కొందరు అధికారుల గుత్తాధిపత్యానికి పూర్తిగా అడ్డుకట్ట పడనుంది. రహదారి నిర్మాణాల పనులు రూ.10 కోట్లకు పైన ఉంటేనే సీవోటీకి వెళ్లేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. రోడ్లు, భవనాల(ఆర్‌అండ్‌బీ) శాఖతోపాటు పంచాయతీరాజ్ శాఖ చేపట్టే పనులకు దీనిని వర్తింపచేయనున్నారు. ఈ మేరకు బుధవారం సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కార్యాలయంలో కీలక భేటీ జరిగింది. జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమాతోపాటు ఆర్‌అండ్‌బీ, జలవనరుల శాఖ ఈఎన్‌సీలు, సీఈలు, సీవోటీ సభ్యులు ఈ భేటీలో పాల్గొన్నారు. సీవోటీ పరిధిలో భారీస్థాయిలో ఆర్‌అండ్‌బీ టెండర్లు పెండింగ్‌లో ఉన్నాయి. రూ.2 కోట్ల పరిమితి దాటిన ప్రతి పనినీ సీవోటీ ఆమోదించాలి. టెండర్లు ఖరారైన పనులు కూడా సీవోటీలోనే ఉండిపోతున్నాయి. ఫలితంగా కొన్ని కీలక పనులు నెలలు గడిచినా ముందుకుసాగడం లేదు. దీనిపై స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అనుసంధాన రహదారులతోపాటు గ్రామాల్లోని ప్రధాన రహదారుల పనులు కూడా ముందుకు సాగకపోవడంతో ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతి సమీక్షలోనూ సీఎంతో చీవాట్లు తింటున్నారు. సీవోటీలో పెండింగ్‌లో ఉన్నా.. ఉన్నతస్థాయిలో ఆర్‌అండ్‌బీని వేలెత్తి చూపించే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో, రూ.10కోట్ల పరిమితి దాటిన పనుల టెండర్లు మాత్రమే సీవోటీ ఆమోదానికి పంపాలని, అంతకు తక్కువ ఉన్న పనులను ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులే ఖరారు చేయాలని ఈ సమావేశంలో ప్రతిపాదించారు.

కాలానుగుణంగా మార్పులు

'చిన్న చిన్న పనులకు సంబంధించిన టెండర్లు కూడా సీవోటీలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. 2003లో ఉన్న పరిస్థితుల ఆధారంగా రూ.2 కోట్ల పరిమితి ఉన్న పనులను సీవోటీ ఆమోదం తీసుకోవాలని అప్పట్లో నిబంధనలు విధించారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. చిన్న చిన్న పనులకు టెండర్లను కూడా సీవోటీ ఆమోదం కోసం పంపించడం, అక్కడ నెలల తరబడి పెండింగ్‌లో ఉండటం వల్ల సమస్యలొస్తున్నాయి. కాబట్టి సీవోటీ ఆమోదించే పనుల పరిమితి రూ.10 కోట్లపైనే ఉండాలి" అని మంత్రి అయ్యన్న ప్రతిపాదించారు. దీనికి మంత్రి దేవినేని ఉమతోపాటు, సీవోటీ సభ్యులు కూడా అంగీకరించారు.

స్థాయిని బట్టి అధికారుల నిర్ణయం

రూ.10 కోట్లలోపు టెండర్లను ఆర్‌అండ్‌బీలోని వివిధ స్థాయిల్లో ఉన్న అధికారులే ఆమోదిస్తారు. మంత్రి అయ్యన్న ప్రతిపాదన మేరకు.. ప్రస్తుతం ఆర్‌అండ్‌బీ ఈఈలు రూ.10 లక్షల విలువ చేసే పనులను ఆమోదిస్తున్నారు. ఇకపై, వీరు రూ.50 లక్షల పనుల వరకు ఆమోదిస్తారు.

- ఎస్ఈలు రూ.50 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉన్న టెండర్లను ఆమోదిస్తారు.
- సీఈలు రూ.కోటి నుంచి రూ.5 కోట్ల వరకు, ఈఎన్‌సీ రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఉన్న టెండర్లకు అనుమతిచ్చేలా మంత్రి నిర్ణయించారు. త్వరలో ఈ అంశాన్ని ముఖ్యమంత్రికి నివేదించి ఆమోదం పొందుతామని అయ్యన్న చెప్పారు.

తొలి ప్రయత్నంలోనే... ఫారెస్ట్ సర్వీస్

బీటెక్ చదువు, మంచి కంపెనీలో ఉద్యోగం... అయినా సరే, సివిల్స్ లేదా ఐఎఫ్ఎస్ సాధించాలనే చిన్ననాటి సంకల్పంతో చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి లక్ష్యం దిశగా అడుగులు వేశారు. నిర్దేశించుకున్న గమ్యాన్ని చేరుకున్నారు తేజస్విని. ఇటీవల ప్రకటించిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)లో తొలి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో 49వ ర్యాంక్ సాధించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గురువుల ప్రోత్సాహం వల్ల ఈ విజయం సాధ్యమైంది అంటున్న తేజస్విని సక్సెస్ స్టోరీ ఆమె మాటల్లోనే..



ఫలితాలను చెక్ చేసుకుంటున్నప్పుడే స్నేహితులు కూడా చూసి ఫోన్ చేసి చెప్పారు ఇంత ర్యాంక్ వచ్చిందని. చాలా ఆనందంగా అనిపించింది. కుటుంబ సభ్యులు, గురువులు ఇచ్చిన ప్రోత్సాహం, తోడ్పాటు ఈ ర్యాంక్ రావడానికి ప్రధాన కారణం.

ఆఫర్ వచ్చినా

బీటెక్‌లో ఉన్నప్పుడే క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో యునైటెడ్ ఆన్‌లైన్, టీసీఎస్ రెండు కంపెనీల ఆఫర్లు వచ్చాయి. యునైటెడ్ ఆన్‌లైన్‌లో చేరాను. తరవాత నా లక్ష్యం సివిల్స్ దిశగా సన్నాహాలు ప్రారంభించాలని నిర్ణయించుకున్నా. ఈ క్రమంలో లక్ష్మయ్య సార్‌ను కలిశాను. పూర్తి సమయం కేటాయిస్తే సివిల్స్‌లో విజయం సాధించవచ్చు అని సలహా ఇచ్చారు. దాంతో మూడు నెలల తరవాత ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిగా సివిల్స్ ప్రిపరేషన్‌పై దృష్టి సారించాను.

తొలి ప్రయత్నం

సివిల్స్ మూడు సార్లు రాశాను. మూడు సార్లు మెయిన్స్ వరకు వెళ్లాను. ఐఎఫ్ఎస్ మాత్రం తొలిసారి ప్రయత్నించాను. సివిల్స్, ఐఎఫ్ఎస్ ప్రిలిమినరీ పరీక్ష ఒకటే. కాబట్టి ఎటువంటి ఇబ్బంది ఉండదు. మెయిన్స్ పరీక్షలు పూర్తిగా భిన్నం. సివిల్స్ మెయిన్స్‌లో నాలుగు పేపర్లు ఉంటే, ఐఎఫ్ఎస్‌లో రెండు పేపర్లు మాత్రమే ఉంటాయి. సివిల్స్ మెయిన్స్‌లో ఒక ఆప్షనల్ ఉంటే ఐఎఫ్ఎస్‌లో రెండు ఆప్షనల్ పేపర్స్‌ను ఎంచుకోవచ్చు.

ప్రోత్సాహమే కారణం

సివిల్స్ ప్రిపరేషన్‌తో ఐఎఫ్ఎస్ రాయొచ్చు. సివిల్స్‌లోని జనరల్ స్టడీస్ కొంత వరకు ఐఎఫ్ఎస్‌కు ఉపయోగపడుతుంది. సివిల్స్‌కు సన్నద్ధమవుతున్న క్రమంలోనే ఈసారి ఐఎఫ్ఎస్ రాశాను. అది కూడా మా ఫ్రెండ్ గతేడాది ఐఎఫ్ఎస్‌కు ప్రిపేరయ్యారు. వాళ్ల నాన్న వై. వెంకటేశ్వర్లు ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ఓఎస్‌డీగా పని చేస్తున్నారు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతోనే ఐఎఫ్ఎస్‌కు ప్రిపేర్ అయ్యాను. ఆయన గైడెన్స్ లేకుంటే రాసేదాన్ని కాదు. ఐఎఫ్ఎస్‌లో అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, ఫారెస్ట్రీ నా ఆప్షనల్స్. ఫారెస్ట్రీ సబ్జెక్ట్ సొంతంగా చదువుకున్నా. అగ్రికల్చర్ ఇంజనీరింగ్ మాత్రం వెంకటేశ్వర్లు అంకుల్ గైడ్ చేశారు. అది చాలా ఉపయోగపడింది. ఈ రోజు సక్సెస్‌కు దాన్నే ప్రధాన కారణంగా భావించవచ్చు. అదేవిధంగా మా మావయ్య డి. మంగపతిరావు యూఎస్‌లో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. అంతకుముందు ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్. తాను కూడా నన్ను ఎంతో ప్రోత్సాహించారు.

ఐఎఫ్ఎస్‌లో చేరతా...

ఐఎఫ్ఎస్‌లో చేరతాను. డిసెంబర్‌లో ఐఎఫ్ఎస్ శిక్షణ ప్రారంభమవుతుంది. ఈలోగా మరోసారి సివిల్స్ రాస్తాను. నా దృష్టిలో సివిల్స్, ఐఎఫ్ఎస్ ఒకటే. కేవలం సైన్స్ బ్యాగ్రౌండ్ ఉన్నవారు మాత్రమే ఐఎఫ్ఎస్ రాసేందుకు అర్హులు మినహా సర్వీస్ పరంగా ఎటువంటి తేడా ఉండదు. కాబట్టి ఐఎఫ్ఎస్‌లో చేరతాను. చిన్ననాటి నుంచి కూడా నాది అదే లక్ష్యం.

నిబద్ధతతో కష్టపడాలి...

సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు నిబద్ధతతో కృషి చేయాలి. ఏదో ఒక సర్వీస్‌ను సాధించాలని కాకుండా ఆసక్తితో ప్రిపరేషన్ సాగించాలి. దాన్ని ఆస్వాదించాలి. అదే సమయంలో సంబంధిత అంశాల్లో విషయావగాహన పెరుగుతుంది. మన వ్యక్తిత్వం మెరుగుపడుతుంది. వెంటనే కాకుండా విజయం సాధించే వరకు ఓపికతో ఉండాలి. స్నేహితులతో డిస్కషన్ చేస్తూ, తరచుగా టెస్ట్ సిరీస్‌లను రాస్తూ ఉంటే విషయ పరిజ్ఞానం మరింత పెరుగుతుంది. పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి ఈ అంశాలు చాలా దోహదం చేస్తాయి.

సన్నద్ధత ఇలా...

సివిల్స్, ఐఎఫ్ఎస్‌కు నెల మాత్రమే తేడా ఉంది. సివిల్స్ మెయిన్స్ నవంబర్‌లో, ఐఎఫ్ఎస్ మెయిన్స్ డిసెంబర్‌లో జరిగాయి. ఆ నెల రోజుల్లోనే ఐఎఫ్ఎస్‌కు ప్రిపేరయ్యాను. ప్రిపరేషన్‌లో ఎన్‌సీఈఆర్‌టీ బుక్స్, ఆయా సబ్జెక్ట్‌లకు ఉండే స్టాండర్డ్ పుస్తకాలను చదివాను. ఎక్కువ టెస్ట్ సిరీస్‌లు రాశాను. అంతేకాకుండా ఇన్‌స్టిట్యూట్‌లో కూడా మాక్ టెస్ట్‌లు నిర్వహించేవారు. పరీక్ష తరవాత వాటిని విశ్లేషించారు. తద్వారా మరింత మెరుగ్గా ప్రిపేర్ అవ్వడానికి అవకాశం లభించింది. అంతేకాకుండా తోటి విద్యార్థులతో ఆయా అంశాలపై చర్చించేదాన్ని. ఇవన్నీ డిస్క్రిప్టివ్‌గా ఉండే మెయిన్స్‌లో సమాధానాలను చక్కగా ప్రెజెంట్ చేయడానికి ఉపయోగపడ్డాయి.

ఇంటర్వ్యూ..


డాక్టర్ మనోజ్ సోనీ బోర్డు ఇంటర్వ్యూ చేసింది. దాదాపు 25 - 30 నిమిషాల పాటు ఇంటర్వ్యూ సాగింది. ఎక్కువగా సొంత జిల్లా అయిన ఖమ్మంకు సంబంధించిన ప్రశ్నలను అడిగారు.

చదువు

మా స్వస్థలం ఖమ్మం. నాన్న వెంకటేశ్వర్లు, అమ్మ శేష కుమారి. నాన్న వ్యాపారం చేస్తారు. ఒక తమ్ముడు మనోజ్. తాను డెంటిస్ట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు. మా ఇంట్లో ఎవరూ ప్రభుత్వ సర్వీసుల్లో లేరు. దాంతో చిన్ననాటి నుంచి సివిల్స్ / ఐఎఫ్ఎస్ రెంటిలో ఏదో ఒకటి సాధించాలనే తపన ఉండేది.

☆ ఖమ్మంలోని వీవీసీ పబ్లిక్ స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్‌తో 1 నుంచి 10వ తరగతి చదివాను. 10వ తరగతిలో 87 శాతం మార్కులు వచ్చాయి. విజయవాడ శ్రీచైతన్య కాలేజ్ నుంచి 97 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ పూర్తి చేశాను. ఎంసెట్‌లో 220వ ర్యాంక్ వచ్చింది. దాంతో జేఎన్‌టీయూలో ఇంజనీరింగ్‌లో చేరాను. 2014లో ఈసీఈ బ్రాంచ్‌తో బీటెక్ పూర్తి చేశాను.

ఉద్యోగంతోపాటు చేస్తున్న సామాజిక సేవ తనకు లక్ష్యాన్ని నిర్దేశించింది. చేరుకోవాల్సిన గమ్యం వేరే ఉందనే విషయం బోధపడింది. అది చేరుకోవడానికి ఎనిమిదేళ్లు పట్టింది. అయినా ఓపికతో ఉన్నాడు. చివరికి లక్ష్యాన్ని సాధించాడు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) మంగళవారం విడుదల చేసిన గ్రూప్ - 1 ఫలితాల్లో 489.5 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడు ప్రకాశం జిల్లాకు చెందిన ఆకుల వెంకట రమణ. ఈ విజయ ప్రస్థానం అతని మాటల్లోనే..



అధ్యయనంతోనే అన్ని మార్కులు సాధించా...

టాప్ మార్కులు రావడం ఆనందంగా ఉంది. చాలాకాలం నుంచి ప్రయత్నిస్తున్నాను. సర్వీస్ వస్తుందా రాదా అనే సందేహంలో ఉన్నాను. వేరే రంగానికి మారితే ఎలా ఉంటుందనే ఆలోచన కూడా చేస్తున్నా. అదే సమయంలో ఈ ఫలితం రావడం హ్యాపీగా ఉంది. మొదట్లో సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యేవాన్ని. ఇంటర్ వరకు తెలుగు మీడియం. అయినప్పటికీ గ్రూప్స్, సివిల్స్ పరీక్షలను ఇంగ్లీష్‌లోనే రాశాను. 2010, 2012, 2014, 2015లో మొత్తం నాలుగుసార్లు సివిల్స్ ప్రయత్నించాను. అదే క్రమంలో 2011లో గ్రూప్-1 మొదటిసారి రాశాను. దానికి సంబంధించి 2013లో ఇంటర్వ్యూ కాల్ వచ్చింది. కానీ అది రద్దయింది.

డిప్యూటీ కలెక్టర్ రావచ్చు...

నాకు వచ్చిన మార్కులను బట్టి డిప్యూటీ కలెక్టర్ పోస్ట్ రావచ్చు అనుకుంటున్నాను. ఓపెన్ కేటగిరీలో పురుషులకు ఒక డిప్యూట్ కలెక్టర్ పోస్ట్ ఉంది. నా మొదటి ఆప్షన్ కూడా అదే కాబట్టి కచ్చితంగా డిప్యూటీ కలెక్టర్ వస్తుందనుకుంటున్నాను. 2011 రీ నోటిఫికేషన్ కాకుండా ఏపీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్-1 పరీక్షకు సంబంధించి కూడా ఇంటర్వ్యూ కాల్ వచ్చింది. వచ్చే నెలలో ఈ ఇంటర్వ్యూ ఉంటుంది.

తేడా ఇదే...

2011లో గ్రూప్-1 రాసినప్పుడు అంతగా అవగాహన లేదు. ఇంజనీరింగ్ నేపథ్యం, గ్రామీణ ప్రాంతం కావడంతో అంతా కొత్తగా ఉండేది. అప్పట్లో కేవలం ఉద్యోగం వస్తే చాలు అనే భావన ఉండేది. దానికి సంబంధించి ఎటువంటి పరిజ్ఞానం ఉండేది కాదు. 2016లో మళ్లీ పరీక్ష రాసేనాటికి సబ్జెక్ట్‌తోపాటు వివిధ అంశాలపై విస్తృత అవగాహన వచ్చింది. దాంతో ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాశాను.

వ్యవసాయ కుటుంబం..

మాది వ్యవసాయ కుటుంబం. నాన్న శ్రీరాములు, అమ్మ లక్ష్మీ నర్సమ్మ. ఆర్థిక స్తోమత అంతగా లేకున్నా నాన్న చదువుకోవాలని బాగా ప్రోత్సహించేవారు. మేము నలుగురు అన్నదమ్ములం. నేను మూడోవాన్ని. ఇద్దరు అన్నయ్యలు వెంకట నరసింహారావు, పూర్ణచంద్రరావు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. తమ్ముడు శ్రీకాంత్ హైదరాబాద్‌లో ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. పెద్దన్నయ్య నరసింహారావు మొదట్లో లెక్చరర్‌గా పని చేశాడు. ఆయన ఇచ్చిన ప్రోత్సాహంతోనే ఇంజనీరింగ్‌లో చేరాను. ప్రస్తుత విజయంలో కూడా కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉంది. 2010 నుంచి చూస్తే ఈ ఫలితం రావడానికి ఎనిమిదేళ్లు పట్టింది. ఇన్నేళ్లలో అమ్మ, నాన్న, అన్నయ్యలు కానీ ఎవరూ కూడా దీని కోసం ఎదురు చూస్తున్నందుకు ప్రశ్నించలేదు. పైగా నన్ను ప్రోత్సహించారు.

మారిన లక్ష్యం

ఇంజనీరింగ్ చేస్తున్నప్పుడు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో 2005లో హైదరాబాద్‌లో సర్క్యూట్ డిజైన్ ఇంజనీర్‌గా ఉద్యోగం వచ్చింది. జాబ్ చేస్తున్న సమయంలోనే సామాజిక సేవ చేసేవాన్ని. సాంఘిక సంక్షేమ హాస్టల్స్, స్కూల్స్‌లో ట్యూషన్ చెప్పడం, రామకృష్ణ మఠంలో బోధించడం, బాల కార్మిక వ్యవస్థ, వ్యవసాయంపై సెంటర్ ఫర్ సస్టయినబుల్ అగ్రికల్చర్ అనే ఎన్‌జీవోతో కలిసి పని చేశాను. అవన్నీ నాలో ఒకరకమైన చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపాయి. ఆ క్రమంలో మనం చేయాల్సిన జాబ్ వేరే అనే విషయం స్పష్టమైంది. ప్రైవేట్ జాబ్ కంటే ప్రభుత్వ ఉద్యోగంతోనే సామాజిక సేవ మరింత మెరుగ్గా చేయవచ్చు అనే ఉద్దేశంతో చేస్తున్న 2009లో ఉద్యోగానికి రాజీనామా చేసి సివిల్స్ ప్రిపరేషన్ ప్రారంభించాను.

విద్యాభ్యాసం

మా స్వస్థలం ప్రకాశం జిల్లా మార్కాపురం. 1 నుంచి 5వ తరగతి వరకు స్థానిక మున్సిపల్ స్కూల్లో, 6 నుంచి 10వ తరగతి వరకు జెడ్పీ పాఠశాలలో చదివాను. 10వ తరగతిలో 60 శాతం మార్కులు వచ్చాయి. 83 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ పూర్తి చేశాను. ఎంసెట్‌లో 1000వ ర్యాంక్ రావడంతో ఇంజనీరింగ్‌లో ఫ్రీ సీటు వచ్చింది. విజయవాడలోని కెఎల్ యూనివర్సిటీ నుంచి 2005లో ఈసీఈ బ్రాంచ్‌తో బీటెక్ పూర్తి చేశాను. 2013 నుంచి 16 వరకు లా చదివాను.

విస్తృత అధ్యయనం...

గ్రూప్స్ కోసం ఎక్కడా కోచింగ్ తీసుకోలేదు. 2011 గ్రూప్-1కు ఎటువంటి ప్రిపరేషన్ లేకుండా హాజరయ్యాను. అయినా మంచి ర్యాంక్‌తో ఇంటర్వ్యూ కాల్ వచ్చింది. ఆ నోటిఫికేషన్ రద్దయింది. అయినప్పటికీ ఆ సమయంలో విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి ఇండియన్ ఎకానమీ, ఇండియన్ పాలిటీ క్లాసులు చెప్పేవాన్ని. దినపత్రికలు, సబ్జెక్ట్ బాగా చదివేవాన్ని. వివిధ ప్రభుత్వ నివేదికలను బాగా అధ్యయనం చేసేవాన్ని. అవసరమైన విషయాన్ని ఇంటర్నెట్ సహాయంతో తెలుసుకునేవాన్ని. పరీక్షల కోణంలో కాకుండా ఆసక్తితో చదివడం అలవాటు చేసుకున్నాను. ఆన్‌లైన్ మెటీరియల్, రాజ్యసభ టీవీలో చర్చలను ఫాలో అయ్యేవాన్ని. ఆయా అంశాలపై హైదరాబాద్‌లో సెమినార్లు ఉంటే హాజరయ్యేవాన్ని. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, జాగ్రఫీ సివిల్స్‌లో నా ఆప్షనల్స్. గ్రూప్స్ ప్రిపరేషన్‌లో చాలావరకు వీటి ద్వారా పూర్తయింది. అదే విధంగా పరిపాలన సంస్కరణల కమిషన్ సిఫార్సులు, రాజ్యాంగ సవరణలను సమగ్రంగా అధ్యయనం చేశాను. ఫౌండేషన్ కోసం ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను చదివాను. ఏస్ ఇంజనీరింగ్ అకాడమీ కోసం ఎన్విరాన్‌మెంట్ బుక్ రాశాను, ఎకానమీ మెటీరియల్ రూపొందించాను. ఇవన్నీ నా విషయ పరిజ్ఞానాన్ని పెంచాయి. దాంతో 2016 గ్రూప్స్ మెయిన్స్‌లో విజయం సులువైంది.

☆ **పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులకు ప్రధానంగా ఓపిక ఉండాలి. ప్రిపరేషన్‌ను నిరంతరం కొనసాగించాలి. నిరుత్సాహం చెందకుండా మంచి ఫలితం వస్తుందన్న నమ్మకంతో ఉండాలి.**

ఇంటర్వ్యూ స్వభావం మారింది...

2013తో పోల్చితే ప్రస్తుతం ఇంటర్వ్యూ విధానం మారింది. అప్పట్లో దాదాపు 40 నిమిషాలపాటు ఇంటర్వ్యూ జరిగింది. బోర్డులో 11 మంది సభ్యులు ఉన్నారు. అప్పుడు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, విద్యా వ్యవస్థ మీద ఎక్కువ ప్రశ్నలు అడిగారు. ప్రస్తుత బోర్డులో నలుగురు మాత్రమే సభ్యులు. దాదాపు 30 నిమిషాలపాటు విశ్లేషణాత్మకంగా ఇంటర్వ్యూ జరిగింది. ఇందులో మా స్వస్థలం మార్కాపురంకు సంబంధించి ఎక్కువ ప్రశ్నలు అడిగారు. మార్కాపురం వెనుకబడి పోవడానికి కారణాలు, వెలుగొండ ప్రాజెక్ట్ ఎందుకు పూర్తి కాలేదు, నల్లమల ప్రాంతంలో ఉండే నక్సల్ సమస్య, చదువుకున్నవారు అటువైపు వెళ్లడానికి కారణాలు, ఆర్‌డీవోగా ఎంపికైతే విద్యావ్యవస్థను ఏవిధంగా అభివృద్ధి చేస్తావు, నీవు లంచం తీసుకోవు అనే నమ్మకం ఏమిటి వంటి ప్రశ్నలను అడిగారు. అంతకుముందు కోచింగ్ క్లాసులు, టీచింగ్ చేసిన అనుభవం ఉండటంతో ఇంటర్వ్యూలో సమాధానాలను బాగా చెప్పగలిగాను.

జాబ్ కార్నర్

డీఎల్‌డబ్ల్యులో సమ్మర్ ఇంటర్న్‌షిప్

సీట్లు 4350

వారణాసిలోని డీజిల్ లోకోమోటివ్ వర్క్స్ (డీఎల్‌డబ్ల్యు)- టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్ (టీటీసీ) - ఇంజనీరింగ్ డిగ్రీ/ డిప్లొమా అభ్యర్థుల కోసం ఒకేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోంది.

- ఇంటర్న్‌షిప్ వ్యవధి: వర్క్‌షాప్‌లో 6 వారాల ట్రైనింగ్ ఉంటుంది. దీనిని 8 వారాలకు పెంచే అవకాశం ఉంది.
- నెలలవారీ ఖాళీలు: ఏప్రిల్‌లో 150, మేలో 1000, జూన్‌లో 1500, జూలైలో 1500, ఆగస్టులో 200 ఖాళీలు ఉన్నాయి.
- విభాగాలవారీ సీట్లు: మెకానికల్ 2390, మెకానికల్ (ప్రొడక్షన్ 625, ఆటోమొబైల్ 100), ఆటోమొబైల్ 25, ఎలక్ట్రికల్ 600, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ 150, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 125, ఎలక్ట్రానిక్స్ 100, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్ 20, ఎలక్ట్రానిక్స్ & టెలి కమ్యూనికేషన్ 10, కంప్యూటర్ సైన్స్ 40, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 15, సివిల్ 150
- అర్హత: టెక్నికల్ / ఇంజనీరింగ్ విభాగాల్లో అండర్ గ్రాడ్యుయేట్ (డిగ్రీ/ డిప్లొమా) కోర్సులు చదువుతున్న అభ్యర్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు. కోర్సుకు సంబంధించి ఆఖరు సంవత్సరం పరీక్ష ఉత్తీర్ణులైనవారు, ఆయా విశ్వవిద్యాలయాలు / సంస్థల నుంచి బయటికి వచ్చినవారు దరఖాస్తుకు అనర్హులు.
- వర్క్‌షాప్‌లో 80 శాతం అటెండెన్స్‌తో ట్రైనింగ్ పూర్తిచేసుకొని ప్రాజెక్ట్ రిపోర్టు సబ్మిట్ చేసిన అభ్యర్థులకు టీటీసీ / డీఎల్‌డబ్ల్యు సర్టిఫికెట్ ఇస్తారు. ట్రైనింగ్ సమయంలో ఎటువంటి స్టయిపెండ్/ వేతనం చెల్లించరు. ట్రైనింగ్‌లో చేరేందుకు దరఖాస్తు ఫీజు చెల్లించనవసరం లేదు. సేఫ్టీ షూస్, హెల్మెట్స్, పీపీఈ లేకుండా వర్క్‌షాప్‌లోకి అనుమతించరు. అభ్యర్థులు భోజన, వసతి సౌకర్యాలను సొంత ఖర్చులతోనే ఏర్పాటు చేసుకోవాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఫిబ్రవరి 26
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 5
- దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: మార్చి 15
- చిరునామా: Principal, Technical Training Centre, Diesel Locomotive Works, Varanasi - 221004
- వెబ్‌సైట్: www.dlw.indianrailways.gov.in

రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

ఖాళీలు 195

కపుర్తలా లోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సీఎఫ్)- అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 55, వెల్డర్ 50, మెషినిస్ట్ 17, పెయింటర్ 9, కార్పెంటర్ 16, మెకానిక్ (మోటార్ వెహికిల్) 6, ఎలక్ట్రీషియన్ 28, ఎలక్ట్రానిక్ మెకానిక్ 4, ఏసి & ఫ్రిజ్ మెకానిక్ 10
- అర్హత: కనీసం 50 శాతం మార్కులతో పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఎన్‌సీవీటీ వారి నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ పొంది ఉండాలి.
- వయసు: ఫిబ్రవరి 17 నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
- దరఖాస్తు ఫీజు: రూ.100
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 19
- వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

ఐసీఎంఏఎంలో సైంటిస్టులు

ఖాళీలు 62

మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ఆధ్వర్యంలోని ఇంటిగ్రేటెడ్ కోస్టల్ అండ్ మెరైన్ ఏరియా మేనేజ్‌మెంట్ (ఐసీఎంఏఎం) - తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: ప్రాజెక్ట్ సైంటిస్ట్ (డి కేటగిరీ 1, సీ కేటగిరీ 17, బీ కేటగిరీ 33), టెక్నికల్ అసిస్టెంట్ 3, ఫీల్డ్ అసిస్టెంట్ 8
- విభాగాలు: కోస్టల్ ఓషనోగ్రఫీ/ మెరైన్ బయాలజీ/ ఫిజికల్ ఓషనోగ్రఫీ/ కోస్టల్ జియో మార్ఫాలజీ/ హజార్డ్ మోడలింగ్/ మెరైన్ కెమిస్ట్రీ/ కంప్యూటర్ సైన్స్/కోస్టల్ హైడ్రో డైనమిక్స్/ ఫిషరీస్/ మెరైన్ బయాలజీ/ ఫిజికల్ ఓషనోగ్రఫీ/ కోస్టల్ హైడ్రో డైనమిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్
- అర్హత: సైంటిస్ట్ పోస్టులకు సంబంధిత విభాగంలో పీజీ / బీఈ (సివిల్/ జియోమాటిక్స్ / ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ / ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్) పూర్తిచేసి ఉండాలి. నిబంధనల మేరకు రీసెర్చ్ అనుభవం ఉండాలి. పిహెచ్‌డి అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది. టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులకు బిఎస్సీ (కెమిస్ట్రీ) / డిప్లొమా (ఎలక్ట్రికల్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి. ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులకు పదోతరగతి అర్హత చాలు.
- వయసు: పోస్టును అనుసరించి 28 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: మార్చి 14
- హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: మార్చి 21
- వెబ్‌సైట్: www.icmam.gov.in/rect1.htm

కౌన్సెలింగ్

మంచి ఉద్యోగం కోసం ఏ స్పెషలైజేషన్..?

ఎంబీఏ పీజీడీఎం

ప్ర: నేను ప్రస్తుతం ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. మంచి ఉద్యోగం రావాలంటే ఏ స్పెషలైజేషన్ ఎంచుకోవాలో తెలపండి.

- వి. భరత్, హైదరాబాద్

జ: స్పెషలైజేషన్‌కు సంబంధించి కోర్సులో ఉన్న ఆప్షన్స్ ప్రకారం మీకు దేనిలో ఆసక్తి ఉందో చూసుకోండి. ఆప్షన్ ఎంపికలో ఒకరు చెప్పే దాని కంటే మీకు మీరుగా నిర్ణయించుకోవడం ఉపయుక్తంగా ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్ అవసరాల ప్రకారం మీ కెరీర్‌కు ఉపకరించే విధంగా ఎంపిక ఉండాలి. భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి పథంలో దూసుకువెళుతోంది. కాబట్టి మార్కెటింగ్ విభాగంలో మంచి అవకాశాలు లభిస్తాయని చెప్పవచ్చు. బాగా కష్టపడే మనస్తత్వం ఉన్న ఔత్సాహికులకు ఈ రంగంలో చాలా అవకాశాలు ఉన్నాయి. ఫైనాన్స్ విభాగాన్ని ఎంచుకోవడం కూడా మంచిదే. ఆర్థికంగా ఎదగడానికి ఈ విభాగంలోని అవకాశాలు ఉపకరిస్తాయి. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో కొంతమేర అవకాశాలు తక్కువనే చెప్పాలి. ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో కూడా మంచి అవకాశాలే ఉన్నాయి. సంస్థ అవసరాలను అనుసరించి తగిన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ విభాగం మంచి అవగాహన కల్పిస్తుంది.

- డాక్టర్ ఎం. భాస్కరరావు

శ్రీ శక్తి



"సోషల్ మీడియా ద్వారా బాల్య మిత్రులం కలిశాం. నలుగురికీ ఉపయోగపడే పనేదైనా చేద్దాం అనుకున్నాం. సోషల్ మీడియాను వేదికగా చేసుకున్నాం. 'ప్యూర్' అనే సంస్థను స్థాపించి పిల్లలు చదువుకోవడానికి ఉన్న ఆటంకాలను తొలగిస్తున్నాం. చదువుకోసమే కాకుండా అమ్మాయిల శానిటరీ హైజీన్ గురించి కూడా పని చేస్తున్నాం. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, అమెరికాలో కూడా మా సంస్థ ద్వారా ఈ పనులు చేస్తున్నాం" అంటున్నారు సోషల్ ఎంట్రప్రెన్యూర్ శైల తాళ్లూరి. 'ప్యూర్' ఫౌండర్, డైరెక్టర్ అయిన ఆమె అమెరికాలోని ఫ్లోరిడాలో ఉంటున్నప్పటికీ ఇక్కడ సేవాకార్యక్రమాలు చేస్తున్నారు. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే...

ప్యూర్లీ విద్యార్థుల సేవ!

'ప్యూర్'(పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్) ఏర్పాటు విచిత్రంగా జరిగింది. నాలుగైదేళ్ల క్రితం నుంచి వాట్సాప్‌లో స్కూల్, కాలేజి గ్రూపులు ఏర్పాటుచేసుకునే ట్రెండ్ బాగా మొదలైంది కదా. అలా మా చిన్ననాటి స్నేహితులంతా కలిసి 2015లో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నాం. ఇప్పుడు 'ప్యూర్'కి చైర్మన్‌గా ఉన్న విజయరామిరెడ్డి మా ముందు ఒక ప్రపోజల్ పెట్టాడు. 'మనమందరం బాగానే స్థిరపడ్డాం. కానీ మన స్నేహితుల్లో కొందరు సెటిలవ్వలేదు. ఓ ఆర్గనైజేషన్‌లా ఏర్పాటై వాళ్లకు ఏదైనా సాయం చేస్తే బాగుంటుందేమో' అన్నాడు. ఆ ప్రతిపాదనకు 'నో' చెప్పిన వాళ్లలో నేనే మొదటి దాన్ని. ఎందుకంటే మేమంతా అటుఇటుగా ఒకే ఏజ్ గ్రూప్‌లో ఉన్నాం. అందరికీ ఓపిక ఉంది. ఫ్రీగా డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. వాళ్ల అవసరాలను గుర్తించి నైపుణ్యాలను పెంచే సాయం కావాలంటే చేద్దాం, 'అవకాశాలు కల్పిద్దాం' అన్నాను. దానికి అందరూ ఓకే అన్నారు.

నాకు దైవభక్తి ఎక్కువ. తిరుపతికి మెట్లుఎక్కి వచ్చి, డబ్బులిచ్చి మొక్కు తీర్చుకుంటా అనుకున్నాను. కానీ కర్నూలు వరదలు నాలో మార్పు తెచ్చాయి. అన్నీ ఉన్న దేవుడికి నేను ఇచ్చే డబ్బులతో అవసరం ఉందా! ఆ వరదల ప్రభావం మహబూబ్‌నగర్ మీద కూడా పడింది. రెండు లక్షల రూపాయల విలువ చేసే వస్తువులను హైదరాబాద్‌లో ప్యాక్ చేయించి పంపించాను.

పొగరుగా మాట్లాడా అనిపించింది

గ్రూప్ ఏర్పాటు చేసుకున్న ఏడాది తరువాత ఒక రోజు రాత్రి పది గంటల ప్రాంతంలో మా అమ్మ నుంచి నాకో మెసేజ్ వచ్చింది. దాని సారాంశం - 'ఒక స్కూల్‌లో 210 మంది పిల్లలున్నారు. వాళ్లకి నోట్‌బుక్స్ ఇస్తావా' అని. మా స్నేహితుల వాట్సాప్ గ్రూప్‌లో అమ్మ పంపిన మెసేజ్ పెట్టాను. సాయం చేసేందుకు ఐదుగురు ముందుకు వచ్చారు. అంతలోనే అమ్మ నుంచి ఇంకో మెసేజ్. - 'వాళ్లకి స్టీల్ ప్లేట్స్ కూడా కావాలట' అని.

నేను పెరిగిందంతా హైదరాబాద్‌లోనే. నాన్న బ్యాంకులో పనిచేసేవారు. అందుకని ఏ ఊళ్లో ఐదేళ్లకి మించి ఉండేవాళ్లం కాదు. అలా నెల్లూరులోని విశ్వభారతి స్కూల్లో నాలుగో తరగతి నుంచి ఏడో తరగతి వరకు చదివాను. ఆ స్కూల్ స్నేహితులతో కలిసే 'ప్యూర్' ప్రారంభించాను. ఏడో తరగతి తరువాత హైదరాబాద్‌కి వచ్చేశాం. నాన్న ఢిల్లీ, కడప తిరిగినా మేము హైదరాబాద్‌లోనే ఉండిపోయాం. ఈవ్ టీజింగ్‌ను తొమ్మిదో తరగతి నుంచే ఎదుర్కోవాల్సి వచ్చింది. నన్ను ట్యూషన్‌కి తీసుకెళ్లేందుకు అమ్మ బొడ్లో కత్తి పెట్టుకుని వచ్చేవారు. నా చదువు డిస్టర్బ్ కావడానికి అది కూడా ఒక కారణం. డిగ్రీ పూర్తవ్వగానే పెళ్లి చేశారు. 1998లో యుఎస్‌కి వచ్చేశాను. అప్పటి నుంచి ఇక్కడ పనిచేస్తున్నా. సొంతంగా రెండు స్టార్టప్ కంపెనీలున్నాయి. నాకు ఇద్దరు పిల్లలు. మా ఆయన కూడా ఐటి మేనేజర్. వాళ్లది వరంగల్ జిల్లా ఖాజీపేట్.



అప్పుడు నేనే మూడ్‌లో ఉన్నానో తెలియదు. 'ఎన్ని అడుగుతారు. ఏదో ఒకటి అడగమను' అనేసి నిద్రపోయా. నా మాటలను వాళ్లకు చెప్పారు అమ్మ. ఆ స్కూల్ వాళ్లు ఎనిమిదో తరగతి పిల్లల్ని "మనకు ఏదో ఒకటి మాత్రమే సాయం చేయగలరట. పుస్తకాలా? ప్లేట్లా? ఏవి అడుగుదాం" అని అడిగారట. దానికి పిల్లలు 'ప్లేట్లు ఉన్నవి వాడుకుందాం. పుస్తకాలు ఇవ్వమ'నండి అన్నారట. నేను పొద్దున్నే లేచి అమ్మకి ఫోన్ చేసి రాత్రి ఏదో చిరాకులో అలా మాట్లాడానని చెప్పబోతుంటే... అమ్మ 'ఆ 210 మంది పిల్లలు స్కూల్‌కి వచ్చి చదువుకుంటున్న మొదటి తరం గిరిజన విద్యార్థులు. ఆ పిల్లలు మధ్యాహ్నం స్కూల్లో తిన్నదే భోజనం. అంతమంది పిల్లలకు 40 ప్లేట్స్ మాత్రమే ఉన్నాయి. ఆకలి తట్టుకోలేక ఒకరిద్దరు పిల్లలు కలిసి ఒకేసారి, ఒకటే ప్లేట్లో తింటున్నారట' అని చెప్పారు. అది విన్నాక ఆ ముందు రోజు ఎంత పొగరుగా మాట్లాడానో అర్థమైంది. తరువాత వాట్సాప్ గ్రూపులో అదే విషయం పెట్టాను. వాళ్లడిగిన పుస్తకాలు, ప్లేట్స్ ఇవ్వడమే కాకుండా ఆ స్కూల్‌కి పెయింట్స్ వేయించాం. బెంచీలు, ఎలక్ట్రిసిటీ ఏర్పాటుచేయించాం. ఈ మధ్య డిజిటల్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేసి రూమ్స్ కట్టించి, గ్రిల్స్ పెట్టించాం. ఇంతకీ ఆ స్కూల్ పేరు, అదెక్కడ ఉందో చెప్పనే లేదు కదూ! ఖమ్మం జిల్లా కామేపల్లి మండలంలో బాసిత్‌గనర్ స్కూల్. కొన్నాళ్లకు ఆ స్కూల్ సమీపాన ఉన్న రింగిరెడ్డిపాలెం స్కూల్ నుంచి రిక్వెస్ట్ వచ్చింది. అప్పుడు నేను మిత్రులను "సంస్థ ఏర్పాటుచేద్దాం అన్నారు కదా. ఇప్పుడు మొదలుపెడదామ"ని అడిగాను. ఆరుగురు ముందుకొచ్చారు. మేము ఓ వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసుకున్నాం.

ప్యూర్‌తో అక్కడా... ఇక్కడా...

ఆలోచన అయితే వచ్చింది కానీ ఎలా ఏర్పాటుచేయాలో తెలియలేదు. నేను యుఎస్ సిటిజన్ కావడం వల్ల అధికారికంగా ఇండియాలో ఏమీ చేయలేను. చెప్తే నాటకీయంగా అనిపించొచ్చు కానీ.. రాత్రింబవళ్లు ఎలా ఏర్పాటుచేయాలని నెట్‌లో జల్లెడ పట్టాను. దాని గురించి చర్చల మీద చర్చలు చేసేవాళ్లం. ఆ చర్చల్లో కొందరు సమయం కేటాయించలేమని విరమించుకున్నారు. మిగిలిన వాళ్లం మొదలుపెట్టాం. వాళ్లంతా భారతీయ పౌరసత్వం ఉన్న వాళ్లే. అక్కడ ఉంటున్న వాళ్లే. కేవలం రవాణా ఖర్చులు మాత్రమే తీసుకుని పనిచేయాలని నిర్ణయించుకున్నాం. 'ద్రోణ' అనే పేరు అనుకున్నారు. ఎందుకో ఆ పేరుతో అంతగా కనెక్ట్ అవ్వలేకపోయాను. ట్రైబల్ పిల్లలకోసం చేస్తున్న పనికి ఆ పేరు బాగోదు అనిపించింది. అంతర్జాతీయంగా కూడా కనెక్ట్ అయ్యేలా ఉండాలనిపించింది. అప్పుడు పుట్టిందే 'ప్యూర్ - పీపుల్ ఫర్ రూరల్ అండ్ అర్బన్ ఎడ్యుకేషన్. సంస్థ అయితే ఏర్పాటు చేశాం. కానీ అందరికీ ఎవరి ఉద్యోగాలు వాళ్లకి ఉన్నాయి. అందుకని నిర్వహణ బాధ్యతలు చూడమని మా అమ్మని అడిగాం. మేం నెల్లూరులో ఉన్నప్పుడు 'విశ్వభారతి'లో టీచర్‌గా పనిచేసింది అమ్మ. వాట్సాప్ గ్రూప్ ఏర్పడింది కూడా అక్కడి బాల్య స్నేహితులతోనే. అందుకని ఆవిడని అందరం కలసి 'రెండేళ్లు ప్యూర్ సంస్థకి పనిచేయమ'ని అడిగాం. అలా ఆమెను మేనేజింగ్ డైరెక్టర్‌గా పెట్టాం.

యుఎస్‌లో నలుగురు డైరెక్టర్లతో జూన్‌లో రిజిస్టర్ చేశాం. మేము పెట్టుకున్న మొదటి నియమం ఎవరినీ నేరుగా ఫండ్స్ అడగకూడదు. చేయాలనుకుంటున్నది మంచి పని. ఎంతోమందికి సాయం చేయాలని ఉంటుంది. కానీ ఎలా? ఎక్కడ? చేయాలో తెలియక ఆగిపోయి ఉండొచ్చు. వాళ్లందరినీ కలిపేందుకు సోషల్ మీడియాను ఉపయోగించాలనుకున్నా. అవసరం గురించిన వివరాలతో ఫోటోలు పోస్ట్ చేస్తున్నా. దానికి ఎవరు కనెక్ట్ అయితే వాళ్లు ముందుకొచ్చి సాయం చేస్తారనే కాన్సెప్ట్. నా ఫేస్‌బుక్ నెట్‌వర్క్ పెంచుకున్నా. ప్యూర్‌కి నిధులు నా ఫేస్‌బుక్ వాల్ మీద నుంచే 95 శాతం వరకు సేకరిస్తున్నా.

మా వంతు ప్రయత్నం

డబ్బులు రావడం ఆలస్యం అదే వారంలో పని మొదలవుతుంది. అందుకే రెండేళ్లలో పాతికవేల మంది పిల్లల్ని, 150 స్కూల్స్‌ని చేరుకోగలిగాం. ప్యూర్ సక్సెస్‌లో నాకెంత క్రెడిట్ ఉందో... అమ్మ సంధ్యా గోళ్లమూడిది కూడా అంతే ఉంది. మొదట్లో తెలంగాణలోనే ఎక్కువ ఫోకస్ పెట్టాం. ఇప్పుడు ఆంధ్రాలో కూడా చేస్తున్నాం. మా లక్ష్యం ఒకటే... పిల్లలు స్కూల్‌కెళ్లి చదువుకునేందుకు ఎదురయ్యే అడ్డంకులను తొలగించడమే. అదెలాగో ఒక ఉదాహరణ చెప్తా - మహబూబ్‌నగర్ జిల్లా తాడిపర్తి గ్రామంలోని స్కూల్‌లో 40 మంది పిల్లలు పక్క ఊళ్ల నుంచి రోజుకి ఐదు కిలోమీటర్లు నడిచి వస్తారు. వాళ్లకి సైకిళ్లు ఇప్పించాం. అలానే మొగిలిచర్లలో కూడా సైకిళ్లు ఇప్పించాం. ఆ సైకిళ్లను పదో తరగతి పూర్తయ్యాక స్కూల్‌లోనే ఉంచితే తరువాత వచ్చే పిల్లలకు ఉపయోగపడతాయని అనుకున్నారట వాళ్లంతా. ఆ నిర్ణయం ఎంత గొప్పదో కదా! సర్కిల్ ఆఫ్ గివింగ్. అలాగే కాలేజీలో చదువుకోవాలనుకునే అనాథ పిల్లలకి, ఒంటరి తల్లుల పిల్లలకి నెలవారీ ఖర్చులు ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పుడు 71 మంది పిల్లలు 'ప్యూర్ స్పాన్సర్‌షిప్‌లో ఉన్నారు. వాళ్లలో ఒక అబ్బాయి ఎంబిబిఎస్ చదువుతున్నాడు. ఇద్దరు ఇంజనీరింగ్, మిగతా వాళ్లు డిగ్రీ చదువుతున్నారు. ఐదుగురు దివ్యాంగులకి ఇంపోర్టెడ్ బయో ప్రొస్తటిక్ లింబ్స్ పెట్టించాం.

అవగాహన ముఖ్యం

పిల్లల చదువుతో పాటు అమ్మాయిల మెనుస్ట్రువల్ హైజీన్ కోసం 'ప్యూర్ ఫెమ్మె' కార్యక్రమాన్ని చేపట్టాం. మా సంస్థ మొదలుపెట్టిన రోజుల్లో "ప్రభుత్వ పాఠశాలల్లో ఆడపిల్లల సంఖ్య ఎక్కువగానే ఉంది కదా. ఎందుకని మన దేశంలో అమ్మాయిలు తగ్గిపోతున్నారు" అంటున్నారని అడిగాను. అప్పుడు నా మనసుపై చెరిగిపోని సమాధానం చెప్పారు. ఎంత పేదరికంలో ఉన్నా అబ్బాయిని ప్రైవేటు స్కూల్‌కి పంపిస్తారు. అదే అమ్మాయిల్ని అయితే ఉచిత విద్య కాబట్టి ప్రభుత్వ పాఠశాలలకి పంపిస్తారని చెప్పారు. వీళ్లకేం చేయగలం? అని ఆలోచించా. స్కూల్స్‌లో బాత్రూమ్‌లను ఏర్పాటు చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మెనుస్ట్రువల్ క్లాత్స్ అందిస్తున్నాం. కొన్ని హైస్కూల్స్‌లో ఆడపిల్లలు యుక్త వయసుకు వచ్చాక బడికి రావడం మానేస్తున్నారు. నెలకి మూడు నుంచి ఐదు రోజులు గైర్హాజరు అవుతున్నారు. ఇందుకు కారణాలనేకం... శానిటరీ ప్యాడ్స్, క్లాత్స్ అందుబాటులో లేకపోవడం. పోషకాహారం సరిగా అందక అధిక రక్తస్రావం కావడం వంటివి ఉన్నాయి. ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టి, వాట్సాప్‌లో మాట్లాడితే 20 మంది ఒక గ్రూపుగా ఏర్పడ్డాం. మేమంతా కలిసి మెనుస్ట్రుపిడియా బుక్స్ అందిస్తున్నాం. వెండింగ్ మెషిన్లు, నాప్‌కిన్స్ డిస్ట్రాయ్ చేసే ఇన్సినరేటర్లు ఏర్పాటుచేస్తున్నాం. చౌకగా శానిటరీ నాప్‌కిన్లు అందించడం... అవి కూడా ఎకో ఫ్రెండ్లీగా ఉండేలా చూడడం వంటివి 'ప్యూర్ ఫెమ్' ద్వారా చేస్తున్నాం. శానిటరీ హైజీన్ గురించి టీచర్లలో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపడుతున్నాం. పిల్లల కోసం ఇంటరాక్టివ్ వర్క్‌షాప్స్ ఏర్పాటుచేస్తున్నాం. ఫెమ్ అండ్ హైజీన్ తరపున 2020 లోపు రెండు తెలుగు రాష్ట్రాల్లో రెండున్నర లక్షల మంది అమ్మాయిలను చేరుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం."

• కిరణ్మయి

నగధగ



ఓణీలవేడుక వెలుగులు

ఆడపిల్లలను ముచ్చటగా అలంకరించి మురిసిపోయే వేడుక 'ఓణీల ఫంక్షన్'! మొదటిసారి వేసే ఓణీలు ఆడంబరంగా ఉండేలా చూసుకున్నట్టే, ఆభరణాల ఎంపిక, అలంకరణ కూడా అంతే ఘనంగా ఉండేలా చూసుకోవాలి. ఓణీల ఫంక్షన్‌లో సాంప్రదాయ నగలదే పెద్ద పీట అయినా, వాటికి కొంత ఆధునికత జోడించగలిగితే నేటితరం అమ్మాయిలకు ఆ వేడుక జీవితాంతం గుర్తుండిపోతుంది.

* **ఈ ఆభరణాలు తప్పనిసరి:** మెడలో పొడవాటి హారం, దానికంటే పొడవు తక్కువ ఉండే మరో హారం, వడ్డాణం, జూకాలు, గాజులు... వీలైతే జడ పూలు. ఇవీ... ఓణీల వేడుకలో వాడుకలో ఉన్న ఆభరణాలు. ఒక వేళ మెడలో రెండు హారాలకు బదులు ఒకే హారాన్ని ఎంచుకునేపనైతే, కాస్త భారీగా ఉండే మిడిల్ లెంగ్త్ హారాన్ని వేయవచ్చు. వెచ్చించే డబ్బును బట్టి ప్లెయిన్ గోల్డ్ లేదా వజ్రాల నగలను ఎంచుకోవచ్చు. అలాగే వేడుక





చేసే సమయాన్ని బట్టి కూడా నగల ఎంపికలో కొన్ని నియమాలు పాటించాలి. వేడుక ఉదయం అయితే పూర్తి బంగారంతో తయారైన నగలు బాగుంటాయి. అలాకాకుండా రాత్రి వేళ అయితే మెరిసే జాతి రాళ్లు, మరీ ముఖ్యంగా పోల్కి, కుందన్, మోజనైట్స్ లేదా వజ్రాల నగలైతే మిరుమిట్లు గొలుపుతూ ఆడపిల్లల అందాన్ని రెట్టింపు చేస్తాయి.

* **కాసుల పేరు, వరాల మాల:** ఓణీల వేడుకలో ఆడపిల్లలకు పోల్కి నెక్లెస్, కాసుల హారం కూడా వేసుకోవచ్చు. ఇవి సంప్రదాయ నగలు కాబట్టి కాసుల హారం పాత ఫ్యాషన్ అనుకోనవసరం లేదు. కాసుల హారం సుమారు 5 తులాల్లో తయారు చేయించుకోవచ్చు. వీటిలో తరుగు 12% వరకూ ఉంటుంది. కాసుల పేరు వద్దనుకునే వారికి, 'రాంపరి వరాల మాల' వేసుకోవచ్చు. ఇది ప్రస్తుత ట్రెండ్. మరీ భారీ నగలు ఎంచుకుంటే పిల్లలు పెద్దయ్యాక వేసుకోలేకపోవచ్చు. కాబట్టి 40 గ్రాముల మాలనే ఎంచుకోవటం మేలు. వీటిని తర్వాత అయినా మార్చుకోవచ్చు.
* **తక్కువ బరువులో:** మరీ భారీ ఆభరణాలు వద్దనుకుంటే, కాసుల పేరు 50 గ్రాముల్లో, నెక్లెస్ 40 గ్రాముల్లో, వడ్డాణం 100 గ్రాముల్లో ఎంచుకోవచ్చు. వడ్డాణం కొనలేకపోతే, బంగారు మెరుగు వేసిన వెండి నగలూ, గిల్టువీ దొరుకుతాయి. మాంగ్ టీకా (పాపడి బిళ్ల), చంపస్వరాలు, ముక్కు పుడక అలంకరించటం కూడా తాజా ఫ్యాషన్. ఇవి తక్కువ బరువులోనే దొరుకుతాయి. కాబట్టి తక్కువ బంగారంతో ఆడంబరంగా అలంకరించాలనుకుంటే వీటిని ఎంచుకోవాలి. వీటితో పాటు జడ బిళ్లలూ అలంకరించుకోవచ్చు.



మంజులా రావు,
మంజుల జ్యువెల్స్,
హైదరాబాద్.

హెయిర్ కేర్

స్టయిల్‌తో పాటు...

అమ్మాయిలు రకరకాల హెయిర్‌స్టైల్స్‌ను అనుసరిస్తూ ఉంటారు. కొత్త కొత్త హెయిర్‌స్టైల్స్ ట్రై చేస్తున్నప్పుడు తరచుగా చేసే కొన్ని పొరపాట్లు కురులను దెబ్బతీస్తాయి. వాటిని ఎలా నివారించవచ్చంటే...



- జుట్టు ఉంగరాలు తిరిగినట్టు కనిపించటానికి తడిగా ఉండగానే దువ్వి కొప్పు పెడతారు... జడ వేసుకుంటారు. ఇది దీర్ఘకాలంలో జుత్తుకు చెరుపు చేస్తుంది. జుత్తులో తేమ ఉంటే దువ్వేటప్పుడు చిక్కుపడి తెగిపోతుంది.
- జుత్తును బాగా వెనక్కి దువ్వటం చాలా మందికి అలవాటు. అలాచేస్తే జుత్తు పలచబడుతుంది. కొన్నాళ్లు వెనక్కి దువ్విన తరువాత గతంలోలా పాపిట తీస్తే జుత్తురాలుతుంది.
- నడినెత్తిన సెలబ్రిటీ స్టైల్‌లో ఉండే కొప్పు అందంగా ఉంటుంది నిజమే. కానీ కొప్పుపెట్టేందుకు జుట్టునంతా పైకి లాగికట్టటం వల్ల మాడు నొప్పి పుడుతుంది. కుదుళ్లు దెబ్బతిని జుట్టు పలచబడుతుంది.
- పోనీటెయిల్స్ కోసం తలముందు వెనుక భాగంలో జుత్తును బలంగా లాగి కడతారు. దీని ప్రభావం జుత్తు కుదుళ్ల మీద ఉంటుంది.
- జుత్తును కుదుళ్ల వరకూ పట్టి మాడు కనిపించేలా పాయలు పాయలుగా జడలు అల్లటం ఈ రోజుల్లో ఫ్యాషన్. ఇలా చేస్తే కాలక్రమేణా జుట్టు దెబ్బతిని రాలిపోతుంది.
- కాన్వెంట్‌కు వెళ్లే పిల్లలకు బిగుతుగా ఉండే జడలు వేస్తుంటారు. అలా జుత్తును పదే పదే పట్టిలాగటం వల్ల దెబ్బతింటుంది. కాస్త వదులుగానే జడలు వేయడం మంచిది.

ఔరా!

దారాసింగ్ థాలీ!



సాధారణంగా హోటల్‌కెళ్లి ప్లేట్‌మీల్స్... భోజనప్రియులైతే ఫుల్‌మీల్స్ ఆర్డరిస్తుంటారు. అయితే ముంబయిలోని పోవయ్ సరస్సును ఆనుకుని ఉన్న 'మినీ పంజాబ్స్' హోటల్లో 'దారాసింగ్ థాలీ' చూస్తే చాలు కడుపు నిండిపోతుంది. ఈ థాలీ ఆర్డర్ ఇవ్వాలంటే టేబుల్‌కు ఒక్కరే కూర్చోవాల్సి ఉంటుంది. ఎందుకంటే 33 పదార్థాలతో ఉన్న భారీ ప్లేట్ టేబుల్ మీదికి వస్తుంది. థాలీ ఆర్డర్ ఇవ్వగానే ముందుగా పానీపూరీ సర్వ్ చేస్తారు. ఆ తర్వాత పది నిమిషాలకు నోరూరించే రుచులతో 'దారాసింగ్ థాలీ' టేబుల్‌పై ప్రత్యక్షం అవుతుంది. అందులో కూరలు, పచ్చళ్లు, రోటీలు... ఇలా ఒకటేమిటి మొత్తంగా 33 పదార్థాలుంటాయి. వాటిలో కొన్ని మట్టి ముంతలో చేసినవి కూడా ఉంటాయి. ఆగండాగండి... తిండి కథ ఇక్కడితోనే ఆగిపోదు... కడుపునిండా భోంచేసిన తర్వాత మరో చిన్న ప్లేట్‌లో గులాబ్‌జామ్, జిలేబీ, డబుల్ కా మీఠావంటి ఆరు రకాల స్వీట్లు సర్వ్ చేస్తారు. ఈ 'దారాసింగ్' భోజనం ఖరీదు 1,154 రూపాయలు.



ట్రెండీ

ఇలా క్లిక్ కొట్టండి!



స్టార్ వెకేషన్

రైళ్ళూ, బస్సులే బెటర్!



ట్రావెల్ గైడ్

విశ్వ యోగ వేదిక!



అంతర్జాతీయ యోగా ఫెస్టివల్



విహంగాల కొలువు..

విహారాల నెలవు!

కొల్లేరు సరస్సు.. అపురూపమైన వలస పక్షులకు విడిది కేంద్రంగా, ప్రకృతి సౌందర్యానికి ఆటపట్టుగా ప్రపంచ ప్రఖ్యాతి చెందింది. అంతే కాదు, ఆధ్యాత్మికంగా కూడా దీనికి ప్రాధాన్యత ఉంది. మనసు తీరా హాయిహాయిగా విహరించాలను కొనే వారిని తన అందాలతో ఆహ్వానించే కొల్లేరును సందర్శించాలనుకుంటున్నారా? అయితే ఈ వివరాలు మీ కోసమే...

మన దగ్గరే





- వి.కృష్ణప్రసాద్, గుడివాడ

పుణ్యతీర్థం

బేత్రాయిసామి దేవుడి బ్రహ్మోత్సవం!








ఈ-జీ ట్రావెల్

లెక్క తేలుస్తుంది!



నవ్య సకల

డిజిటల్ సినిమా



థియేటర్ల మూత తప్పదా?

QUBE PXD UFO digital cinema

అమెరికాలో ఇలా మొదలైంది!

మనదేశంలో పరిస్థితి ఇలా...

ఈస్టిండియా కంపెనీ తరహా మోసం

తగ్గింపు ఊసే లేదు!

ఇంకానా? ఇకపై చెల్లదు

ప్రధాన డిమాండ్లు ఇవీ!

- వినాయకరావు



డి. సురేశ్‌బాబు, అధ్యక్షుడు, జాయింట్ యాక్షన్ కమిటీ



జెమిని కిరణ్, తెలుగు ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు



- ముత్యాల రామదాసు, సెక్రటరీ, తెలుగు ఫిల్మ్ చాంబర్

డైలీ సుడోకు - 113

	7	6		1		2		
5			9				7	6
				6		8		
				8	2		1	
		7				6		
	2		5	3				
		9		4				
7	8				9			4
		1		7		5	9	

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి. నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

సుడోకు- 112 సమాధానం

మీకు మీరే డాక్టర్

పులిపిర్లకు భలే మందు



ఊపిరాడటం కష్టంగా ఉంది!

- డి. సంజీవ్, కామారెడ్డి



కౌన్సెలింగ్ కార్నర్

హోమియో చికిత్స

డాక్టర్ బి. సోహన్ సింగ్, రిటైర్డ్ సూపరింటెండెంట్, ప్రభుత్వ హోమియోపతి వైద్యశాల, హైదరాబాద్

దేవేరుల నడుమ శ్రీనివాసుడు


రాశీ ఖన్నా


నితిన్


నందితా శ్వేతా

శ్రీనివాసుడు... ఏడు కొండలవాడు... వెంకటేశ్వరునికి ఇద్దరు దేవేరులు. ఒకరు అలివేలు మంగమ్మ... ఇంకొకరు పద్మావతీ దేవి. నితిన్ హీరోగా 'శతమానం భవతి' ఫేమ్ సతీశ్ వేగేశ్న దర్శకత్వంలో 'దిల్' రాజు నిర్మించనున్న చిత్రం 'శ్రీనివాస కల్యాణం'. ఇందులో ఇద్దరు హీరోయిన్లకు చోటుంది. వాళ్ళిదద్దరూ ఎవరో కాదు... రాశీ ఖన్నా, 'ఎక్కడికి పోతావు చిన్నవాడా' ఫేమ్ నందితా శ్వేతా! ఈ చిత్రంలో హీరోయిన్లుగా పూజా హెగ్డేతో పాటు పలువురు పేర్లు వినిపించాయి. చిత్రబృందం మాత్రం నితిన్ సరసన రాశి, నందితలను ఫైనలైజ్ చేసింది. వచ్చే నెల మార్చి మొదటివారంలో పూజా కార్యక్రమాలతో లాంఛనంగా చిత్రాన్ని ప్రారంభించనున్నారు. మార్చి రెండో వారం తర్వాత చిత్రీకరణ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. హిందూ వివాహంలోని పవిత్రతను, సంప్రదాయాన్ని తెలిపే కథాంశంతో ఈ చిత్రం రూపొందనుందని సమాచారమ్. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ స్వరకర్త.

భరత్... సూర్య... మాట్లాడుకుంటున్నారు!


లగడపాటి శ్రీధర్, నదియా, అర్జున్, అల్లు అర్జున్, వక్కంతం వంశీ, అను, విద్య, బన్ని వాసు

మహేశ్‌బాబు 'భరత్ అనే నేను', అల్లు అర్జున్ 'నా పేరు సూర్య - నా ఇల్లు ఇండియా' చిత్రాలు ఏప్రిల్ 26న విడుదలకు సిద్ధమైన సంగతి తెలిసిందే. అయితే రెండు భారీ చిత్రాలు ఒకే రోజున విడుదల కావడం మంచిది కాదని చిత్రపరిశ్రమ పెద్దలు భావిస్తున్నారు. అందుకని, నిర్మాతలు అల్లు అరవింద్, కేఎల్ నారాయణ, 'జెమిని' కిరణ్ నేతృత్వంలోని బృందం ఇరు చిత్రాల నిర్మాతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. 'భరత్ అనే నేను' నిర్మాత డీవీవీ దానయ్య, 'నా పేరు సూర్య - నా ఇల్లు ఇండియా' నిర్మాతలు లగడపాటి శిరీషా శ్రీధర్, 'బన్నీ' వాసుల మధ్య చర్చలు జరుగుతున్నాయి. హీరోలు కూడా ఈగోలకు పోకుండా సహకరించడానికి ముందుకొచ్చారని సమాచారం. ఈ రోజు ఏ చిత్రం ఎప్పుడు విడుదలయ్యేదీ తెలిసే అవకాశాలున్నాయి. రెండిటిలో ఏదో ఒక చిత్రం విడుదల తేదీ మారడం ఖాయమని స్పష్టమవుతోంది. సో... భరత్, సూర్యల మధ్య పోటీ లేనట్లే! ప్రస్తుతం రెండు చిత్రాల చిత్రీకరణలు చివరి దశలో ఉన్నాయట! 'నా పేరు సూర్య - నా ఇల్లు ఇండియా' చిత్రదర్శకుడు వక్కంతం వంశీ పుట్టినరోజు వేడుకలు బుధవారం సెట్‌లో చిత్రబృందం సమక్షంలో జరిగాయి.

అహం బ్రహ్మాస్మి


క్రిష్

'గమ్యం', 'వేదం', 'కృష్ణంవందే జగద్గురుమ్', 'కంచె', 'గౌతమిపుత్ర శాతకర్ణి'... క్రిష్ దర్శకత్వం వహించిన ప్రతి చిత్రానికి తెలుగు భాషలోని మాధుర్యం, గొప్పదనం తెలిసేలా చక్కటి టైటిల్స్ పెట్టారు. ఆయన చిత్రాలు ఎంత వైవిధ్యంగా ఉంటాయో... టైటిల్స్ కూడా అంతే వైవిధ్యంగా ఉంటాయి. ప్రస్తుతం ఝాన్సీలక్ష్మీభాయ్ జీవితకథ ఆధారంగా హిందీలో కంగనా రనౌత్ ముఖ్యతారగా 'మణికర్ణిక' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న క్రిష్, ఆ తర్వాత తెలుగులో చేయనున్న చిత్రానికి 'అహం బ్రహ్మాస్మి' టైటిల్ ఖరారు చేశారు. భారీ నిర్మాణ వ్యయంతో, ఉన్నత సాంకేతిక విలువలతో సాయిబాబు జాగర్లమూడి, రాజీవ్‌రెడ్డి నిర్మించనున్న ఈ చిత్రంలో స్టార్ హీరో నటించనున్నారని, ప్రస్తుతం ఆయనతో చర్చలు జరుపుతున్నామని చిత్రబృందం ప్రకటించింది. ఆగస్టులో చిత్రీకరణ ప్రారంభిస్తామన్నారు.

వెయిట్ చేస్తే... చేస్తూ ఉండాల్సిందే!


భావన

"అత్యుత్సాహంతో వేగవంతంగా సినిమాలు చేసేయాలని నాకెప్పుడూ లేదు. గంగిగోవు పాలు గరిటెడైనా చాలు అనే సిద్ధాంతం నాది. చేసేవి తక్కువ చిత్రాలే అయినా మనసుకు నచ్చిన వాటినే ఎంపిక చేసుకుంటాను. పెళ్లితో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ ఉండాలనేదే నా కల. కాకపోతే అవి మహిళా ప్రాధాన్యత గల సినిమాలు మాత్రమే అనే నిబంధనలు పెట్టుకోలేదు. ఒకవేళ అలాంటివాటి కోసం వేచి చూస్తే.. జీవితాంతం వేచి చూస్తూ ఉండాల్సిందే" అని అన్నారు భావన. పాదాల పారాణి ఆరని కొత్త పెళ్లికూతురు ఆమె. వైవాహిక జీవితం గురించి మాట్లాడుతూ "పెళ్లికి ముందూ, తర్వాత అనే తేడా నాకేం తెలియడం లేదు. నాకు నవీన్ (భావన భర్త) కుటుంబంతో ఆరేళ్ల పరిచయం ఉంది. ఇంతకుముందు కూడా వాళ్లతో ఉన్నాను. కాకపోతే అంగీకరించాల్సిన ఓ మంచి విషయం ఏంటంటే.. ఇంతకు ముందుతో పోలిస్తే ఇప్పుడు మరింత ప్రశాంతంగా సేదదీరుతున్నాను" అని తెలిపారు. కెరీర్ గురించి మాట్లాడుతూ "కెరీర్ ప్రారంభంలో ఇబ్బడిముబ్బడిగా సినిమాలు చేశాను. ఒక షూటింగ్ లొకేషన్ నుంచి మరో సినిమా సెట్‌కు పరుగులు తీసిన రోజులు కూడా ఉన్నాయి. అయితే నాకు ఆ జీవనశైలి కొన్నిసార్లు విసుగు తెప్పించేది. అందుకే 2010-11 మధ్య కావాలనే సినిమాలు తగ్గించుకున్నాను. అప్పటినుంచి ఏడాదికి రెండు సినిమాలకే పరిమితమయ్యాను. అది కూడా కొన్నాళ్లకు నచ్చలేదు. నన్ను ఎగ్జయిట్ చేసిన పాత్రలను మాత్రమే చేయసాగాను. మిగిలిన సమయాన్ని నా హితులతోనూ, సన్నిహితులతోనూ గడపగలిగాను. భవిష్యత్తులోనూ అత్యుత్తమ పాత్రలు వస్తే తప్పకుండా చేస్తా. పెళ్లితో కెరీర్‌కి ఫుల్‌స్టాప్ పెట్టాలనుకోవడం లేదు. దేని దారి దానిదే. మంచి చిత్రాల్లో తప్పకుండా నటిస్తా. కాకపోతే మరీ తొందరేమీ లేదు" అని అన్నారు.

'జువ్వ'లో పోస్టర్స్ వేస్తుంటా!

- రంజిత్



""జువ్వ'లో నా పేరు రానా. నాకు పోస్టర్స్ వేయడమంటే చాలా ఇష్టం. ఓ సందర్భంలో హీరోయిన్‌కి పోస్టర్ వేస్తాను. అది ఎందుకు? ఏమిటి? అసలు పోస్టర్స్ వేయడం అంటే ఏంటి? తెలుసుకోవాలంటే 'జువ్వ' చూడాల్సిందే" అని అంటున్నారు రంజిత్. ఆయన హీరోగా నటించిన 'జువ్వ' ఈ శుక్రవారం విడుదల కానుంది. రంజిత్ మాట్లాడుతూ "నాకు చిన్నప్పటి నుంచి నటనంటే చాలా ఇష్టం. వైజాగ్ సత్యానంద్‌గారి దగ్గర నటనలో శిక్షణ తీసుకున్నాను. ఆ తర్వాత ఎంబీఏ చదువుతూ చాలా ఆడిషన్స్‌కి వెళ్లాను. ఎక్కడా ఏ పాత్రా సంతృప్తిగా అనిపించలేదు. ఇంతకు ముందు 'నువ్వు నేను ఒకటవుదాం' సినిమాలో నటించాను. ఆ తర్వాత మేమే సొంతంగా సినిమా చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. 'జువ్వ'ను మా బ్రదర్ డాక్టర్ భరత్ నిర్మించారు. ముందు అనుకున్నదానికన్నా బడ్జెట్ పెరిగినప్పటికీ , ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా తెరకెక్కించారు. రత్నంగారు మంచి కథనిచ్చారు. త్రికోఠి చాలా డిఫరెంట్‌గా తెరకెక్కించారు. కీరవాణి రీరికార్డింగ్ హైలైట్ అవుతుంది. ఈ చిత్రానికి 'జువ్వ' అనే టైటిల్‌ని కూడా ఆయనే సూచించారు. పాటలకు మంచి స్పందన వస్తోంది. అన్నీ వాణిజ్య విలువలున్న సినిమా ఇది" అని చెప్పారు.

అనాథలు లేని సమాజం


అక్షిత, సాత్విక్ ఈశ్వర్

సమాజంలో అనాథలుగా ఎవరూ మిగలకూడదనే సందేశానికి వినోదాన్ని మేళవించి తెరకెక్కిస్తోన్న చిత్రం 'సత్య గాంగ్'. సాత్విక్ ఈశ్వర్, అక్షిత ఒక జంటగా, ప్రత్యూష్, హర్షిత మరో జంటగా నటిస్తున్నారు. సిద్ధయోగి క్రియేషన్స్ పతాకంపై మహేశ్ ఖన్నా నిర్మిస్తున్నారు. పాటల సక్సెస్ వేడుకను బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. నిర్మాత మాట్లాడుతూ 'మా దర్శకుడు ప్రభాస్ వినసొంపైన బాణీలిచ్చారు. ఇటీవల కర్నూలులో ఘనంగా పాటల్ని విడుదల చేశాం. విన్నవారందరూ బావున్నాయని మెచ్చుకుంటున్నారు. మా హీరో సాత్విక్ ఈశ్వర్‌కి చక్కటి భవిష్యత్ ఉంది. మార్చి 15న సినిమాను విడుదల చేస్తాం" అని అన్నారు. నిర్మాత సహకారం వల్లనే సంగీతం, సినిమా బాగా వచ్చాయని దర్శకుడు ప్రభాస్ చెప్పారు. మంచి సినిమాలో భాగమైనందుకు ఆనందంగా ఉందని ఈరో సాత్విక్ ఈశ్వర్, నాయిక అక్షిత అన్నారు.

ప్యాడ్ ఉమెన్

- ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ తయారీ
- దీపాంజలి దాల్మియా సంచలనం

వయస్సు 26 ఏళ్లు..న్యూయార్క్‌లో పెద్ద ఉద్యోగం..చేతి నిండా డబ్బు.. కానీ దీపాంజలి దాల్మియాకు సంతృప్తి లేదు! ఏదో చేయాలి.. నలుగురి కోసం బతకాలి..పదిమందికి సాయపడాలి! ఈ సంఘర్షణలోంచి పుట్టిందే.. ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ ఆలోచన! రెండేళ్ల పాటు ఆమె చేసిన పరిశోధన ఫలించింది. 6 నెలల్లోనే మట్టిలో కలిసిపోయే ప్యాడ్ల తయరీతో 'హేడే' కంపెనీని ప్రారంభించింది.



దీపాంజలి దాల్మియా! న్యూయార్క్‌లోని ఓ టాప్ కంపెనీలో ఫైనాన్షియల్ కన్సల్టెంట్‌గా పనిచేస్తూ.. 2015లో ఉద్యోగానికి రాజీనామా చేసింది. ఇదేం పిచ్చి పని అని చాలామంది విమర్శించారు. కానీ యాంత్రికమైన పనిలో ఆమె ఇమడలేకపోయింది. నలుగురికీ ఉపయోగపడేలా కొత్తగా ఏదైనా చేయాలని తపించింది. అలా మొదలైన కంపెనీయే 'హేడే'! వెదురు, కార్న్ ఫైబర్‌తో చేసిన.. నూటికి నూరుశాతం మట్టిలో కలిసిపోయే శానిటరీ ప్యాడ్! ఢిల్లీ, గుర్గావ్, నోయిడా, ముంబైలలో ఇప్పుడిదో బ్రాండ్! 'భారత్‌లో 87% మహిళలు శానిటరీ ప్యాడ్స్ ఉపయోగించరు. అందుకే వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన రంగంలో ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నాను' అంటుంది దీపాంజలి! 'మార్కెట్లో ఉన్న ప్యాడ్స్‌లో 90% రసాయనాలతో నిండిన ప్లాస్టిక్‌తో చేసినవే! అందుకే ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ తయారీ మొదలుపెట్టాను' అనే దీపాంజలి మాటల్లో పర్యావరణంపై ప్రేమ కనిపిస్తుంది.

తయారీ నుంచి ప్యాకేజింగ్ వరకూ..



వెదురు నారకు పీల్చుకునే సామర్థ్యం ఉంటుంది. మొక్కజొన్న పొగుల అమరిక మెత్తగా ఉంటుంది. ఇలా రెండేళ్ల పరిశోధన తర్వాత గత ఏడాది సెప్టెంబరులో సేంద్రీయ, సహజమైన, సురక్షితమైన నెలసరి ప్యాడ్ల తయారీ కంపెనీ ప్రారంభించింది. తన బ్రాండ్‌కు 'హేడే' అని పేరుపెట్టింది. ప్యాకేజింగ్ ఇండియాలో జరుగుతున్నా..చైనా, ఫిన్లాండ్‌లలో ఉత్పత్తుల తయారీ జరుగుతోంది. మరి ఇలా ఎందుకు? 'రసాయనాలు లేని, 100 శాతం సేంద్రియ పదార్థాలతోనే మేం శానిటరీ ప్యాడ్స్ తయారుచేస్తాం. భారత్‌లో రసాయనాలు లేని నేల మాకు కనిపించలేదు. అందుకే ఇతర దేశాలపై ఆధారపడుతున్నాం' అని వివరిస్తోంది దీపాంజలి దాల్మియా! విదేశాల్లో తయారైనప్పటికీ మార్కెట్లోని ఇతర శానిటరీ న్యాప్‌కిన్స్‌తో పోలిస్తే.. హేడే ధర తక్కువే అంటోంది! శానిటరీ ప్యాడ్స్ దగ్గర్నుంచి..కవర్, ప్యాకేజింగ్ ఇలా మొత్తం ఆరునెలల్లో మట్టిలో కలిసిపోతుంది. త్వరలోనే ఆన్‌లైన్ షాపింగ్ సైట్లలో కూడా ఈ ఆర్గానిక్ శానిటరీ ప్యాడ్స్ అందుబాటులోకి రానున్నాయి. మహిళల ఆరోగ్యం, పర్యావరణ రక్షణను దృష్టిలో పెట్టుకుని తయారు చేసిన ఈ ఉత్పత్తికి 2017 సంవత్సరానికిగాను.. ఫోర్బ్స్ ఇండియా-30 జాబితాలో దీపాంజలి స్థానం సొంతం చేసుకుంది.

–సెంట్రల్ డెస్క్

భిక్షాటన, పడుపువృత్తే కాదు..

ఏ ఉద్యోగాన్నైనా సాధిస్తాం

- దేవుడిచ్చిన అక్కాబావకు రుణపడి ఉంటా
- ఎన్ఐఆర్‌డీలో ఉద్యోగం సాధించిన ట్రాన్స్‌జెండర్ గంగా భవాని



హైదరాబాద్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ఇప్పటికీ వివక్షను ఎదుర్కొనే వర్గం నుంచి వచ్చిన ట్రాన్స్‌జెండర్.. తానంటే ఏంటో నిరూపించాలనుకుంది. తాను కూడా అందరిలా హుందాగా బతకాలన్న లక్ష్యంతో రాత్రింబవళ్లు కష్టపడి చదివి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్(ఎన్ఐఆర్‌డీ)లో ఉద్యోగం సంపాదించింది. రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్‌డీలో ఉద్యోగం సాధించిన విషయాన్ని గంగా భవానికి అధికారులు మంగళవారం తెలిపారు. వారం రోజుల్లో కాల్ లెటర్ వస్తుందని చెప్పారు. దీంతో ఆమె సంతోషం వ్యక్తం చేసింది. ఎన్ఐఆర్‌డీ ఇంటర్వ్యూకి ఎంపికైన 16 మందిలో తనకు ఉద్యోగం లభించడం ఆనందంగా ఉందని గంగా భవాని తెలిపారు. 'ట్రాన్స్ జెండర్స్ అంటే భిక్షాటన చేయడం, పడుపువృత్తి మాత్రమే చేస్తారనుకోవడం తప్పు. గతిలేక మాలో కొందరు ఆలాంటి పనులు చేయాల్సి వస్తోంది. ప్రభుత్వం, సమాజంలోని వారందరూ మమ్మల్ని అందరి లాంటి మనుషుల్లానే చూడాలి. నా సొంత కుటుంబమే నన్ను పొమ్మంది. నాతో ఏ సంబంధం లేని శ్రీశైలం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గారి కుటుంబమే నన్ను పెంచారు. సమాజంలో హిజ్రాలను చూసే దృష్టిలో మార్పు రావాలి. ప్రభుత్వం ప్రోత్సహిస్తే హిజ్రాలు ఎలాంటి ఉద్యోగాన్నైనా సాధిస్తారు. మన శరీరంలో ఎలాంటి మార్పులున్నా సాధించాలనే పట్టుదల ఉంటే దానికి దేవుడి సహకారం ఉంటుంది. నా విషయంలో అదే జరిగింది. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా కానీ చదువును మాత్రం వదిలిపెట్టకూడదని నిర్ణయించుకున్నా. అందుకే ఉద్యోగం వచ్చింది. అక్కాబావకు రుణపడి ఉంటాను.' అని సంతోషం వ్యక్తం చేసింది. ఏపీ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్‌లో హిజ్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక డాక్యుమెంటరీ చేసి త్వరలోనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెబుతోంది.

సొంత కుటుంబమే గెంటేసింది

అనంతపురానికి చెందిన 32 ఏళ్ల గంగాభవాని ట్రాన్ జెండర్ అన్న విషయం తెలిసిన తల్లిదండ్రులు 14వ ఏటనే ఇంటి నుంచి వెలివేశారు. శ్రీశైలంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కుటుంబం గంగను చేరదీసి కన్నకూతురులా చూసుకోవడమే కాదు ఉన్నత చదువులు చదివించింది. మానసిక ధైర్యాన్ని అందించి నీకు మేమున్నాం అంటూ ప్రోత్సహించారు. గంగ అనంతపురంలో డిగ్రీతో పాటు ఏఎన్ఎం పూర్తి చేశారు. ఆ తర్వాత కర్ణాటకలో ఎంఎస్సీ నర్సింగ్ పూర్తి చేశారు.







పెద్ద మనసున్న చిన్న దేశం

స్వేచ్ఛా విపణి

సింగపూర్ స్వేచ్ఛా వాణిజ్యానికి పెట్టింది పేరు. అవినీతి, ఆంక్షల రహితం. వ్యాపార అనుకూలం. అందుకే సింగపూర్ వైపు అనేక ప్రపంచ కంపెనీలు దృష్టి సారించాయి. ఉభయులకూ లాభదాయకమైన రీతిలో ఉండాలన్న లక్ష్యంతో- స్థానిక పౌరులకు అంటే సింగపూర్ యువతకు ఉద్యోగాలు ఇచ్చేలా ఒప్పందాలు ఉంటాయి. అందుకే సింగపూర్‌లో నిరుద్యోగం కేవలం 3 శాతం మాత్రమే.. అదే సమయంలో తాజా లెక్కల ప్రకారం ఉపాధి కల్పన రేటు మాత్రం 80% నుంచి 81.8 శాతానికి పెరగడం విశేషం. వారి బడ్జెట్ ప్రణాళిక కూడా కేవలం ఒక్క సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని జరగదు. వచ్చే 10 నుంచి పాతిక సంవత్సరాల కోసం ఆర్థిక ప్రణాళిక రూపొందిస్తారు. అందుకు అనుగుణంగా పన్నులు విధిస్తారు. కాబట్టి సింగపూర్‌లో పన్నులు ఎక్కువ. ప్రతీ దానికీ పన్ను కట్టాల్సి ఉంటుంది. ఆ దేశ ఆర్థికరథాన్ని నడిపేది పన్నులే.. అదే సమయంలో జీతాలు, సబ్సిడీలు కూడా తదనుగుణంగానే ఉంటాయి. ఇలా ఎన్నో... అంశాలు సింగపూర్ ఆర్థికవృద్ధికి దోహదం చేస్తున్నాయి.

కృషి, పట్టుదలతో మిగులు బడ్జెట్.. బోనస్‌గా ప్రజలకు పంచిన సర్కారు

రెండురోజుల క్రితం సింగపూర్ నుంచి వచ్చిన ఓ వార్త ప్రపంచాన్ని అబ్బురపర్చింది. 2017-18లో 10 బిలియన్ డాలర్లు అంటే దాదాపు 50 వేల కోట్ల రూపాయల మేర బడ్జెట్‌లో మిగులొచ్చిందనీ, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేశంలో 21 ఏళ్లు దాటిన ప్రతీ వ్యక్తికీ బోనస్ (నగదు) ఇవ్వాలని నిర్ణయించామని సింగపూర్ ఆర్థిక మంత్రి హెంగ్ స్వీ కీట్ దేశ పార్లమెంట్‌లో- 2018 బడ్జెట్‌ను సమర్పిస్తూ ప్రకటించారు. నిజంగా ఇది అద్భుతమే. ఎందుకంటే ప్రపంచంలోని ఏ దేశంలోనూ ఎప్పుడూ లోటు బడ్జెట్లు. అప్పుల కుప్పలే తప్ప మిగులంటూ ఉండదు. అలాంటిది సింగపూర్ దీన్నెలా సాధించగలిగింది? ఆ దేశ ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రసంగం ప్రకారం.. ఈ విజయానికి కారణం సింగపూర్ ప్రజలే. ఉద్యోగుల, కార్మికుల విశేష శ్రమ వల్లనే అద్భుతమైన ఈ ప్రగతి సాధ్యమయ్యింది. 'సింగపూర్ జీడీపీ 2.4 శాతం నుంచి 3.6 శాతానికి పెరిగింది.. ఇది ప్రభుత్వ లక్ష్యం కంటే ఎక్కువ. ఉత్పత్తి 2010 తర్వాత అతి ఎక్కువగా 4.5 శాతం మేర పెరిగింది. ఈ పెరుగుదల వల్ల కంపెనీలు తమ ఉద్యోగులకు మంచి జీతాలు ఇవ్వగలగడంతో పాటు పోటీలో కొనసాగగలుగుతున్నాయి. పూర్తి స్థాయి ఉద్యోగుల వేతనం 5.3 శాతం మేర పెరిగింది. అన్ని రంగాల్లో వృద్ధి పెరిగేందుకు వాణిజ్య పరిశ్రమల శాఖ (ఎంటీఐ) చేసిన కృషి ఫలించింది' అని ఆయన వివరించారు. సింగపూర్‌లో దాదాపు 66 చట్టబద్ధ ప్రభుత్వ సంస్థలు.. అంటే మనదేశంలో ఉన్న వివిధ మంత్రిత్వ శాఖలు, కార్పొరేషన్ల లాంటివి ఉన్నాయి. మెజారిటీ ప్రజలు వాటిలోనే పనిచేస్తారు. వాటి ద్వారా 2017-18లో దాదాపు 7.6 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చింది. రియల్ ఎస్టేట్ రంగం నుంచి వచ్చిన స్టాంప్ డ్యూటీ ఆదాయం 2 బిలియన్ డాలర్లు.. వెరసి 9.6 బిలియన్ డాలర్ల మిగులు.

దేశం చూస్తే చాలా చిన్నది.. అదీ ఓ ద్వీపం... అంతా కలిపి 278 చదరపు మైళ్లు దాటదు! జనాభా కేవలం 56 లక్షలు.. ఇంచుమించుగా హైదరాబాద్‌లో సగం జనాభా!! కానీ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోంది ఆగ్నేయాసియా దేశం. బడ్జెట్‌లో మిగులును.. ప్రజలకు బోనస్‌గా ఇస్తోంది. ఇది ఎలా సాధ్యమైంది? ఏంటి వారి జీవన ప్రణాళిక?

ఎలా సాధ్యం?

సింగపూర్ ఓ నియమబద్ధ దేశం. అక్కడ ఉన్నంత క్రమశిక్షణ, రుజువర్తన చాలా తక్కువ దేశాల్లో మాత్రమే ఉంటుందంటే అతిశయోక్తి కాదు. నేతాగణంలో అవినీతి మచ్చుకైనా కానరాదు. ప్రజలూ అంతే! వ్యాపార దృక్పథం మెండు. సాంకేతికతను అభివృద్ధి చేయడంలో, పోటీపడడంలో వారికి వారే సాటి. తమకున్న ప్రతికూలతలను అనుకూలతలుగా మార్చుకునే నైపుణ్యం వారికి ఎక్కువ.

కష్టే ఫలి

సింగపూర్ వాసుల జీవనశైలి కూడా ఆర్థిక పురోగతికి దోహదపడిందని చెప్పవచ్చు. ప్రజలు కష్టపడి పనిచేస్తారు. సింగపూర్‌లో స్వాతంత్ర్యం ఉన్నా పూర్తి స్వేచ్ఛ దక్కదు. చాలా ఆంక్షలుంటాయి. సైకిల్ తొక్కాలన్నా నిర్దిష్టమైన రోడ్లపై.. అదీ మార్కింగ్ ఉన్న ప్రాంతంలోంచే వెళ్లాలి. ఆ నిబంధన అతిక్రమిస్తే 1000 డాలర్లు జరిమానా కట్టాలి. చూయింగ్ గమ్, పాన్ మసాలా లాంటివి తిని రోడ్లపై ఉమ్మేయడం కుదరదు. సింగపూర్‌లో పనిమనుషులు చాలా ఎక్కువ. ఒక అంచనా ప్రకారం దాదాపు 2 లక్షల మందికి పైనే ఉంటారు.. మలేషియా, తమిళనాడు నుంచి వచ్చినవారు ఎక్కువమంది. పోటీతత్వం ప్రజల్లో ప్రతి ఒక్కరి నరనరాన ఉంటుంది. డిగ్రీ తప్పనిసరి. చదువు పూర్తయ్యాక ఎంప్లాయ్‌మెంట్ సెంటర్‌లో నమోదు చేయించుకోవాలి. వారి వారి ప్రతిభను బట్టి- డిగ్రీని బట్టి కొద్దికాలంలోనే ఉద్యోగం వస్తుంది. కంపెనీలు కూడా పోటీతత్వాన్ని పెంచుతాయి. అందుకే అక్కడ కంపెనీల వృద్ధి ఎక్కువ.



ఎక్కువమంది ప్రభుత్వ ఇళ్లలోనే



ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరాల్లో సింగపూర్‌ది ఏడో స్థానం. ఆసియా ఖండంలో చూస్తే దీనిది ఐదో స్థానం. విలాస జీవనం పెద్దగా సాధ్యపడదు. సింగపూర్‌లో భూభాగం చాలా తక్కువ కాబట్టి సొంతంగా ఇళ్లు కట్టుకోవడం సాధ్యం కాదు. 80% మంది సింగపూర్‌వాసులు ప్రభుత్వం రాయితీ మీద ఇచ్చే ఇళ్లలోనే ఉంటారు. ఇల్లు కొనాలంటే లక్ష డాలర్ల పైనే పెట్టాలి. అది కూడా నిర్దిష్ట కాలం వరకే! ఒంటరిగా ఉండేవారికి ఇల్లు కొనడానికి అనుమతి ఇవ్వరు. 35 ఏళ్లు దాటిన వారికే కొనే హక్కు. ఈ సమస్యలేవీ వద్దనుకుంటే.. 400 డాలర్లు చెల్లిస్తే నగరం మధ్యలో సింగిల్ బెడ్రూం ఫ్లాట్ వస్తుంది. దానిలో హాయిగా అద్దెకు ఉండవచ్చు.

ప్రైవేట్ కార్లకు స్వస్తి


సింగపూర్‌లోని మొత్తం భూభాగంలో 12 శాతం మేర రోడ్లు ఉంటాయి. వీటిపై అటు ప్రభుత్వ వాహనాలు, అత్యవసర వాహనాలు, రైళ్లు, బీఆర్‌టీఎస్.. ఇంకా ఎన్ని పడతాయి? అందుకే దీన్ని నియంత్రించాలని భావించారు. 2016లో అక్కడ ఆరు లక్షల ప్రైవేటు కార్లుండగా.. ఆ సంఖ్య పెరగడానికి వీల్లేకుండా కఠినమైన నిబంధనలు అమల్లోకి తెచ్చారు. వాటి ప్రకారం సింగపూర్‌లో కారు కొనడం తలకు మించిన పని. కారు ఖరీదు కంటే ఒకటిన్నర రెట్లు ఎక్కువగా రిజిస్ట్రేషన్‌తో పాటు సర్టిఫికెట్ ఆఫ్ ఎన్‌టైటిల్‌మెంట్ (అంటే వాహనం నడపడానికి అనుమతినిచ్చే పత్రం) తప్పనిసరి. ఈ సర్టిఫికెట్ పొందాలంటే 50,000 డాలర్లు చెల్లించాలి. ఇది కూడా పదేళ్ల పాటే చెల్లుతుంది. ఆఫీసులకు వెళ్లాలన్నా, బయటి పనుల మీద తిరగాలన్నా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును మాత్రమే వాడాలి. దీనికి తోడు ఈ ఏడాది నుంచి కార్బన్ టాక్స్ ఒకటి చేరింది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాన్ని తగ్గించడానికి, వాతావరణ మార్పులను ఎదుర్కొనడానికి ప్రభుత్వం ఈ టాక్స్ విధించింది. అందుకే సింగపూర్‌లో సైకిల్ వాడకం ఎక్కువ. హోదాతో నిమిత్తం లేకుండా అనేకమంది సైకిళ్ల మీదే ఆఫీసులకు వెళతారు. వేల మంది పెట్రో వాహనాలను త్యజించడం వల్ల కాలుష్యం తగ్గడంతోపాటు.. ఇంధనం ఖర్చులు తగ్గి ఆర్థికవ్యవస్థకు మేలు జరుగుతోంది.

దేశమంతా డిజిటలే..



కృత్రిమ మేధపై సాగుతున్న అధ్యయనానికి చాలా దేశాలు సింగపూర్‌ను ఎన్నుకుంటున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం పరిపూర్ణంగా ఉండడం, దానికి ప్రభుత్వ తోడ్పాటు ఇతోధికంగా అందడమే ఇందుకు కారణం. కృత్రిమ మేధ డేటా సెంటర్ కోసం ప్రభుత్వం 150 మిలియన్ డాలర్ల మొత్తాన్ని కేటాయించింది. ఇక దేశమంతా డిజిటలే.. బ్యాంకులన్నీ డిజిటల్ లావాదేవీలే చేపడతాయి. ఐటీ లేని విభాగం అంటూ కానరాదు. స్వయం సేవా కియోస్క్‌లు, డిజిటల్ తాళాలు, స్మార్ట్‌బెడ్‌లు.. అంతటా సాంకేతిక పరిజ్ఞానమే. ఇవన్నీ పనిలో నాణ్యత పెంచడమే కాక డబ్బు ఆదా చేస్తున్నాయి.. మానవ వనరులను ఇతరత్రా వినియోగించడానికి దోహదం చేస్తున్నాయి. ఇన్నోవేషన్, నైపుణ్య శిక్షణ, సాంకేతికత, వాణిజ్య దృక్పథం పెంపు.. మొదలైన వాటిపై ఎక్కువ ఫోకస్ పెట్టి- యువతను ఆ దిశగా మళ్లించడం ద్వారా సింగపూర్ ప్రభుత్వం తమ దేశాభివృద్ధిని పరుగులు తీయిస్తోంది.

వృద్ధుల రక్షణ చట్టం.. నిస్తేజం!



లా-లోచనం

Law lochanam



మన దేశంలో అరవై ఏళ్లు నిండిన వారి సంఖ్య 2011 జనాభా లెక్కల ప్రకారం 9.83 కోట్లు. ఇతర దేశాల్లో సీనియర్ సిటిజన్లు వందేళ్లకు రెట్టింపవుతుండగా మన దేశంలో సగటున ఇరవయ్యేళ్లలోనే రెట్టింపయ్యారు. 2025 నాటికి యువత సంఖ్య కన్నా వృద్ధుల సంఖ్యే ఎక్కువ కాగలదని, 2050 నాటికి దేశ జనాభాలో 25 శాతం వృద్ధులే అవుతారని మరో అంచనా. కోటిన్నర మంది పెద్దలు ఏకాకి జీవితం గడుపుతున్నారని, వారిలో మూడో వంతు మంది మహిళలేనని నివేదికలు వెల్లడిస్తున్నాయి. వయోవృద్ధులను ఆదరించి, వారికి వార్ధక్యంలో ప్రశాంత జీవితం అందించడం సమాజ ధర్మం. కానీ వాస్తవంలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. ఇంటి బాల్కనీపై నుంచి రోగిష్టి తల్లిని తోసేసిన కొడుకులు, బతికుండగానే శ్మశానానికి చేర్చిన బిడ్డలూ ఇటీవల వార్తల్లోకెక్కారు. 40 శాతం సీనియర్ సిటిజన్లు తమ కుటుంబం నుంచే అవమానాల్నీ, నిరాదరణను ఎదుర్కొంటూ అవసాన దశకు దగ్గరవుతున్నారు. కానీ కేవలం ఆరు శాతం కేసులే చట్ట పరిధిలో నమోదు అవుతున్నాయి. ఆర్థిక భద్రత లేమి, ముసురుకొచ్చే వ్యాధులూ, ఒంటరితనం, అభద్రత వంటి సమస్యలతో చివరిక్షణాలు లెక్కిస్తున్న కన్నవారికీ, వృద్ధ బంధువులకూ మనమిచ్చే ఆసరా ఏమిటి?

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్-125 ప్రకారం తల్లిదండ్రులు జీవనభృతి కోరవచ్చు. హిందూ దత్తత, మనోవర్తి చట్టం కూడా ఇందుకు వీలు కల్పిస్తుంది. అయితే ఈ చట్టాల కంటే పదునైన న్యాయప్రక్రియ కోసం 2007లో ప్రభుత్వం తెచ్చిన 'తల్లిదండ్రులూ, వృద్ధుల భృతి, సంరక్షణ చట్టం' అమలులో నీరసించింది. వయసుతో ప్రమేయం లేకుండా తల్లిదండ్రులు.. సంతానం లేక ఎవరినో చేరదీసి ఆస్తిని కట్టబెట్టి నిరాశపాలైన వృద్ధులు ఈ చట్టం ప్రకారం భృతి, పోషణ, రక్షణ వంటి పరిహారాలను సులువుగానూ, వేగంగానూ పొందే వీలుంది. నివాసం, వైద్య సౌకర్యం, భద్రత వంటి సదుపాయాలను బిడ్డల నుంచి, పెంచుకున్న వారి నుంచి పొందే అవకాశం వృద్ధులకు 2007 చట్టం వీలు కల్పించింది. ట్రిబ్యునల్ ఉత్తర్వులను ఖాతరుచేయని నిందితులకు జైలుశిక్ష వడ్డించే ఏర్పాటు కూడా ఈ చట్టం చేయడంతో, చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయవచ్చు. తల్లిదండ్రులకు భృతి చెల్లించాల్సిన బాధ్యత వివాహిత కుమార్తెలకు కూడా ఉందని అర్బాత్ కేసు (1987)లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2003లో పాలడుగు విజయలక్ష్మి కేసులో- సొంత ఆదాయ వనరులున్న వివాహిత కుమార్తెలు కన్నవారిని పోషించాల్సిందేనని స్పష్టం చేయడం విశేషం. తమను నిర్లక్ష్యం చేసి, వేధించే బిడ్డలను ఇంటి నుండి వెళ్లగొట్టే హక్కు తల్లిదండ్రులకుందని గత మార్చిలో ఢిల్లీ హైకోర్టు (సన్నీపాల్ కేసు) ప్రకటించింది. దీంతో కేవలం జీవనభృతిని అర్థించడమే కాదు, తమ ఆస్తులను కాపాడుకునే హక్కు కూడా వృద్ధులకు 2007 చట్టం కట్టపెట్టిందని స్పష్టమైంది. భర్తతో తగాదా పడే కోడలు అత్తమామల్ని వేధిస్తూ కూడా వారి ఇంటిలో నివసించే హక్కు కోరలేదని రష్మీ సక్సేనా కేసు (ఫిబ్రవరి 2017)లో హైకోర్టు ఇచ్చిన తీర్పు.. కోడళ్ల ఆరళ్లకు బలవుతున్న అత్తమామలకు ఓదార్పు. పెంపుడు కొడుకు తమ చివరి రోజుల్లో బాగోగులు చూస్తాడనే గుడ్డి నమ్మకంతో ఆస్తులు అతగాడికి దఖలు చేసి, నమ్మకం వమ్మయిన వృద్ధులు, 2007 వృద్ధుల చట్టం క్రింద దఖలు దస్తావేజు రద్దు డిక్రీని పొందవచ్చని షబీబ్ మార్టిన్ కేసులో (2016) కేరళ హైకోర్టు అభిప్రాయపడింది. అయితే బాధితులు న్యాయవాది సహాయం పొందకుండా చట్టం అడ్డుచెప్పటం ఒక లోపం. నిస్సహాయులైన వృద్ధ బాధితులు.. ట్రిబ్యునల్ అధికారాలున్న రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో పడిగాపులు కాయాల్సి రావడం వారిని చట్టం నీడలో మరింత వేధించడమే. దీనిపై నిష్ణాతులు, అనుభవజ్ఞులైన న్యాయవాదులు, రిటైరయిన ప్రభుత్వాధికారులతో ప్రత్యేక ట్రిబ్యునళ్లు ఏర్పాటుచేస్తే న్యాయ ప్రక్రియ వేగవంతమవుతుంది.

– వేదాంతం సీతారామావధాని, భారత సుప్రీంకోర్టు మాజీ సెక్రటరీ జనరల్, సెల్ : 70421 40099

అట్టహాసంగా ముగిసిన డబ్ల్యుసిఐటి

మూడు రోజులుగా హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ ఐటి సదస్సు, నాస్కామ్ ఇండియా లీడర్‌షిప్ ఫోరమ్ అట్టహాసంగా ముగిశాయి. మూడు రోజుల్లోనూ 24 గోష్ఠులు, నిపుణుల ప్రెజెంటేషన్లు జరిగాయి. ఆధునిక టెక్నాలజీపై అవగాహన కల్పించడంతో పాటు వాటి వల్ల ప్రస్తుత ఉద్యోగాలకు ఎలాంటి ముప్పు ఉండదని వక్తలు, విధానకర్తలు భరోసా ఇచ్చారు. ఆయా రంగాల్లో నైపుణ్యాలు అలవరచుకుంటే నిపుణులకు ఆకాశమే హద్దు అన్న సందేశం ఇచ్చారు. ఆర్మీనియాలో యెరెవాన్ నగరంలో తదుపరి డబ్ల్యుసిఐటి నిర్వహణకు బాటన్ అందించారు. సదస్సుకు 30కి పైగా దేశాల నుంచి 1830 మంది ప్రతినిధులు సదస్సుకు హాజరయ్యారని తెలంగాణ ఐటి శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ ముగింపు సందర్భంగా చెప్పారు.

300 ఒప్పందాలు..

3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

అమరావతికీ భారీగా నిధులు.. రూ.40,000 కోట్ల విలువైన ఎంఒయులు

- 39 దేశాల నుంచి 1000 మంది ప్రతినిధులు
- 14 దేశాల నుంచి వాణిజ్య మంత్రులు రాక
- 24 నుంచి విశాఖలో భాగస్వామ్య సదస్సు

అమరావతి/విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో ఈ నెల 24వ తేదీ నుంచి జరిగే సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సు (సిప్స్-2018)కు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తం పది ఎకరాల విస్తీర్ణంలో జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో హ్యాంగర్ మోడల్‌లో అధునాతన నిర్మాణాలు చేపడుతున్నారు. 39 దేశాల నుంచి 1000 మందికి పైగా అతిథులు, 14 దేశాల నుంచి వాణిజ్య మంత్రులు హాజరవుతున్నారు. అతిథుల కోసం నగరంలోని స్టార్ హోటళ్లలో 900 ఎగ్జిక్యూటివ్ రూములు తీసుకున్నారు. విమానాశ్రయంలో దిగగానే రిసీవ్ చేసుకొని హోటల్‌కు తీసుకువెళ్లి, అక్కడి నుంచి వేదిక వద్దకు తీసుకురావడానికి ప్రతి బృందానికి లైజన్ అధికారులను నియమించారు. వాహన కాలుష్యం తగ్గించే ఉద్దేశంతో కొత్తగా తీసుకువస్తున్న బ్యాటరీ కార్లను ఇక్కడే ప్రారంభించి, అతిథులను వాటిలోనే పర్యాటక ప్రాంతాల్లో తిప్పేందుకు ప్రణాళిక రూపొందించారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కళాకారులను తీసుకువస్తున్నారు. మూడు రోజుల్లో తొమ్మిది సెషన్లుగా జరిగే చర్చల్లో మొదటి సదస్సును రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్ ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కీలక పారిశ్రామికవేత్తలు, విదేశీ అతిథులు చర్చించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సదస్సు ద్వారా 300 ఎంఒయులు, రూ.3.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ముకేష్ అంబానీ, గౌతమ్ అదానీ, నీతి అయోగ్ వైస్ చైర్మన్ రాజీవ్‌కుమార్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ తదితరులు హాజరవుతున్నారు. ఈ భాగస్వామ్య సదస్సు రాజధాని అమరావతి ప్రాంతానికీ కలిసి రానుంది. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు, పర్యాటకం, ఐటి రంగాలతో పాటు అందుబాటు ధరల్లో ఉండే గృహ నిర్మాణ రంగ ప్రాజెక్టుల్లో రూ.40,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టేందుకు దేశ, విదేశాల్లోని 30-40 సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. విశాఖ సదస్సులో అవగాహన ఒప్పందాలు(ఎంఒయు) కుదిరే అవకాశం ఉందని సమాచారం.



ఆర్‌బిఐ అప్పుడే చెప్పింది..

- బంగ్లాదేశ్‌లో స్విఫ్ట్ హ్యాకింగ్‌తో 524 కోట్ల దోపిడీ
- పాతకాలం కంప్యూటర్లతో ఆలస్యమైన అప్‌గ్రేడేషన్



న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ సెంట్రల్ బ్యాంక్ సర్వర్ నుంచి రూ.524 కోట్లు హ్యాకర్లు దోచుకున్న నేపథ్యంలో 2016లో భారతీయ రిజర్వు బ్యాంకు అప్రమత్తమైంది. అంతర్జాతీయ లావాదేవీలకు బ్యాంకులు ఉపయోగించే స్విఫ్ట్ వ్యవస్థలో లోపాలున్నాయని, అదనపు భద్రత ఏర్పాట్లు చేసుకోవాలని భారతీయ బ్యాంకులను హెచ్చరించింది హ్యాకర్లు బంగ్లాదేశ్ సెంట్రల్ బ్యాంక్ సర్వర్‌లో ప్రవేశించి, స్విఫ్ట్ వ్యవస్థ ద్వారా వందల కోట్ల సొమ్మును చిటికెలో విదేశాలకు తరలించారు. ఈ నేపథ్యంలో స్విఫ్ట్ వ్యవస్థను కోర్ బ్యాంకింగ్ వ్యవస్థకు అనుసంధానం చేయాలని ఆర్‌బీఐ దేశీయ బ్యాంకులను ఆదేశించింది. నిజానికి బంగ్లా సెంట్రల్ బ్యాంకు హ్యాకింగ్ జరిగిన సమయంలోనే నీరవ్ మోదీ కుంభకోణం పంజాబ్ నేషనల్ బ్యాంకులో జరుగుతోంది. భారతదేశంలోని చాలా బ్యాంకుల కంప్యూటర్లు అప్‌గ్రేడ్ కాకపోవడంతో వాటిలో స్విఫ్ట్ పనిచేసే అవకాశం లేదు. దాంతో స్విఫ్ట్ ఎంట్రీలు సమాంతరంగా బ్యాంకింగ్ సర్వర్‌లో నమోదుకావడం లేదు. పశ్చిమ దేశాల్లో నేరుగా స్విఫ్ట్ మెసేజ్‌లు పంపడం ఉండదు. బ్యాంకు సర్వరు, స్విఫ్ట్ వ్యవస్థ ఒకేసారి సమాంతరంగా పని చేస్తాయి.

ఎన్నారైగా మారినట్లు బ్యాంకులకు తెలుసు

నీరవ్ మోదీ 2017లోనే భారతీయుడి హోదా నుంచి ఎన్నారైకు మారారు. ఆ విషయాన్ని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వద్ద నమోదు కూడా చేశారు. ఆయన చిరునామా దుబాయ్‌కి మార్చుకున్నారు. ఇవన్నీ తెలిసే బ్యాంకులు తాజాగా నీరవ్ మోదీకి రుణాలు ఇచ్చినట్లు అర్థమవుతోంది. 11,400 కోట్లు ఇచ్చే ప్రసక్తే లేదని నీరవ్ మోదీ చెబుతుండగా, 2జీ కేసు, బోఫోర్స్ కేసు, ఆరుషి కేసులాగే ఈ కేసు కూడా కొట్టివేతకు గురవుతుందని ఆయన తరపు న్యాయవాది విజయ్ అగరాల్ బల్లగుద్ది మరీ చెబుతున్నారు.

బ్యాంకర్లతో ఆర్థిక శాఖ భేటీ

నీరవ్ మోదీ దెబ్బకు పిఎన్‌బికి ఇతర బ్యాంకులకు మధ్య తలెత్తిన చెల్లింపుల వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉంది. పిఎన్‌బి పేరుతో జారీ అయిన బోగస్ ఎల్‌ఒయులతో విదేశాల్లోని ఇతర బ్యాంకుల శాఖల నుంచి నీరవ్ మోదీ 11,400 కోట్ల రూపాయలను కొల్లగొట్టిన విషయం తెలిసిందే. ఈ మొత్తాన్ని ఇప్పుడు పిఎన్‌బి తమకు చెల్లించాలని ఆయా బ్యాంకులు డిమాండ్ చేస్తున్నాయి. ఎల్‌ఒయులు బోగస్‌వికావడం వల్ల తమకు సంబంధం లేదన్న వాదన పిఎన్‌బిఐ తెరపైకి తెచ్చింది. ఈ నేపథ్యంలో బ్యాంకుల మధ్య వివాదం ముదరకుండా సామరస్యంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది.

ఆందోళన వద్దు. ఖాతాదారులకు పిఎన్‌బి భరోసా

స్వయంగా భారత ప్రభుత్వమే అండగా ఉండటం, చాలినంత మూలధనం ఉండటం వల్ల ప్రస్తుత 11,400 కోట్ల రూపాయల స్కామ్ కారణంగా బ్యాంకు భవిష్యత్తు గురించి ఆందోళనపడాల్సిన అవసరం లేదని పిఎన్‌బి తన కస్టమర్లకు భరోసా ఇచ్చింది. ట్విటర్‌లో కస్టమర్లకు భరోసా ఇస్తూ, ప్రభుత్వ బ్యాంకు కావడం, కాసా డిపాజిట్లు భారీగా ఉండటం, 123 ఏళ్ల చరిత్ర, బలమైన బ్రాండ్ ఇమేజ్ బ్యాంకుకున్న సానుకూలతలని వెల్లడించింది.

రూ.4.28 లక్షల కోట్ల పెట్టుబడి హామీలు

- ఉత్తరప్రదేశ్ ఇన్వెస్టర్ సమ్మిట్‌కు అపూర్వ స్పందన

లక్నో: ఉత్తరప్రదేశ్ పెట్టుబడిదారుల సదస్సుకు పారిశ్రామికవేత్తల నుంచి భారీ స్పందన లభించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్) చైర్మన్ ముకేష్ అంబానీ, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ, మహీంద్రా గ్రూప్ చీఫ్ ఆనంద్ మహీంద్రా, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ వంటి పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేల కోట్ల పెట్టుబడి హామీలు గుమ్మరించారు. మొదటి రోజునే రూ.4.28 లక్షల కోట్ల విలువైన 1,045 పెట్టుబడి ఒప్పందాలు జరిగాయని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. .

జియో ద్వారా మరో రూ.10 వేల కోట్లు: అంబానీ

రిలయన్స్ జియో ద్వారా ఉత్తరప్రదేశ్‌లో మరో పది వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్లు ముకేష్ అంబానీ ప్రకటించారు. జియో ద్వారా ఇప్పటికే యుపిలో రూ.20వేల కోట్లు ఇన్వెస్ట్ చేశామని, వచ్చే మూడేళ్లలో మరో రూ.10 వేల కోట్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. వచ్చే రెండు నెలల్లో 2 కోట్ల జియో ఫోన్లను రాష్ట్ర ప్రజల కోసం అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. వచ్చే ఐదేళ్లలో యుపిలోని గ్రూప్ వ్యాపారాల్లో రూ.25,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆదిత్య బిర్లా గ్రూపు చైర్మన్ కుమార్ మంగళం బిర్లా తెలిపారు. కాగా.. యుపిలో ఇంటిగ్రేటెడ్ కన్స్యూమర్ మాన్యుఫాక్చరింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు ఐటిసి ప్రకటించింది. శుద్ధ ఇంధన ఉత్పత్తి సంస్థ అవాడ పవర్.. రూ.10 వేల కోట్ల ఇన్వెస్ట్‌మెంట్‌తో ఉత్తర ప్రదేశ్‌లో 1,600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన చేసింది. అలాగే లక్నో నుంచి టిసిఎస్ వైదొలగబోదని టాటా గ్రూపు చైర్మన్ ఎన్ చంద్రశేఖర్ హామీ ఇచ్చారు. 30వేల సీటింగ్ సామర్థ్యంతో రాష్ట్రంలో టిసిఎస్ భారీ క్యాంపస్‌ను నిర్మించనుందని ఆయన ప్రకటించారు. కాగా ఉత్తర ప్రదేశ్‌లో 200 గదుల మహీంద్రా క్లబ్ ఏర్పాటుకు రూ.200 కోట్ల ఒప్పందం ఆనంద్ మహీంద్ర ప్రకటించారు.

బ్యాంకర్లపై దర్యాప్తు జరపాల్సిందే

సిబిఐకి స్పెషల్ కోర్టు ఆదేశం.. కేసు మూసివేత విజ్ఞప్తికి తిరస్కృతి

న్యూఢిల్లీ : తొలి తరం ప్రైవేట్ విమానయాన సంస్థ పారామౌంట్ ఎయిర్‌వేస్ రుణాల ఎగవేత, ఆర్థిక అక్రమాలకు సంబంధించిన కేసులో పలువురు బ్యాంకు అధికారులకు క్లీన్ చిట్ ఇస్తూ సిబిఐ దాఖలు చేసిన కేసు మూసివేత నివేదికను ప్రత్యేక న్యాయస్థానం తిరస్కరించింది. ఈ కేసులో పారామౌంట్ ఎయిర్‌వేస్ మేనేజింగ్ డైరెక్టర్ త్యాగరాజన్‌తో పాటు పాటు ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ మాజీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం రామదాస్, మరికొందరు అధికారులు కీలక నిందితులుగా ఉన్నారు. ఈ కుంభకోణంలో ఐదు ప్రభు త్వ రంగ బ్యాంకులు 442 కోట్ల రూపాయల మేర మునిగాయి. ఐదు ప్రభుత్వ రంగ బ్యాంకులకు చెందిన 32 మంది అధికారుల ప్రమేయం పాత్ర ఈ కేసులో ఉందనడానికి ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ 32 మంది నిందితులు లేకుండా ఈ కుంభకోణానికి సంబంధించిన కుట్ర, నిధుల మళ్లింపు ఘటనల మధ్య పొంతనకుదర్చడం సాధ్యంకాదని కోర్టు వ్యాఖ్యానించింది.

ఈ కేసులో బ్యాంకర్లపై ఆరోపణలకు సాక్ష్యాలు లేవని, అందువల్ల 2012 లో ఇతర నిందితులకు వ్యతిరేకంగా దాఖలు చేసిన చార్జ్‌షీట్‌నే తుది చార్జ్‌షీట్‌గా స్వీకరించాలని దర్యాప్తు సంస్థ కోర్టును 2014 జూలైలో కోరింది. అయితే కోర్టు ఈ వాదనలను తోచిపుచ్చుతూ, అవినీతి నిరోధక చట్టం కింద బ్యాంకులు, బీమా కంపెనీ ఉద్యోగులను ప్రాసిక్యూట్ చేసేందుకు అనుమతులు తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

- ఈ కేసులో ఆంధ్రాబ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఓరియెంటల్ ఇన్సూరెన్స్‌కు చెందిన ఉద్యోగులు నిందితులుగా ఉన్నారు.

ఇదీ కేసు..

- పారామౌంట్ ఎయిర్‌వేస్ ప్రభుత్వ రంగ చమురు సంస్థల నుంచి ఇంధనం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పెద్ద ఎత్తున (రూ.442 కోట్లు) బ్యాంకు గ్యారంటీలను తీసుకుంది. ఈ బ్యాంకు గ్యారంటీలను కవర్ చేసేందుకు అంతే మొత్తానికి ఒఐసిఎల్ నుంచి క్రెడిట్ ఇన్సూరెన్స్ కవర్ తీసుకుంది.
- చమురు కంపెనీలకు చెల్లింపులో పారామౌంట్ ఎయిర్‌వేస్ విఫలంకావడంతో కంపెనీలు బ్యాంకు గ్యారంటీలను సొమ్ము చేసుకున్నాయి. బ్యాంకులు బీమా కంపెనీ నుంచి సొమ్ము కోసం క్లెయిమ్‌లను దాఖలు చేశాయి.
- ఈ కేసులో పారామౌంట్ ఎండి త్యాగరాజన్, ఒఐసిఎల్ మాజీ సిఎండి రామదాస్‌తోపాటు బీమా కంపెనీ మాజీ డిజిఎం హర్షవర్ధన్, జనరల్ మేనేజర్ నీరజ్‌కుమార్, డిజిఎం చంద్రశేఖర్ టండన్ నిందితులుగా ఉన్నారు.
- బీమా సంస్థ చైర్మన్‌గా రామదాస్ 2005-20101 మధ్య తన అధికారాన్ని దుర్వినియోగం చేసి త్యాగరాజన్‌తో నేరపూరిత కుట్రకు పాల్పడి సుమారు 220 క్రెడిట్ ఇన్సూరెన్స్ పాలసీలను ఎయిర్‌వేస్ సంస్థకు జారీ చేశారు.
- ఈ క్రెడిట్ ఇన్సూరెన్స్ పాలసీలను అడ్డుపెట్టుకొని పారామౌంట్ ఎయిర్‌వేస్.. ఎస్‌బిఐ, బిఒఐ, ఇండియన్ బ్యాంక్, ఆంధ్రాబ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్ నుంచి బ్యాంకు గ్యారంటీలు తీసుకుంది. చమురు కంపెనీల నుంచి ఇంధనం కొనుగోలు, విమానాల లీజు, ఎయిర్‌పోర్ట్‌ల్లో చెల్లించే అద్దెలు.. వగైరాలకు ఈ క్రెడిట్ గ్యారంటీలను ఉపయోగించారు.

కియ.. కమాల్

- ఉత్తమ డిజైన్, సాంకేతిక నైపుణ్యం
- జనవరి నాటికే 'అనంత'లో కార్లు సిద్ధం
- వచ్చే దీపావళికి మార్కెట్‌లోకి విడుదల
- ఆలస్యంగా వచ్చినా... ఆధిపత్యం సాధిస్తాం
- కియ ప్రతినిధుల ప్రకటన
- నేడు అనంత ప్లాంటులో 'ఫ్రేమ్ ఇన్‌స్టలేషన్'
- పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

(బెంగళూరు నుంచి ఆంధ్రజ్యోతి ప్రతినిధి)


బెంగళూరులో ప్రదర్శించిన కియ కార్లు

భారతీయులను ఆకట్టుకునే డిజైన్, అంతర్జాతీయస్థాయి సాంకేతిక పరిజ్ఞానం, ఉత్తమ నైపుణ్యం... వీటన్నింటి సమాహారంగా 'కియ' కార్లు తయారవుతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అనంతపురం జిల్లా పెనుకొండ సమీపంలో ఏర్పాటు చేస్తున్న 'కియ' ప్లాంటులో వచ్చే ఏడాది జనవరి నాటికే కార్లు సిద్ధమవుతాయన్నారు. వీటిని అన్ని రకాలుగా పరీక్షించి... వచ్చే ఏడాది దీపావళి నాటికి మార్కెట్‌లోకి ప్రవేశపెడతామని తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతలో కియ ప్లాంటులో 'ఫ్రేమ్ ఇన్‌స్టలేషన్' ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు తమ కార్ల ప్రత్యేకతలు, అనంతపురం ప్లాంటు విశేషాలను బెంగళూరులో మీడియాకు వివరించారు. కార్ల డిజైన్ విషయంలో భారతీయ యువతను దృష్టిలో పెట్టుకున్నామని తెలిపారు. "సెడాన్, ఎస్‌యూవీ, కాంపాక్ట్ మోడళ్లను అనంత ప్లాంటులో తయారు చేస్తాం. ఇంజన్ నుంచి పెయింటింగ్ దాకా మొత్తం పనులు అక్కడే జరుగుతాయి. మూడేళ్లలో ఎలక్ట్రిక్ కారును కూడా తయారు చేస్తాం" అని ప్రకటించారు. అనంత ప్లాంటులో 110 కోట్ల డాలర్ల పెట్టుబడి పెడుతున్నామని... ఏటా 3 లక్షల కార్లను తయారు చేయగల సామర్థ్యం ఉంటుందని చెప్పారు. "ప్రపంచవ్యాప్తంగా కియ కార్లకు డిమాండ్ ఉన్నా.. భారత్ మార్కెట్లోకి ఇప్పటిదాకా అడుగు పెట్టలేదు. మారుతీ, హ్యూండయ్‌తోపాటు జపాన్ కార్ల కంపెనీలు ఇండియన్ మార్కెట్లో పాతుకు పోయాయి. మేం ఆలస్యంగా వస్తున్నప్పటికీ... ఆధిపత్యం సాధిస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.

బాబు భేష్

ముఖ్యమంత్రి చంద్రబాబుపై కియ ప్రతినిధులు ప్రశంసల వర్షం కురిపించారు. పెట్టుబడులను ఆకట్టుకోవడంలో ఆయన దిట్టగా అభివర్ణించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెడతామని ప్రతిపాదనలు ఇచ్చిన వెంటనే... చకచకా అన్ని రకాల అనుమతులు, భూకూటాయింపులు జరిపారని చెప్పారు. ఆ వెంటనే త్వరితగతిన కార్ల ఉత్పత్తిని చేపట్టాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచిందన్నారు. అందువల్ల భూమి పూజను అట్టహాసంగా చేయలేకపోయామన్నారు. ఇప్పుడు ఫ్రేమ్‌ల బిగింపును మాత్రం కాస్త ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యామని తెలిపారు. ప్రస్తుతం హ్యూండయ్ (కియ అనుబంధ సంస్థ) డీలర్లతో సహా.. కొత్తగా డీలర్ల వ్యవస్థను ఏర్పాటు చేస్తామని కియ స్పష్టం చేశారు.

కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వస్తు సేవా పన్నుపై కియ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడైనా 10 శాతం మాత్రమే పన్ను ఉంటుందని... భారత్‌లో ఏకంగా 33శాతం దాకా ఉంటోందని వాపోయారు. దీనివల్ల భారతీయ మార్కెట్‌లో ఎక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అనంతపురంలో తయారు చేసిన కార్లను ఇండియా మార్కెట్‌కే పరిమితం చేస్తామన్నారు.

భూషణ్ స్టీల్ రేసులో టాటా, జెఎస్‌డబ్ల్యు

భూషణ్ పవర్ అండ్ స్టీల్ కోసం బ్రిటన్‌కు చెందిన లిబర్టీ హౌజ్ వేసిన బిడ్‌ను రుణసంస్థల కమిటీ తిరస్కరించింది. దీంతో ప్రస్తుతం టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యు మాత్రమే రేసులో మిగిలాయి. భారీ ఎత్తున అప్పులు నష్టాలతో ఖాయిలాపడిన భూషణ్‌స్టీల్ అండ్ పవర్‌పై దివాలా చట్టాల కింద కేసులు నమోదయ్యాయి. ఎన్‌సిఎల్‌టి ఆదేశాల మేరకు ఈ సంస్థను విక్రయించేందుకు నిర్ణయించగా, టేకోవర్ చేసేందుకు ఉక్కు దిగ్గజాలు పోటీపడుతున్న విషయం తెలిసిందే. బిడ్‌ల స్వీకరణకు ఫిబ్రవరి 8 ఆఖరు తేదీ కాగా లిబర్టీ హౌజ్ నుంచి తమకు గడువు తర్వాత బిడ్స్ అందినట్టు క్రెడిటార్స్ కమిటీ వెల్లడించింది. ప్రస్తుతం టాటా స్టీల్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్స్ బిడ్స్‌ను నిపుణుల బృందం పరిశీలిస్తుంది. భూషణ్ పవర్ అండ్ స్టీల్ రుణాల మొత్తం 45,000 కోట్ల రూపాయలుంది. అనధికార వివరాల ప్రకారం, భూషణ్ పవర్ అండ్ స్టీల్‌ను సొంతం చేసుకునేందుకు రుణసంస్థలకు అప్‌ఫ్రంట్ 17000 కోట్ల రూపాయలను చెల్లించడంతో పాటు మరో 7200 కోట్లను కంపెనీ కార్యకలాపాల పునరుద్ధరణకోసం వెచ్చించేందుకు టాటా స్టీల్ ముందుకు వచ్చినట్టు తెలిసింది. జెఎస్‌డబ్ల్యు 11000 కోట్ల రూపాయలను రుణ సంస్థలకు ఆఫర్ చేయడంతో పాటు మరో 2000 కోట్ల రూపాయలను కంపెనీలో పెట్టుబడి కోసం సిద్ధంగా ఉన్నట్టు తెలిపింది. రెండు బిడ్స్‌లో ప్రస్తుతం టాటా స్టీల్ బిడ్ ఆకర్షణీయంగా ఉన్నట్టు చెబుతున్నారు. మార్చి 6న క్రెడిటార్స్ కమిటీ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

ఐడియా క్యుఐపి ఇష్యూ ధర రూ.82.50

న్యూఢిల్లీ: ప్రముఖ టెలికాం సంస్థ ఐడియా సెల్యులార్.. క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యుఐపి) ద్వారా గరిష్ఠంగా రూ.3,500 కోట్లు సేకరించాలనుకుంటోంది. క్యుఐపి ఇష్యూలో ఒక్కో షేరును రూ.82.50కి విక్రయించాలని కంపెనీ క్యాపిటల్ రైజింగ్ కమిటీ నిర్ణయించిందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఐడియా పేర్కొంది. ఈ ఇష్యూలో భాగంగా సంస్థ 42.42 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించనుంది. ఐడియాపై నియంత్రణాధికారం కలిగిన షేర్‌హోల్డర్లు బిర్లా టిఎంటి, ఎలైన్ ఇన్వెస్ట్‌మెంట్స్, ఓరియానా ఇన్వెస్ట్‌మెంట్స్ కలిసి ఈమధ్యే రూ.3,250 కోట్ల పెట్టుబడులు చొప్పించారు. క్యుఐపి తర్వాత సంస్థలో వీటి వాటా ప్రస్తుతమున్న 42.4 శాతం నుంచి 47.2 శాతానికి పెరగనుంది.

కెనరా బ్యాంకు నూతన ఇడిగా దేబశిష్ ముఖర్జీ

బెంగళూరు (ఆంధ్రజ్యోతి): కెనరాబ్యాంకు నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా దేబశిష్ ముఖర్జీ నియమితులయ్యారు. పంజాబ్ నేషనల్ బ్యాంకులో 1994లో ఫైనాన్స్ అనలిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించిన ముఖర్జీ.. 2006లో యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా చేరారు. ఆ బ్యాంకులో వివిధ హోదాల్లో కోల్‌కతా, బిహార్‌లలో సేవలందించారు. అదే బ్యాంకులో 2012లో జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందారు. కార్పొరేట్ క్రెడిట్ విభాగంలో అపార అనుభవం గడించారు. నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముఖర్జీకి బెంగళూరులోని కెనరాబ్యాంకు ప్రధాన కార్యాలయంలో బుధవారం ఘన స్వాగతం లభించింది.

అమెరికన్ గ్రీన్ కార్డు కోసం ఇబి-5 ఇమ్మిగ్రేషన్ ఇన్వెస్ట్ ప్రోగ్రామ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అమెరికాలో శాశ్వత నివాసం కోసం గ్రీన్ కార్డు పొందాలనుకునే భారతీయులకు ఇబి-5 ఇమ్మిగ్రేషన్ ఇన్వెస్ట్ ప్రోగ్రామ్ చక్కని అవకాశమని న్యూయార్క్ ఇమ్మిగ్రేషన్ ఫండ్ (ఎన్‌వైఐ ఫండ్) ప్రతినిధి అరుణ్ నందా తెలిపారు. బుధవారంనాడిక్కడ జరిగిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇబి-5 ప్రోగ్రామ్ ద్వారా గ్రీన్‌కార్డు పొందగోరే వారు ఎన్‌వైఐ ఫండ్ ద్వారా ఏదేని అమెరికన్ ప్రాజెక్టులో 5 లక్షల డాలర్లు (మన కరెన్సీలో దాదాపు రూ.3.25 కోట్లు) పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. కనీసం పది మంది అమెరికన్లకు ఉద్యోగాలు కల్పించాలి. తద్వారా దరఖాస్తుదారుకు, వారి కుటుంబ సభ్యులకు (జీవితభాగస్వామితోపాటు పెళ్లికాని 21 ఏళ్లలోపు పిల్లలందరికీ) గ్రీన్ కార్డు పొందేందుకు అర్హత లభిస్తుంది. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ గ్రీన్ కార్డు పథకంపై అవగాహన కల్పించేందుకు గురువారం హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో సదస్సును నిర్వహించనున్నారు. ఈ సెమినార్‌లోకి ప్రవేశం ఉచితమే అయినప్పటికీ ఔత్సాహికులు ie@crossborders.inకు మె యిల్ చేసి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. పలు వాణిజ్య, పారిశ్రామిక మండళ్లకు చెందిన ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొననున్నట్లు క్రాస్ బార్డర్ ప్రతినిధి దులం భాస్కర్ తెలిపారు. ఎన్‌వైఐ ఫండ్‌కు క్రాస్‌బార్డర్ భారత భాగస్వామిగా వ్యవహరిస్తోంది.

తెలంగాణలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ సేవలు

- హైదరాబాద్‌లో తొలి శాఖ ప్రారంభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఐడిఎఫ్‌సి బ్యాంక్ తెలంగాణలో బ్యాంకింగ్ సర్వీసులను ప్రారంభించింది. ఇందులో భాగంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన తొలి శాఖను బుధవారం బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అవతార్ మోంగా, పర్సనల్ బ్యాంకింగ్ హెడ్ అమిత్ కుమార్ ప్రారంభించారు. దేశంలో ఇది 130వ బ్యాంక్ శాఖ. ఈ సందర్భంగా అవతార్ మోంగా, అమిత్ విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలోని 750 ప్రాంతాల్లో మైక్రో ఎటిఎలు, 182 ఆధార్ ఆధార్ పే మర్చంట్ పాయింట్ల ద్వారా బ్యాంకింగ్ సర్వీసులు అందిస్తున్నామని చెప్పారు. తాజాగా ప్రారంభించిన శాఖ ద్వారా పూర్తి స్థాయి బ్యాంకింగ్ సేవలు అందిస్తామన్నారు. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ అథెంటికేషన్ విధానంతో నాలుగు నిమిషాల వ్యవధిలోనే సేవింగ్స్ ఖాతాను కస్టమర్లకు ఇవ్వనున్నామని తెలిపారు. వచ్చే ఆరు నెలల కాలంలో హైదరాబాద్‌లో మరో నాలుగు శాఖలను ప్రారంభించాలనుకుంటున్నామని అవతార్ మోంగా చెప్పారు. వేతనాలు పొందుతున్న వారు, వ్యాపారులు, చిన్న వ్యాపారులకు అవసరమైన అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నామని అమిత్ కుమార్ తెలిపారు. బ్యాంకింగ్ సేవలను మరింత సులభతరం చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తున్నామన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై బ్యాంక్ 7.5 శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. కరెంట్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, ప్రాపర్టీ తనఖాపై రుణాలు, వ్యాపార రుణాలు ఇవ్వడంతోపాటు వెల్త్‌మేనేజ్‌మెంట్ సర్వీసులు, ట్రేడ్, క్యాష్, ఫారెక్స్ సొల్యూషన్లను ఈ బ్యాంకు అందిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా బ్యాంక్ కస్టమర్ల సంఖ్య 24 లక్షల వరకు ఉంది. 61 ఎటిఎంలు, 356 బిజినెస్ కరెస్పాండెంట్ శాఖలు, 13,070 మైక్రో ఎటిఎంలు, 3,423 ఆధార్ పే మర్చంట్ పాయింట్ల ద్వారా కస్టమర్లకు ఐడిఎఫ్‌సి బ్యాంక్ బ్యాంకింగ్ సేవలు అందిస్తోంది.


సమావేశంలో పాల్గొన్న అవతార్ మోంగా, అమిత్ కుమార్

రెనో క్విడ్

సూపర్ హీరో ఎడిషన్ కార్లు

హైదరాబాద్ : రెనో ఇండియా భారత మార్కెట్లోకి మరో ఎంట్రీ లెవల్ స్మాల్ కారును విడుదల చేసింది. క్విడ్ సూపర్ హీరో ఎడిషన్ పేరుతో మార్వెల్‌తో కలిసి విడుదల చేసిన ఈ కార్లను రూ.9,999 చెల్లించి అమెజాన్.ఇన్‌లోని రెనో ఇండియా బ్రాండ్ స్టోర్‌లో మాత్రమే బుక్ చేసుకోవాలి. మాన్యువల్, ఎటిఎం ఆప్షన్స్‌లో లభించే ఈ లిమిటెడ్ కార్ల ఇంజన్ సామర్థ్యం 1.0 లీటర్లు.

మార్వెల్ సూపర్ హీరోస్, ఐరన్ మాన్ అండ్ కెప్టెన్ అమెరికా పేరుతో రెండు వెర్షన్లలో ఈ లిమిటెడ్ ఎడిషన్ కార్లు లభిస్తాయి. అత్యాధునిక ఫీచర్లతో ముంబై, చెన్నైలోని రెనో ఇండియా డిజైన్ స్టూడియోస్‌లో ఈ లిమిటెడ్ వెర్షన్ కార్లను డిజైన్ చేసినట్టు తెలిపింది.



డిస్నీ ఇండియా కంట్రీ హెడ్ అభిషేక్ మహేశ్వరితో కలిసి రెనో క్విడ్ సూపర్ హీరో ఎడిషన్ కారును విడుదల చేస్తున్న రెనో ఇండియా సిఇఒ, ఎండి సుమిత్ సహాని

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
33844.86	10397.45	30585	38180	64.76	64.98
141.27 ↑	37.05 ↑	200 ↓	130 ↓	↓	↓

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

పవన్ హన్స్‌ను కొనేవారే లేరు!

వచ్చే 2-3 నెలల్లో మళ్లీ టెండర్

న్యూఢిల్లీ: హెలికాప్టర్ సేవల సంస్థ పవన్‌హన్స్‌లో ప్రభుత్వ వాటా విక్రయానికి ఆదరణ కరువైంది. పెట్టుబడుల ఉపసంహరణ (డిజినెస్ట్‌మెంట్) ప్రక్రియలో భాగంగా సంస్థలో ప్రభుత్వానికున్న 51 శాతం వాటాను అమ్మకానికి పెట్టగా.. కొనేందుకు ఎవరూ ముందుకు రాలేదు. వచ్చే 2-3 నెలల్లో కేంద్రం మళ్లీ బిడ్డింగ్‌లు ఆహ్వానించే అవకాశం ఉంది. పవన్ హన్స్‌లో పౌర విమానయాన శాఖకు 51 శాతం, ప్రభుత్వ రంగ ఇంధన ఉత్పత్తి సంస్థ ఒఎన్‌జిసికి 49 శాతం వాటా ఉంది. విమాన శాఖకు చెందిన వాటాతోపాటు సంస్థ నియంత్రణాధికారాన్ని ప్రైవేట్ వర్గాల చేతికి అప్పగించాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం దేశీయ, విదేశీ ప్రైవేట్ సంస్థల నుంచి గత ఏడాదిలో బిడ్లను ఆహ్వానించింది. అయితే, కేవలం ఒకే బిడ్ అర్హత పొందిందని పౌర విమానయాన మంత్రి అశోక్ గజపతి రాజు వెల్లడించారు. నిబంధనల ప్రకారం.. ఒకే బిడ్ దాఖలైనప్పుడు పెట్టుబడులను ఉపసంహరించుకోలేమని, మళ్లీ బిడ్లను ఆహ్వానించడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. మరో రెండు మూడు నెలల్లో కొత్తగా బిడ్లను ఆహ్వానించవచ్చని, ఎక్కువ సంస్థలను ఆకర్షించాలంటే టెండర్ షరతులను కొంత సడలించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.



ఎఐలో విక్రయించే వాటాపై ఏ నిర్ణయం తీసుకోలేదు: రాజు

త్వరలో ప్రైవేటీకరించనున్న ఎయిర్ ఇండియాలో ఎంత వాటా విక్రయించాలనేదానిపై ఇంకా ఏం నిర్ణయం తీసుకోలేదని పౌర విమానయాన మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. ప్రస్తుతం పన్ను చెల్లింపుదారుల సొమ్ముపై మనుగడ సాగిస్తున్న ఈ ప్రభుత్వ రంగ విమానయాన సంస్థను ప్రైవేటీకరించాలన్న ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ గత ఏడాదిలోనే ఆమోదం తెలిపింది. సంస్థలో వాటా విక్రయానికి సంబంధించి విధివిధానాల రూపకల్పనకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది కేంద్రం. ఎయిర్ ఇండియాలో మెజారిటీ వాటా (51 శాతం) ప్రైవేట్ సంస్థలకే బదిలీ చేయనున్నట్లు ఈ నెల తొలినాళ్లలో విమాన శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా తెలిపారు.



మరిన్ని దివాలా పిఎస్‌యుల ప్రైవేటీకరణ : నీతి ఆయోగ్

దివాలా తీసిన ప్రభుత్వ రంగ సంస్థల(పిఎస్‌యు) ప్రైవేటీకరణకు సంబంధించి మరో జాబితాను రూపొందిస్తున్నట్లు నీతి ఆయోగ్ సిఇఒ అమితాబ్ కాంత్ తెలిపారు. ప్రైవేటీకరించాల్సిన అవసరమున్న పిఎస్‌యులకు సంబంధించి ఇప్పటికే నాలుగు జాబితాలను కేంద్రానికి పంపామని, ఐదో జాబితాపై కసరత్తు జరుగుతోందన్నారు. ఆరు, ఏడో జాబితాను కూడా తయారు చేయనున్నట్లు కాంత్ వెల్లడించారు. దివాలా పిఎస్‌యుల వ్యాపార నిర్వహణ సామర్థ్యాన్ని పరిశీలించి వాటిలో ప్రైవేటీకరించాల్సిన వాటి జాబితా రూపొందించాలని ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఒ) నీతి ఆయోగ్‌కు బాధ్యతలు అప్పగించింది.

కాగా, ఇప్పటికే 40 సంస్థల పేర్లను సూచించింది. ఈ సంస్థల్లో వ్యూహాత్మక వాటాల విక్రయంపై పెట్టుబడుల, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ డిపార్ట్‌మెంట్ (దీపం) కసరత్తు చేస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం(2018-19) పిఎస్‌యుల్లో వాటాల విక్రయం ద్వారా రూ.80,000 కోట్లు సమీకరించాలని కేంద్ర ఆర్థిక శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. మార్చి 31తో ముగియనున్న 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.72,500 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఇప్పటికే టార్గెట్‌ను మించి (రూ.లక్ష కోట్లు) సేకరించగలిగింది.

జియోక్స్ ‘డ్యుయోపిక్స్ ఎఫ్9’

ధర రూ.6,499



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): మొబైల్ ఫోన్ల కంపెనీ జియోక్స్ మొబైల్స్ సరికొత్త స్మార్ట్‌ఫోన్ డ్యుయోపిక్స్ ఎఫ్9ను మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ధర 6,499 రూపాయలు. 2.5 కర్వ్‌డ్ డిస్‌ప్లేతో కూడిన ఐదు అంగుళాల హెచ్‌డి ఐపిఎస్ డిస్‌ప్లే, 8 ఎంపి వెనుక కెమెరా, 1జిబి రామ్, 16 జిబి ఇంటర్నల్ మెమరీ, 1.3 గిగాహెట్జ్ క్వాడ్‌కోర్ ప్రాసెసర్, 2500 ఎంఎహెచ్ బ్యాటరీ, డ్యూయల్ సిమ్, డ్యూయల్ ఫ్రంట్ కెమెరావంటి ఫీచర్లు ఈ ఫోన్‌లో ఉన్నాయని కంపెనీ సిఇఒ దీపక్ కబూ తెలిపారు.

బులియన్



బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,480	---	31,470	30,250	30,580
క్రితం ముగింపు	31,590	31,350	---	31,300	30,730
22 క్యారెట్లు	29,150	---	28,950	28,980	29,120
క్రితం ముగింపు	29,250	29,100	---	28,940	29,270
వెండి (కిలో)	39,400	---	39,400	39,400	41,300
క్రితం ముగింపు	39,400	39,700	---	39,500	41,400

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్




హైదరాబాద్	75.00	విజయవాడ	79.00
కరీంనగర్	76.00	గుంటూరు	79.00
వరంగల్	77.00	ఒంగోలు	81.00
మహబూబ్‌నగర్	75.00	చిత్తూరు	72.00
కర్నూలు	75.00	నెల్లూరు	75.00
విశాఖపట్నం	80.00	అనంతపురం	72.00
గోదావరి	78.00		

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.15 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	355.00	చిత్తూరు	403.00
వరంగల్	357.00	చెన్నై	410.00
విజయవాడ	375.00	నమక్కల్	395.00
గోదావరి	375.00	బెంగళూరు	395.00
విశాఖపట్నం	375.00	ముంబై	400.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)



కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	59.03	68.44
పౌండ్	82.56	95.75
యూరో	72.76	84.39
ఆస్ట్రేలియా డాలర్	46.39	53.66
బహ్రెయిన్ దినార్	159.85	183.17
కువైట్ దినార్	179.03	222.85
ఒమని రియాల్	156.54	179.08
సౌదీ రియాల్	15.69	18.60
సింగపూర్ డాలర్	44.73	52.98
యుఎఇ దిరమ్	16.06	18.78

ఐటి షేర్ల ఊతం



సెన్సెక్స్ 141 పాయింట్లు అప్

ముంబై : పిఎన్‌బి స్కామ్ దెబ్బతో తిరోగమనంలో పడిన మార్కెట్లను బుధవారం ఐటి షేర్లు ఆదుకున్నాయి. నాస్కామ్ ప్రకటించిన ఇండస్ట్రీ ఔట్‌లుక్ ప్రోత్సాహకరంగా ఉండటంతో ఐటి షేర్లలో కొనుగోళ్లు జోరుగాసాగాయి. ఆటుపోట్ల మధ్య సెన్సెక్స్ 141 పాయింట్ల లాభంతో 33844 పాయింట్ల వద్ద ముగిసింది. పిఎస్‌యు బ్యాంకు స్టాక్స్ కూడా కోలుకున్నాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 33911 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. ప్రాఫిట్ బుకింగ్ కారణంగా మళ్లీ 33702 పాయింట్ల కనిష్ఠ స్థాయిని తాకినప్పటికీ ఆఖరులో మళ్లీ కోలుకుంది. గత మూడు రోజుల్లో సెన్సెక్స్ నికరంగా 593 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ 37 పాయింట్ల లాభంతో 10397 వద్ద క్లోజైంది. ఇంట్రాడేలో నిఫ్టీ 10426-10349 పాయింట్ల మధ్య కదలాడింది. ఐటి షేర్లతో పాటు టెక్నాలజీ, ఎఫ్‌ఎంసిజి, ఆయిల్ అండ్ గ్యాస్, ఇన్‌ఫ్రా, షేర్లకూ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఆసియా మార్కెట్లు లాభాల్లో ఉండడం, ముడి చమురు ధర కింది చూపులు చూడటం భారత మార్కెట్‌కు కలిసొచ్చింది. ఈ నెల డెరివేటివ్స్ సెటిల్‌మెంట్‌కు గురువారం ఆఖరి రోజు కావడంతో స్పెక్యులేటర్లు షార్ట్ కవరింగ్‌కు దిగడం ఇండెక్స్‌లను ముందుకు నడిపించింది. అయితే ముందు ముందు ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల పెంపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బ తీసే ప్రమాదం ఉందని మార్కెట్ వర్గాల అంచనా.

పిఎన్‌బి ఇన్వెస్టర్లకు రూ.10,900 కోట్ల నష్టం

నీరవ్ మోదీ కుంభకోణంతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) షేర్లలో ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్లు గత ఐదు సెషన్లలో రూ.10,900 కోట్లు నష్టపోయారు. బుధవారం కొద్దిగా కోలుకున్నా ఈ షేర్లలో ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్లు ఇంకా నష్టాల్లోనే ఉన్నారు. గత వారం రోజుల్లో ఈ షేర్లు 28 శాతం నష్టపోయాయి.

బిఎస్ఇలో బుధవారం ఒక దశలో పిఎన్‌బి షేర్ల నాలుగు శాతం వరకు నష్టపోయింది. చివరికి కొద్దిగా కోలుకుని 0.47 శాతం స్వల్ప లాభంతో రూ.117.10 వద్ద ముగిసింది.

గీతాంజలి షేర్లు ఢమాల్

పిఎన్‌బి కుంభకోణంతో సంబంధం ఉన్న మెహుల్ చోక్సీ నాయకత్వంలోని గీతాంజలి జెమ్స్ కంపెనీ షేర్లలో అమ్మకాల హోరు బుధవారమూ కొనసాగింది. బిఎస్ఇలో ఈ కంపెనీ షేరు 9.85 శాతం నష్టంతో రూ.27.45 వద్ద ముగిసింది. గతంలో ఎన్నడూ గీతాంజలి జెమ్స్ షేరు ఇంత కనిష్ఠ స్థాయికి పడిపోలేదు. దీంతో ఈ కంపెనీ షేర్లలో ఇన్వెస్ట్ చేసిన మదుపరులు గత ఆరు సెషన్లలో 56 శాతం నష్టపోయారు. ప్రస్తుతం ఈ కంపెనీ కౌంటర్‌లో అమ్మేవాళ్లే తప్ప కొనేవాళ్లు కనిపించడం లేదు.

ఈరోస్ ఇంటర్నేషనల్ షేర్లకు గిరాకీ

ఈరోస్ ఇంటర్నేషనల్ ఈక్విటీలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఐదు శాతం వాటా తీసుకుంటోందన్న వార్తలతో ఆ కంపెనీ షేర్లకు మంచి గిరాకీ ఏర్పడింది. దీంతో బిఎస్ఇలో ఈ కంపెనీ షేరు ఒక దశలో 10.77 శాతం వరకు లాభపడింది. చివరకు 4.63 శాతం లాభంతో రూ.206.85 వద్ద ముగిసింది.

టెక్ వ్యూ

ముగింపు అనిశ్చితం

నిఫ్టీ 60 పాయింట్లకు పైగా మరోసారి పాజిటివ్‌గానే ప్రారంభమైనా డే గరిష్ఠ స్థాయిలో నిలదొక్కుకోలేక రియాక్షన్‌లో పడింది. కాని మద్దతు స్థాయి 10300 పైన బలమైన రికవరీ సాధించి చివరికి 37 పాయింట్లు లాభంతో డే గరిష్ఠ, కనిష్ఠ స్థాయిలకు నడుమ ముగిసింది. ఇది సైడ్‌వేస్ ధోరణికి సంకేతం. ఇప్పటికీ ఇండెక్స్ 20, 50 డిఎంఏల కన్నా దిగువనే ఉంది. 100 డిఎంఎ వద్ద పరీక్షకు సమాయత్తం అవుతోంది.

బుధవారం స్థాయిలివే...

నిరోధం : 10500 **మద్దతు :** 10300

- మరింత రికవరీ బాట పడితే నిరోధ స్థాయి 10500 కన్నా పైన బలంగా క్లోజ్ కావాలి. తదుపరి టార్గెట్ 10600.
- ప్రధాన మద్దతు స్థాయి 10300. భద్రత కోసం ఈ స్థాయిలో రికవరీ తప్పనిసరి. అంతకన్నా దిగువన క్లోజయితే స్వల్పకాలిక కరెక్షన్‌లో పడుతుంది. ప్రధాన మద్దతు స్థాయి 10000.
- బ్యాంక్ నిఫ్టీ నిఫ్టీ 25000 కన్నా స్వల్పంగా దిగువన ఉంది. స్వల్పకాలిక అప్‌ట్రెండ్ కోసం బలమైన క్లోజింగ్ అవసరం.

■ వి.సుందర్ రాజా

ఆస్ట్రో వ్యూ

ముగింపు నిస్తేజం

తిథి : ఫాల్గుణ శుద్ధ సప్తమి **నక్షత్రం :** భరణి, కృత్తిక

రోహిణి, హస్త, శ్రవణ నక్షత్ర జాతకులు, వృషభ, కన్య రాశులవారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ : 10397.45 (+37.05) 10,397.45

ట్రెండ్ మార్పు వేళలు : మధ్యాహ్నం 1.32 గంటలు

ధోరణి : గ్రహగతులను బట్టి మెరుగ్గా ప్రారంభమై ఉదయం 11.55 గంటల వరకు అదే ధోరణిని ప్రదర్శిస్తూ తదుపరి చివరి నిస్తేజంగా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్ లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 11.45 గంటల సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 12.30 గంటల తర్వాత ఎటిపి కన్నా దిగువకు వస్తే షార్ట్ పొజిషన్లు తీసుకుని ముగింపు సమయంలో క్లోజ్ చేసుకోవాలి.

నిరోధం : 10440, 10475

మద్దతు స్థాయిలు : 10320, 10285

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinanciala strologer.blogspot.in

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ACI INFOCOM 4.84(4.84)255
AGRO TECH FO 617.65(626.7)3162
AISHWARYA TE 6.37(6.37)4882
ALPHAGEO (I) 816.2(818.05)1047
ALU FLUORIDE 108.3(112.95)16513
AMAR RAJA BA 797.2(807.3)14315
ANDHRA BANK 45.8(46.6)159047
ANDHRA CEMEN 10.97(11.05)18361
ANDHRA PETRO 57.8(56.95)52136
AVANTI FEEDS 2336(2315.3)7433
B.N.RATHI SE 40.05(40.3)2367
BALAJI AMINE 653.4(662.2)2862
BAMBINO AGRO 242.95(243.65)211
BARTRONICSIN 12.87(13.01)3236
BHAGIRA.CHEM 293.15(285.9)2001
BHAGYA INL 42.75(43.75)14983
BHARATFIN 972.2(988.45)19924
BNR UDYOG 32.4(32.5)41
CIL SECURITS 29.85(30.9)433
COROM INTER 508.2(511.25)3674
CUBEX TUBING 23.35(22.25)2200
CYBERMATE 3.25(3.1)34492
CYIENT 630.15(612.95)9866
DANLAW TECH. 65.35(67.05)21358
DECAN CEMENT 564.35(565.9)782
DECCAN POLYP 3(3)40
DHAN ROTO SP 53.55(51)9220
DR.REDDY'S 2168.8(2162.15)35276
EMPEE SUGARS 4.13(4.21)7480
EVEREST ORG. 140.65(137.75)2569
FACOR ALLOYS 3.17(3.28)165040
FIRSTOBJ 13.85(13.85)51
GATI LTD. 113.3(112.65)69420
GAYATRI BIO 9(9.95)800
GAYATRI PROJ 214.6(215.95)8075
GENNEX LAB 4.26(4.44)240697
GRANULES (I) 114.7(116.25)98916
GVK POWERINF 16.75(17.45)804585
HBL P SYS 55.65(55.65)49056
HERITGFOOD 679.25(684.9)1118
HIND.FLUROCA 14(14.73)500
I.C.S.A. IND 3.51(3.69)5951
IKF TECHNO .72(.75)123727
INCAP LTD. 92(93.95)1483
IPAPPM 312.25(314.9)6633
KCP LTD 127.3(127.35)7252
KERNEX MICRO 42.1(43)1023
KNR CONST 297.75(307.8)9867
KREBS BIOCHM 153.65(155.05)3331
LANCO INFRA 1.2(1.15)1217808
MOSCHIP SEMI 33.15(33.65)58781
MSR INDIA 45.7(43.6)7437
N C L IND. 232.15(233.9)3441
NACLIND 43.1(43.75)8476
NATCO PHARM 776.9(784.95)28425
NCC 123.4(123.75)313226
NEHA INTER. 7.7(7.75)4953
NETTLINX LTD 82.8(86.05)30894
NEULAND LAB. 703.25(717)992
PADMALAYA TE 4.95(5)14178
PALRED 95.05(93.2)2406
PANYAM CEMEN 48.15(48.35)7187
PENNAR STEEL 59.25(61.75)46057
PFL INFOTECH 9.72(10.23)5903
PHYTOCHEM I. 65.6(64.95)3399
PITTI LAMIN. 91.1(92.55)8473
POKARNA LTD 210.7(211.95)3059
PRAJAY ENGS. 12.9(12.3)34489
REG.CERAMIC 5.92(5.69)425
RESTILE CER. 7(7)1286
SAGAR CEM. 961.15(972.5)202
SAMKRG PIST. 300(298.1)6216
SAMPRE NUTRI 53.3(56)1729
SANGHI IND. 112.4(113.55)17033
SATVAH.ISPAT 21.15(19.25)12406
SAVEN TECHNO 19.9(19.6)51
SMPL 1.37(1.43)12502
SURANATP 5.17(5.43)13513
SURYACHAKRA 1.2(1.26)44083
SURYAMBA SP 74.05(76.85)650
SURYAVA SPIN 6.1(6.39)2010
SURYLAK.COTT 80.5(81.05)4933
SUVEN LIFE S 190.45(191.1)28687
TAJ GVK HOTL 164(163.5)3200
TANLA 30.6(30.7)17855
TRANSCORP IN 34.7(33.1)22609
VIJAY TEXTIL 53(51.25)576
VIMTA LABS 205.9(204.55)2065
VIRAT CRANE 50(52.5)3066
VIRINCHI 117.45(117.2)35038
VISAKA IND. 677.15(670.55)10446
VISTA PHARMA 41.5(42.3)41283
VIVIMED LABS 78.05(79.6)63967
VST INDUS. 3199.6(3300)692
WATERBASE 310.5(313.8)143698

ఎన్ఎస్ఇ-500 (NSE)

షేర్ ప్రస్తుత, క్రితం ముగింపు ధర, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 607.7(629.05)9095
AARTIIND 1167.25(1169.95)19661
ABAN 168.75(171.35)623932
ABB 1511.4(1509.3)25117
ABFRL 149.75(151.85)123154
ABGSHIP 10.8(11.35)50553
ACC 1645.25(1640.35)322498
ADANIENT 197.4(198)4152954
ADANIPORTS 395.6(394.9)1800533
ADANIPOWER 31.35(31.35)6596991
ADANITRANS 203.45(197.1)891682
AEGISCHEM 256.65(257.9)90818
AHLUCONT 357.2(344.95)47713
AIAENG 1461.45(1441.5)18004
AJANTPHARM 1356.45(1323.85)237837
AKZOINDIA 1800.65(1798)1464
ALBK 52.45(51.7)6542974
ALLCARGO 177(177.85)148170
ALOKTEXT 3.1(3.15)1934777
AMARAJABAT 795.25(806.4)270748
AMBUJACEM 261.7(263.7)6498774
AMTEKAUTO 23.85(24.85)903878
ANANTRAJ 56.75(56.1)749044
ANDHRABANK 45.7(46.6)2617792
APARINDS 772.05(782.5)14841
APLLTD 560.85(571.05)28100
APOLLOHOSP 1211.2(1199.25)640761
APOLLOTYRE 262.15(264.7)1935835
ARVIND 398.35(396.25)1385861
ASHIANA 171.8(172.85)59061
ASHOKA 220.6(222.65)49300
ASHOKLEY 132.35(133.4)9506894
ASIANPAINT 1127.2(1126.4)720563
ASTRAL 761.05(765)10500
ASTRAZEN 1023.95(1027.1)4515
ATUL 2623.4(2626.1)30021
AUROPHARMA 571(574.8)4040988
AVANTIFEED 2344.5(2324.8)46082
AXISBANK 535.8(531.7)4638382
BAJAJ-AUTO 3012.6(3049.85)275688
BAJAJCORP 485.65(484.75)16023
BAJAJELEC 502.85(502.5)104814
BAJAJFINSV 4973.45(5014.3)100845
BAJAJHIND 12.95(12.85)1104527
BAJAJHLDNG 2718.65(2723.15)19881
BALKRISIND 1103.45(1105.55)372221
BALLARPUR 13.35(13.6)836515
BALMLAWRIE 229.9(229.65)43836
BALRAMCHIN 114.35(119.15)6499289
BANKBARODA 145.9(144.8)13511046
BANKINDIA 128.75(129.5)7918645
BASF 2002.7(2027.8)77611
BATAINDIA 704.65(711.55)321261
BBTC 1533.7(1557.15)97659
BEML 1204.6(1222.35)490979
BERGEPAINT 246.35(242.4)225005
BFUTILITIE 439.95(442.65)223528
BGRENERGY 118.75(119.05)35923
BHARATFIN 969.2(988.7)1587155
BHARATFORG 757.55(738.8)1213985
BHARTIARTL 419.65(418.1)4264637
BHEL 91.7(93.05)6127936
BHUSANSTL 49.35(51.75)9273312
BIOCON 579.65(572.45)5859856
BIRLACORPN 903.65(926.85)120364
BLISSGVS 192.75(193.9)40147
BLUEDART 4285.45(4392.1)4150
BLUESTARCO 728.55(724.55)10523
BOMDYEING 280.75(281.95)3607739
BOSCHLTD 19160.05(19398.05)13402
BPCL 447.55(453.05)9163043
BRFL 63.65(64.25)82975
BRIGADE 282.8(282.65)25675
BRITANNIA 4769.75(4734.1)23451
CADILAHC 411.15(409.05)812011
CANBK 311.7(311.25)3381221
CAPF 679(678.2)383311
CARERATING 1386(1388.5)18726
CASTEXTECH 4.9(5.1)1885623
CASTROLIND 193.8(190.1)716724
CCL 281.05(281.8)26870
CEATLTD 1587.2(1601.05)437816
CENTRALBK 66.3(66.3)248234
CENTURYPLY 314(313.55)82280
CENTURYTEX 1171.25(1197)720044
CERA 3272.05(3349.35)2360
CESC 985.4(980.45)444659
CHAMBLFERT 157.9(157.2)541556
CHENNPETRO 358.15(364.5)295979
CHOLAFIN 1381.6(1332.8)289354
CIPLA 597.25(603.45)1409752
CLNINDIA 577.65(580.9)8489
COALINDIA 310.55(310.4)5399556
COLPAL 1080.75(1067.75)443261
CONCOR 1308.9(1290.45)203255
COROMANDEL 507.85(511.1)46571
CORPBANK 32.6(32.4)1754507
COX&KINGS 234.6(236.7)121178
CRISIL 1921.45(1974.85)32046
CUB 172.65(174.15)349690
CUMMINSIND 842.85(850)67869
CYIENT 629.35(614.8)173965
DABUR 334.5(340.7)1312888
DALMIABHA 2829.2(2842.55)64077
DBCORP 327.75(329.35)352216
DBREALTY 54.9(52.3)77611
DCBBANK 166.8(164.95)1507304
DCMSHRIRAM 538.65(534.55)47895
DECCANCE 564.35(565.95)9782
DEEPAKFERT 338.15(349.1)268533
DELTACORP 352.2(356.2)1259800
DEN 104.55(104.05)364242
DENABANK 20.8(20.25)1521745
DHANUKA 641.5(649.7)10898
DHFL 557.35(545.1)2934005
DISHTV 72.9(72.85)2053745
DIVISLAB 1006.75(1013.9)628446
DLF 221(225.1)5996226
DREDGECORP 686.95(691.15)170228
DREDDY 2165.9(2163.6)498005
DYNAMATECH 1617.45(1663.05)5680
ECLERX 1317.3(1317.45)5916
EDELWEISS 258.85(251.35)1553544
EICHERMOT 27365.75(26916.4)36682
EIDPARRY 313.3(319.35)37205
EIHOTEL 172.8(171.85)241668
ELECTCAST 31.4(31.65)161676
ELGIEQUIP 310.05(312.65)8803
EMAMILTD 1053.5(1044.95)131910
ENGINERSIN 163.55(167.2)2695310
EROSMEDIA 206.55(197.85)4184886
ESCORTS 858.25(852.55)1101407
ESSDEE 64.35(65.5)11708
ESSELPACK 275.15(278)21066
EVEREADY 384.95(394.05)23154
EXIDEIND 211(210.95)817084
FCONSUMER 59.9(58.55)2636699
FDC 285.55(285.95)74781
FEDERALBNK 92(91.85)7095263
FINCABLES 703.5(712.75)25669
FINPIPE 627.5(627.25)21752
FLFL 361.25(368.1)15845
FORTIS 155.5(153.6)4301773
FSL 48.35(45.8)11469528
GAIL 466.1(465.15)2322768
GATI 113.45(112.55)415151
GDL 199.2(200.2)863428
GEPIL 824.5(817.1)15986
GESHIP 390.45(384.85)451511
GET&D 420.6(420.95)22193
GILLETTE 6593.5(6743.4)5776
GLAXO 2388.9(2419.05)11251
GLENMARK 524.95(523.95)559394
GLOBOFFS 31.8(32)23023
GMDCLTD 139.55(140.15)86439
GMRINFRA 17.3(17.65)30344685
GODFRYPHLP 859.55(867.85)67613
GODREJCP 1057.2(1054.7)348258
GODREJIND 540.7(544.15)156765
GODREJPROP 772.35(764.3)62321
GPPL 142.7(142)113136
GRANULES 115.05(116.05)870779
GREAVESCOT 120.4(119.65)462654
GREENPLY 347.25(350.25)20786
GRINDWELL 514.9(515.4)6371
GRUH 545.75(506.85)1401361
GSFC 129.2(130.5)895866
GSKCONS 6477.15(6500.45)5841
GSPL 198.4(196.25)146272
GUJFLUORO 748.1(767.95)45214
GUJGASLTD 860.75(854.15)31974
GUJFLOUR 1000.3(1010.15)12308
GVKPIL 16.85(17.45)4339503
HATHWAY 37.1(38.4)338703
HAVELLS 506.35(508.65)720502
HCC 33.7(34)4407399
HCL-INSYS 61.6(61.05)2743618
HCLTECH 942.9(907.45)2784756
HDFC 1824.8(1811.75)3795216
HDFCBANK 1857.4(1863.2)2688268
HDIL 49.15(51.45)18235779
HEIDELBERG 153.05(155.85)250929
HEROMOTOCO 3490.75(3477.45)266352
HEXAWARE 345.85(333.05)2165646
HFCL 28.3(28.1)2823122
HIMATSEIDE 353.75(356.3)66698
HINDALCO 240.65(248.8)11901519
HINDCOPPER 73.3(74.6)1264816
HINDPETRO 386.9(380.85)2789103
HINDUNILVR 1330.6(1331.8)1406451
HINDZINC 316.2(315.4)3448007
HMT 34.6(33)1609
HMVL 245.85(238.15)20769
HONAUT 16297.6(16432.4)288
HOTELEELA 19.3(20.1)1062442
HSIL 421(413.35)36126
HTMEDIA 92.15(92.15)58235
IBREALEST 217.1(217.8)4504724
IBULHSGFIN 1244.05(1237.45)1194393
ICICIBANK 319.2(317.25)9974673
ICRA 3802.5(3846.2)618
IDBI 70.3(66.45)19509732
IDEA 83.1(84)7065196
IDFC 52.5(52.5)2396417
IFBIND 1359.8(1306.4)17641
IFCI 22.55(22.8)5437101
IGARASHI 829.6(838.65)2917
IIFL 772.3(778.35)56695
IL&FSTRANS 71.25(71)118527
INDHOTEL 132.65(135.8)899724
INDIACEM 158(158.55)2761947
INDIANB 326.45(327.7)1966160
INDOCO 261.55(257.65)39738
INDUSINDBK 1594.25(1622.7)1425276
INEOSSTYRO 926.85(925.25)5111
INFRATEL 338.05(334)2192907
INFY 1147.4(1136.95)6885679
INGERRAND 728.1(733.3)8468
INOXLEISUR 278.95(285.95)68696
INOXWIND 130.35(133.5)160324
INTELLECT 182.8(178.75)396157
IOB 19.65(19.6)527120
IOC 368.5(366.6)4396885
IPAPPM 311.25(316.9)59038
IPCALAB 640.05(629.4)426141
IRB 221.55(222.3)1174499
ITC 268.2(263.25)10555155
J&KBANK 67.45(67.8)260798
JAGRAN 163.55(160.4)31397
JAICORPLTD 161.05(162.4)947372
JBCHEPHARM 302.5(304.55)21377
JBFIND 159.8(163.9)59038
JCHAC 2314.15(2283.6)3241
JETAIRWAYS 745.9(751.75)2165245
JINDALPOLY 341.8(341.35)65219
JINDALSTEL 247.3(252)8618601
JISLJALEQS 116.3(118.15)4582633
JKCEMENT 1037.1(1034)12777
JKIL 330.65(328.4)55632
JKLAKSHMI 420.15(419.1)37564
JKTYRE 152.85(157.75)1461619
JMFINANCIL 145.45(147.8)1089836
JPASSOCIAT 16.65(16.75)23753531
JPINFRATEC 13.25(13.4)1371787
JPPOWER 5.95(6)12450323
JSWENERGY 79.3(79.9)1087538
JSWHL 1696.4(1710.95)5016
JUBILANT 987.95(927.5)1102329
JUBLFOOD 1990.3(1997.2)533111
JUSTDIAL 441.3(439.1)1586254
JYOTHYLAB 348.15(347.9)21261
KALPATPOWR 455.15(452.9)38063
KANSAINER 494.1(490.05)45492
KEC 392.65(382.15)885375
KESORAMIND 128.65(128.25)120259
KIRLOSENG 356.4(360.15)4080
KITEX 224.55(224.05)53198
KOLTEPATIL 338.85(338.65)69827
KOTAKBANK 1055.05(1045.8)3572028
KPIT 200.45(198.85)2410295
KRBL 581.65(573.2)172907
KSCL 469.05(472.95)354736
KSK 12.4(12.35)32787
KTKBANK 132.15(133.25)1076875
KWALITY 83.3(86.2)729360
L&TFH 158.1(158.55)2690900
LAKSHVILAS 114.65(118.4)445241
LAOPALA 634.25(632.6)6674
LAXMIMACH 6022.35(6074.4)8559
LICHSGFIN 511.55(512.85)1172281
LITL 1.2(1.2)3070161
LT 1282.8(1290.6)1584305
LUPIN 813.95(815.8)1184810
M&M 708.4(709)2290218
M&MFIN 435.8(435.9)1124121
MAGMA 160.5(161.45)648294
MAHINDCIE 229.2(226.95)598953
MAHLIFE 450.35(456.7)15230
MANAPPURAM 105.8(106.75)3430466
MANPASAND 389.4(385)220886
MARICO 306.95(308.45)480362
MARKSANS 37.05(37.75)200118
MARUTI 8782.75(8722.65)471756
MAYURUNIQ 509.45(506.75)14751
MCDOWELL-N 3177.7(3215.15)253532
MCLEODRUSS 166.75(166.8)89596
MERCK 1466(1453.4)6348
MHRIL 301.5(302.4)50374
MINDACORP 192.85(189.9)166217
MINDTREE 726.15(697.8)2196558
MMTC 52.05(53)566438
MOIL 215.35(219.25)252291
MONSANTO 2484.05(2485.95)16349
MOTHERSUMI 314.1(325.8)6239954
MOTILALOFS 1150.45(1113.05)175548
MPHASIS 886.35(865.75)348310
MRF 71787.05(70825.5)5414
MRPL 118.75(118.4)873414
MTNL 22.5(22.25)560499
MUTHOOTFIN 377.45(380.75)466980
NATCOPHARM 780.1(783.6)582511
NATIONALUM 66.45(67.3)5537317
NAUKRI 1174.55(1221.15)65482
NAVKARCORP 166.15(166.45)95509
NCC 123.7(123.85)3562040
NETWORK18 48.25(48.4)255187
NHPC 27.25(27.35)4171371
NIITTECH 795.35(758.2)2022052
NITINFIRE 5.75(5.85)197069
NLCINDIA 99.95(99.45)403650
NMDC 128.95(130.9)3802685
NTPC 162.3(164.2)7763625
OBEROIRLTY 466.65(472.45)69996
OFSS 4072.75(4054.35)82197
OIL 343.15(362.2)1065339
OMAXE 227.85(227.9)211613
ONGC 190.15(187)4651807
ORIENTBANK 106.7(106.15)3635304
ORIENTCEM 144.35(147.6)35447
ORISSAMINE 1701.85(1715.3)2263
PAGEIND 22809.2(22765.05)10008
PARSVNATH 22.25(22.85)165240
PCJEWELLER 346(363.5)9037849
PEL 2639.95(2633.6)100388
PERSISTENT 759.05(749.55)76259
PETRONET 245.1(244.1)2286228
PFC 104.6(105.7)5085209
PFIZER 2282(2297.05)10572
PFS 30.35(31.25)1523465
PGHH 9394.2(9304.2)936
PHOENIXLTD 585(594.15)81206
PIDILITIND 903.15(894.2)739323
PIIND 842.7(838.55)24372
PNB 117.3(116.55)67541786
POLARIS 470.25(470.05)132071
POWERGRID 193.95(195)5207855
PRAJIND 88.75(90.1)405236
PRESTIGE 309.4(302.75)868106
PRISMCEM 125.05(122.7)890821
PTC 98.65(99.75)1253023
PUNJLLOYD 20.7(21)867251
PURVA 137.9(138.1)156910
PVR 1396.85(1410.25)179595
RADICO 331.9(326.95)1163058
RAIN 383.9(376.25)3067432
RAJESHEXPO 799.05(795.65)142379
RALLIS 227.85(231.05)144549
RAMCOCEM 730.7(732.1)37390
RAMCOSYS 437.75(443.45)13971
RATNAMANI 899.2(897.6)2727
RAYMOND 943.9(955.2)233872
RCF 81.4(81.45)1265696
RCOM 28(27.85)55366023
REDINGTON 147.25(147.35)271240
RELAXO 590.2(602.5)5350
RELCAPITAL 466.9(473.55)4114236
RELIANCE 929.35(921.5)5448230
RELINFRA 443.4(446.3)1825773
RENUKA 15.45(15.35)1071470
REPCOHOME 522.9(532.45)361290
RIIL 477.9(476.85)205677
RKFORGE 751(774.75)21127
RNAVAL 38.45(38)4187071
ROLTA 70.15(70.65)1055181
RPOWER 43.85(42.9)8907241
RTNPOWER 6.05(6.15)2028818
RUCHISOYA 17.35(16.15)4466617
SADBHAV 395.6(396.05)49408
SADBHIN 137.65(134.45)627405
SAIL 84.15(86.5)11068826
SANOFI 4842.55(4855.6)4408
SBIN 273.2(269.65)23714454
SCHAEFFLER 5397.1(5394.6)956
SCHNEIDER 111.3(102.4)4919093
SCI 74.65(76.9)621879
SHARDACROP 392(391.05)9892
SHILPAMED 456.4(461.7)39778
SHK 276.85(280.55)84896
SHOPERSTOP 526.2(518.25)33654
SHREECEM 17004.5(16930.65)5561
SHRIRAMCIT 1976.15(1970.1)8370
SIEMENS 1244.2(1242.25)108583
SIMPLEXINF 577.25(561.9)22799
SINTEX 21.25(21.4)1705264
SITINET 19.55(19.5)185490
SJVN 35.37(35.5)1218811
SKFINDIA 1851.55(1863.95)37243
SMLISUZU 794.75(796.9)5812
SNOWMAN 51.45(52.15)42774
SOBHA 550.4(550.8)82994
SOMANYCERA 687.9(694.15)9838
SONATSOFTW 325.95(316.5)1233449
SOUTHBANK 26.9(26.85)6586903
SPARC 419.65(428.6)314702
SREINFRA 77.7(79.7)1035245
SRF 1878.7(1888.3)56383
SRTRANSFIN 1261.85(1292.65)620250
STAR 698.4(722.85)507469
STCINDIA 150.7(151.8)26467
SUNDARMFIN 1624.75(1634.55)28131
SUNDRMFAST 540.15(533.2)72034
SUNPHARMA 525.75(559.5)21898950
SUNTV 932.85(909.05)1671516
SUPREMEIND 1188.85(1200.45)11926
SUVEN 191.05(192.2)198425
SUZLON 12.9(13.05)23464838
SWANENERGY 190.85(193.2)258389
SYMPHONY 1695.15(1698.55)8037
SYNDIBANK 58.8(58.45)4458776
SYNGENE 580.85(597.5)278351
TAKE 168(168.65)48714
TATACHEM 699.75(704.25)752851
TATACOFFEE 132.8(134)268829
TATACOMM 625.5(630.3)222232
TATAELXSI 991.65(988.1)353589
TATAGLOBAL 266.6(262.85)3638163
TATAMOTORS 364.65(364.95)14477818
TATAMTRDVR 204.05(205.35)4042539
TATAPOWER 86.35(86.4)6105693
TATASPONGE 1030.2(1031.8)82180
TATASTEEL 640.95(651.3)10307539
TBZ 107.15(106.8)91110
TCS 3042.3(2944.75)1544614
TECHM 595.2(574.25)5590807
TECHNO 342.85(352.8)40669
TEXRAIL 94.65(96.15)208361
THERMAX 1147.45(1153.45)10405
THOMASCOOK 233.45(229.95)105676
TIDEWATER 6491.75(6464.05)1371
TIMKEN 804.8(808.2)24606
TITAN 822.9(832.25)2067029
TNPL 371.7(368.2)70327
TORNTPHARM 1354(1383.95)94520
TORNTPOWER
260.65(262.15)1372569
TREEHOUSE 12.5(12.75)21044
TRIDENT 72.75(73.05)241453
TRITURBINE 116.8(118.5)23966
TTKPRESTIG 7069.95(7058.45)2584
TTML 6.2(6.3)710918
TV18BRDCST 55.1(55.2)2306512
TVSMOTOR 637.25(650.8)1024992
TVSSRICHAK 3702.35(3749.2)5155
TVTODAY 450.1(476.4)167538
UBL 1036.2(1051.35)1093979
UCOBANK 26.65(26.85)466124
UFLEX 368.2(370.8)48111
ULTRACEMCO 4131.55(4140.6)170432
UNICHEMLAB 323.4(322.3)39629
UNIONBANK 109.45(111.35)11957085
UNITECH 7.2(7.25)11239131
UPL 688.25(695.35)2279472
VAIBHAVGBL 691.55(692.4)31834
VAKRANGEE 210.15(221.2)8029840
VEDL 327.6(328.7)12281795
VIDEOIND 17.35(17.25)791037
VIJAYABANK 58.9(58.85)742538
VINATIORGA 812.4(832.65)9468
VIPIND 338.9(341.05)144781
VOLTAS 582.5(557.7)3319408
VRLLOG 419.05(423.35)40702
VSTIND 3221.05(3309.1)1148
VTL 1374.5(1397.05)35375
WABAG 556.4(556.6)51467
WABCOINDIA 7197.45(7301.5)4719
WELCORP 159.55(154.7)444217
WELSPUNIND 65(64.9)194119
WHIRLPOOL 1433(1438.8)23494
WIPRO 292.2(291.45)5155603
WOCKPHARMA 758.2(762.1)1107420
WONDERLA 379.5(376.7)18033
ZEEL 573.1(570.75)1201048
ZEELEARN 41.4(42.1)308362
ZENSARTECH 906.65(904.05)12775
ZYDUSWELL 1243.2(1259.65)38971



కదలని ఏపీ కారిడార్లు

బుందేల్‌ఖండ్‌కు కొత్తగా రక్షణ కారిడార్

రూ.20వేల కోట్లతో ప్రకటించిన ప్రధాని

బీజేపీ పాలిత ప్రాంతానికి వరం

అమరావతి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం - చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు అతీగతీ లేదు. రాష్ట్రంగుండా వెళ్లే బెంగళూరు-చెన్నై కారిడార్ సంగతీ తేలడంలేదు. కానీ... తమ సొంత పార్టీ పాలనలో ఉన్న ఉత్తర ప్రదేశ్‌కు ప్రధాని మోదీ భారీ వరం ప్రకటించారు. వెనుకబడిన ప్రాంతమైన బుందేల్‌ఖండ్‌లో 2.5 లక్షల మందికి ఉపాధి లభించే... రూ.20వేల కోట్ల విలువైన 'రక్షణ ఉత్పత్తుల సమాహారం' (డిఫెన్స్ ప్రొడక్షన్ కారిడార్) ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లఖ్‌నవ్‌లో జరుగుతున్న పారిశ్రామికవేత్తల సదస్సులో ఈ ప్రకటన చేశారు. దేశంలో రెండు రక్షణ ఉత్పత్తుల కారిడార్లను ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవలి బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి జైట్లీ తెలిపారు. ఇందులో ఒకటి... ఇప్పటికే చెన్నై-బెంగళూరు మధ్య ఏర్పాటు చేయనున్నారు. రెండో కారిడార్‌ను యూపీలో ఏర్పాటు చేస్తున్నట్లు మోదీ బుధవారం ప్రకటించారు. "బుందేల్‌ఖండ్ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రక్షణ కారిడార్‌ను ఆగ్రా, అలహాబాద్, లఖ్‌నవూ, కాన్పూర్, ఝాన్సీ, చిత్రకూట్‌కు విస్తరిస్తున్నాం. దీనివల్ల రూ.20వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. 2.5 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది" అని వివరించారు.

ఏపీ కారిడార్‌లు ఎందాకా?

కేంద్రం ప్రకటించిన వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లు ఇప్పటి దాకా ముందుకు కదల్లేదు. చెన్నై-బెంగళూరు కారిడార్ ప్రతిపాదనల దశనే దాటలేదు. వైజాగ్ - చెన్నై కారిడార్‌కు ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి 79.8 కోట్ల డాలర్ల రుణాన్ని ఇప్పించింది. దీనిని 2019లోగా వాడుకుంటే ఆ మొత్తాన్ని భరిస్తామని కేంద్రం పేర్కొంది. ఇప్పటి దాకా రాష్ట్ర ప్రభుత్వం రూ.535 కోట్లను భూ సేకరణ, ఇతర అవసరాలకు చెల్లింపులు జరిపింది. ప్రాజెక్టుపై కొర్రీల మీద కొర్రీలను వేస్తూ కేంద్రం కాలయాపన చేస్తోంది. ఫలితంగా 2019లోగా ఈ ప్రాజెక్టు పూర్తవుతుందన్న ఆశలు ఆవిరయ్యాయి. కాళ్లు కట్టేసి పరిగెత్తమన్నట్లుగా కేంద్రం తీరు ఉందనే విమర్శలున్నాయి. వెనుకబడిన బుందేల్‌ఖండ్‌కు ప్రత్యేక సహాయం చేయాల్సిందే. అదే సమయంలో...రాయలసీమ, ఉత్తరాంధ్రలోని ఏడు జిల్లాలకు కూడా చేయూతనివ్వాలి. బుందేల్‌ఖండ్ ప్యాకేజీ తరహాలో ఈ జిల్లాలకు ఏటా రూ.50 కోట్ల చొప్పున ఇస్తామన్నారు. రెండేళ్లు ఇచ్చి వదిలేశారు. పరిశ్రమలకు పన్ను ప్రోత్సాహకాలు కూడా జీఎస్టీ నేపథ్యంలో అమలు కావడంలేదు.

ఒకే మాట.. ఒకే బాట!

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. "ఒక విజ్ఞప్తి చేస్తున్నా! పాలకుల తప్పులకు ప్రజలను బలి చేయవద్దు. దక్షిణ భారతదేశంలోని మిగిలిన రాష్ట్రాలతో సమానంగా పైకి వచ్చే వరకు కేంద్రం సహాయం చేయాలని కోరుతున్నాం. మనకు ప్రత్యేక హోదా ఇవ్వాల్సిన అవసరముంది. అలా ఇవ్వలేమని, ప్యాకేజీ ఇస్తామని చెప్పారు. కొందరు కేవలం ఒక్క ప్రత్యేక హోదా గురించి మాట్లాడుతున్నారే తప్ప అనేక విషయాలనే మరుగుపరుస్తున్నారు" అని చంద్రబాబు తెలిపారు. విభజన వల్ల అన్యాయం జరిగిందని, ఇదంతా మన ఖర్మ అని సరిపెట్టుకునేది లేదని స్పష్టం చేశారు. "విభజన చట్టంలో పేర్కొన్న హామీలన్నీ నెరవేర్చాలి. రాష్ట్రాభివృద్ధికి నిధులు ఇవ్వకుంటే వదిలిపెట్టం! కేంద్రంపై పోరాటం చేస్తూనే ఉంటాం. ఒక వైపు పోరాడుతూనే మరోవైపు సమర్థంగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తాం. మన అభివృద్ధిని మనం కొనసాగిద్దాం. మన తెలివితేటలను ఎవ్వరూ తుడిచి పెట్టలేరు. అన్యాయం చేసినప్పుడు మరింత ఎక్కువగా కష్టపడతాం" అని ఉద్ఘాటించారు. 125ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్‌ను చిత్తు చేశారని... ఆంధ్రుల కసి ఏమిటో అందరికీ తెలుసునని చంద్రబాబు అన్నారు. "29 పర్యాయాలు ఢిల్లీ వెళ్లాను. ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలిశాను. అయినా, తగిన న్యాయం జరగలేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.



అంతా మీ సహకారమే!

ఇలాంటి పరిస్థితుల్లోనూ అభివృద్ధి చేయగలుతున్నానంటే అది ప్రజల సహకారమే అని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ముందుకెళతామని, అభివృద్ధి సాధిస్తామని తెలిపారు. "విభజన తర్వాత అందరూ భయపడిపోయారు. ఒకవైపు అన్యాయం, మరోవైపు అవమానం భరించాం. రాష్ట్ర అవతరణ దినోత్సవం బదులు నవ నిర్మాణ దీక్ష నిర్వహించుకుంటున్నాం. విభజన తర్వాత అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వ దుష్పరిపాలన, వాస్తవిక స్థితిపై 8 శ్వేత పత్రాలు రూపొందించాం" అని గుర్తు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు నారాయణ, పరిటాల సునీత, నక్కా ఆనంద్‌బాబు, దేవినేని ఉమామహేశ్వరరావు, లోకేశ్, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



రాయితీలు ఆ రాష్ట్రాలకేనా?

▸ నవ్యాంధ్రకు ఎందుకివ్వరు: సోమిరెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): 'గతంలో ప్రత్యేక హోదా ఉన్న 11 రాష్ట్రాలకు 2017 మార్చి తర్వాత హోదా పొడిగించేది లేదని కేంద్రం చెప్పింది. ఇప్పుడు ఆ రాష్ట్రాలకు రూ.24 వేల కోట్ల పన్ను రాయితీలివ్వాలని నిర్ణయించింది. ఆ రాయితీలు మాకు ఇవ్వకపోవటానికి గల కారణమేంటో చెప్పాలి' అని వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'నవ్యాంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వలేమన్నారు. 14వ ఆర్థిక సంఘం 2014 నుంచి ఏ రాష్ట్రానికి హోదా ఇవ్వడం కుదరదని చెప్పిందన్నారు. అందుకే హోదాతో సమానమైన ప్యాకేజీని ఇస్తామంటేనే రాష్ట్ర ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబు అంగీకరించారు. చివరకు హోదాలేదు.. ప్రయోజనాలూ ఇవ్వలేదు.. అన్యాయం చేస్తున్న కేంద్రాన్ని రాష్ట్ర ప్రజలు క్షమించరు' అని తేల్చిచెప్పారు. రాష్ట్రానికి రావలసినవాటి కోసం కేంద్రం చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయామని వ్యాఖ్యానించారు. 'చంద్రబాబుపై ఓటుకు నోటు కేసు ఉందని వైసీపీ చేస్తున్న ఆరోపణ అబద్ధం. ఆయనపై ఏ కేసూ లేదు. దీనిపై వైసీపీ నేతలు వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. 14 చార్జిషీట్లు నమోదై ఉన్న జగన్ భయపడాలి తప్ప కేసులపై మేం భయపడాల్సిన అవసరం లేదు' అని తెలిపారు. రాష్ట్ర బీజేపీ నాయకుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా ఉందన్నారు. 'వారు ప్రజలకు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఢిల్లీ వెళ్లి పోరాటమూ చేయలేకపోతున్నారు. ప్రజల మనోభావాలను ప్రధానికి వివరించాల్సిన బాధ్యత వారిదే' అని అన్నారు. కాగా.. ఏ సమయంలో ఏ అస్త్రాన్ని ఉపయోగించాలో ఎవరికీ లేనంత అవగాహన, అనుభవం, సామర్థ్యం సీఎంకు ఉన్నాయని పౌరసరఫరాల మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మంగళగిరిలో అన్నారు. 'టీడీపీ-బీజేపీ బంధం తెగిపోవాలని జగన్ శపడుతున్నారు. మా మైత్రి తెగిపోతే ఆయన దగ్గరై.. కేసుల నుంచి బయటపడాలని ఆరాటపడుతున్నారు' అని ఎద్దేవాచేశారు.

ఢిల్లీలో భేటీ లేదట!

▸ రావడం కుదరదన్న తెలంగాణ సీఎస్

▸ వాయిదా వేసిన కేంద్ర సర్కారు

అమరావతి/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన సాయంపై జరగాల్సిన చర్చల విషయం మళ్లీ మొదటికి వచ్చింది. 'శుక్రవారం మాట్లాడుకుందాం రండి' అని ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులకు కేంద్ర హోంశాఖ గతంలో పిలుపు పంపింది. విభజన చట్టంలోని 9, 10, 13 షెడ్యూళ్లలోని సంస్థలకు సంబంధించిన వివాదాల పరిష్కారంపై చర్చించడమే ఈ భేటీ ఉద్దేశం. అయితే... ఏపీకి సంబంధించిన సహాయంపైనా ప్రత్యేకంగా చర్చించేందుకు వీలుగా అన్ని వివరాలు తీసుకురావాలని కేంద్రం సూచించింది. ఆయా శాఖల కార్యదర్శులందరూ సమావేశానికి హాజరుకావాలని స్పష్టం చేసింది. దీనిపై రాష్ట్ర అధికారులు పూర్తిస్థాయి కసరత్తు చేశారు. మంగళవారం సీఎం ప్రత్యేకంగా సమీక్ష కూడా జరిపారు. అయితే... శుక్రవారం తాను ఢిల్లీకి రాలేనని, మరోరోజున భేటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ సీఎస్ కోరారు. దీంతో ఈ సమావేశాన్ని కేంద్రం వాయిదా వేసింది. ఈ పరిణామాలు ఏపీ ప్రభుత్వ వర్గాలను నిరాశ పరిచాయి. రెవెన్యూ లోటు, ఈఏపీల కింద అందాల్సిన సహాయం, రాజధానికి నిధులు, రైల్వేజోన్, కడప ఉక్కు... వంటి హామీలపై కార్యాచరణ ప్రకటించాలని రాష్ట్రం డిమాండ్ చేస్తోంది. వీటికి తెలంగాణతో సంబంధం లేదని, ప్రత్యేకంగా కేంద్ర హోం శాఖ కార్యదర్శి భేటీ ఏర్పాటు చేయాలని అడుగుతోంది.

నీతి నిజాయితీలకు ప్రతినిధి మోదీ

▸ జగన్ అవినీతికి మారుపేరు

▸ వారిద్దరూ పక్కపక్కన కూర్చోరు: కామినేని



మంగళగిరి, ఫిబ్రవరి 21: రాబోయే రోజుల్లో వైసీపీతో తమ పార్టీ బీజేపీ కలిసే అవకాశమే లేదని బీజేపీ నాయకుడు, వైద్య ఆరోగ్య మంత్రి కామినేని శ్రీనివాస్ స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 'ప్రధాని మోదీ నీతి నిజాయితీలు, మంచితనానికి ప్రతినిధి అయితే.. వైసీపీ అధ్యక్షుడు జగన్ అవినీతికి, అరాచకానికి మారుపేరు. ఆ ఇద్దరూ పక్కపక్కన కూర్చునే అవకాశమే లేదు. కేంద్ర నాయకత్వానికి అలాంటి ఆలోచనే లేదు. గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు మోదీ-చంద్రబాబు ద్వయానికి కలిపే తీర్పు ఇచ్చారు. బీజేపీ-టీడీపీ స్నేహబంధంతోనే గత నాలుగేళ్లుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతూ వచ్చింది. రెండు పార్టీలు విడిపోతే లబ్ధి పొందాలని కొందరు ఎదురుచూస్తున్నారు. కానీ వారి కలలు కల్లలే అవుతాయి' అని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లోనూ రెండూ కలిసే పనిచేస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. 'నేనీ స్థాయిలో ఉండడానికి బీజేపీ, వెంకయ్యనాయుడు కారణం. నేను విలువలకు కట్టుబడి ఉండే మనిషిని. పదవులు శాశ్వతం కాదు. పార్టీ కేంద్ర నాయకత్వం ఆదేశిస్తే వెనువెంటనే రాజీనామా చేస్తాను. అటువంటి పరిస్థితే వస్తే నేను ఎక్కడున్నా.. సంతకం చేసిన రాజీనామా లేఖను పీఎస్ వద్దే ఉంచాను. పార్టీ ఆదేశించిన మరుక్షణం రాజీనామా లేఖ ప్రభుత్వానికి వెళ్తుంది' అని చెప్పారు.

చనిపోయినా చరిత్రలో నిలవాలి

▸ సమష్టిగా పనిచేస్తే సమస్యలే ఉండవు

▸ సాధికారమిత్రలతో సీఎం వీడియోకాన్ఫరెన్స్

అమరావతి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): "చనిపోయినా మనపేరు చరిత్రలో ఉండాలి. మనం చేసిన సాయం గుర్తుండిపోయేలా కృషి చేయండి. ఒక్కొక్కరు 35 కుటుంబాలను చైతన్యపరిచే బాధ్యత తీసుకోండి. వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఈ ప్రభుత్వమే కావాలనుకునేలా ప్రతి ఒక్కరినీ చైతన్యపరచండి" అని సాధికార మిత్రలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. బుధవారం సచివాలయంలో సాధికార మిత్రలు, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. "నాకు నాలుగులక్షల మంది సాధికార మిత్రల సైన్యముంది. సమష్టిగా పనిచేస్తే గ్రామంలో సమస్య లే ఉండవ"ని ఈ సందర్భంగా సీఎం అన్నారు. జన్మభూమి తర్వాత ప్రభుత్వం తీసుకొచ్చిన వినూత్న కార్యక్రమం సాధికారమిత్ర అని అభివర్ణించారు. "ఆడపడుచులు ఇబ్బందుల్లో ఉన్నారని నాడు స్వయం సహాయక సంఘాలకు రూ.10 వేలు ఇస్తామని ప్రకటించాను. అందులో కొంత ఇచ్చాం. మిగతా డబ్బులు వచ్చే మార్చి 8న మహిళా దినోత్సవం నాడు అందిస్తాం" అని వివరించారు.

రౌడీల ఫొటోలు ఆన్‌లైన్‌లో...

ఆడపడుచుల రక్షణకోసం ఎంతదూరం అయినా వెళతామని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలోని గూండాల ఫొటోలను ఆన్‌లైన్‌లో పెట్టనున్నట్టు వెల్లడించారు. నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవాలని, సాంకేతికతపై పట్టు సాధించాలని కోరారు. కాగా, ప్రభుత్వానికి తోడ్పాటుని ఇవ్వడంకోసం స్వచ్ఛందంగా సాధికారమిత్ర బాధ్యతలు తీసుకొన్నామని సీఎంతో మహిళలు అన్నారు.

ఏపీలో ఫ్లోరిడా వర్సిటీ కేంద్రం!

వ్యవసాయ, ఉద్యాన రంగాల్లో సుస్థిరాభివృద్ధి సాధించేందుకు ఏపీలో ఓ కేంద్రాన్ని ప్రారంభిస్తామని ఫ్లోరిడా విశ్వవిద్యాలయ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ జాక్ పేనే చెప్పారు. ఆయన సచివాలయంలో సీఎంను కలిసి ఈ ప్రతిపాదన చేశారు. తీరప్రాంతాల్లో ఆక్వా, పంట అనంతర, జన్యు సాంకేతికత వంటి అంశాల్లో ఏపీతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. ఏఏ అంశాలలో కలిసి పనిచేయాలనే అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఫ్లోరిడా వర్సిటీ ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి బృందాన్ని ఏర్పాటు చేద్దామని సీఎం ప్రతిపాదించగా, ఆయన అంగీకరించారు.



సీఎంతో భేటీ అయినా ఫ్లోరిడా వర్శిటీ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ జాక్ పేనే



చిత్తూరు సీపీఐ జిల్లా మహాసభలో రూ.200, 500 నోట్ల గజమాలతో నారాయణను సత్కరిస్తున్న సీపీఐ నేతలు

అడుక్కోవడానికి, ఆత్మగౌరవానికి తేడా తెలియని చంద్రబాబు

▸ చిత్తూరు సీపీఐ సభలో కె.నారాయణ ధ్వజం

చిత్తూరు, ఫిబ్రవరి 21: ప్రత్యేక హోదా అంటే ఆత్మగౌరవమని.. ప్రత్యేక ప్యాకేజీ అంటే అడుక్కోవడమేనని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. అడుక్కోవడానికి, ఆత్మగౌరవానికి తేడా తెలియని సీఎం చంద్రబాబును ఏమనాలని ప్రశ్నించారు. చిత్తూరులో బుధవారం ప్రారంభమైన సీపీఐ జిల్లా మహాసభల్లో ఆయన మాట్లాడారు. హోదా అంశాన్ని ఇన్నాళ్లు గాలికొదిలేసిన చంద్రబాబు.. ఎన్నికలు దగ్గరపడుతున్నందున దానిని తెరపైకి తెచ్చి నాటకాలాడుతున్నారని ఆరోపించారు. హోదా కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని చెప్పడం ఆహ్వానించదగ్గదేనన్నారు. రాష్ట్రంలోని అన్ని పక్షాలు కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తెస్తామని.. స్పందించకపోతే రానున్న ఎన్నికల్లో గంగలో కలిపేస్తామని హెచ్చరించారు. నాలుగేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన బీజేపీ, టీడీపీ ప్రభుత్వాలకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు.

హోదా సాధనే ఏకైక లక్ష్యం

▸ దానికోసం రాజీలేని పోరాటం

▸ బాబు మోసం చేస్తున్నారు.. సీపీఎం కార్యదర్శి మధు ధ్వజం



శ్రీకాకుళం సిటీ, ఫిబ్రవరి 21: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధనే ఏకైక లక్ష్యంగా తాము రాజీలేని పోరాటం చేస్తామని సీపీఎం రాష్ట్రకార్యదర్శి పి.మధు స్పష్టం చేశారు. బుధవారం శ్రీకాకుళంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేకహోదా ఇస్తామని ప్రకటించిన కేంద్రం ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. ప్రత్యేక హోదా ఏమైనా సంజీవనా అని నిన్నటివరకు అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడు ప్రత్యేక హోదా కోసం పోరాటం పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ సాగిన ఉద్యమం మాదిరిగా హోదా కోసం తాము మళ్లీ ఉద్యమిస్తామని చెప్పారు. కాగా.. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ప్రకటించాలని యూటీఎఫ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. పాలక, ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు నెట్టుకోకుండా ఐక్యతతో ప్రత్యేక హోదాకోసం, నిధుల కోసం, విద్యాసంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటుకు కేంద్రంతో పోరాడాలన్నారు.

కేసులు, పదవుల కోసం మోదీకి రాష్ట్రం తాకట్టు

▸ అఖిల పక్షం పేరిట బాబు కొత్తనాటకం: వైవీ సుబ్బారెడ్డి



పీసీపల్లి, ఫిబ్రవరి 21: ఓటుకు నోటు కేసు, తనపై ఉన్న ఇతర కేసులు, కేంద్రంలో మంత్రి పదవులు పోకుండా కాపాడుకునేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని ప్రధాని మోదీకి తాకట్టుపెట్టారని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ధ్వజమెత్తారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులపై గుర్తుకురాని అఖిల పక్షం ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలంలోని పంచలింగాల కొండ ప్రాంతంలో బుధవారం వైఎస్ జగన్ పాదయాత్ర శిబిరంలో సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక హోదా కోసం గళమెత్తడంతో తన ఉనికిని చాటుకునేందుకే చంద్రబాబు అఖిలపక్షం ఏర్పాటు చేస్తానంటున్నారని.. తన అనుకూల పత్రికలకు లీకులు ఇస్తూ ప్రత్యేక హోదాయే అవసరమని పిల్లి మొగ్గలు వేస్తున్నారని విమర్శించారు. దమ్ము, ధైర్యం ఉంటే మార్చిలో జరిగే పార్లమెంటు సమావేశాలకు ముందు ప్రత్యేక హోదాపై అవిశ్వాసం పెడుతున్నట్లు బిజినెస్ అడ్వజరీ కమిటీ, స్పీకర్‌లకు టీడీపీ ఎంపీలు చెప్పాలని డిమాండ్ చేశారు.

హోదాపై ఆఖరి పోరాటం: రఘువీరా



అమరావతి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సహా విభజన చట్టంలోని హామీలన్నీ అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి పెంచే ఆఖరి పోరాటానికి మద్దతు ఇవ్వాలంటూ రాజకీయ పక్షాలకు ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి బుధవారం విడివిడిగా లేఖలు రాశారు. వచ్చే నెల 5న ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాల సందర్భంగా కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఛలో పార్లమెంటు పేరిట 6,7,8 తేదీల్లో ఢిల్లీలో ఉద్యమాన్ని చేపడుతున్నట్టు వివరించారు.

హోదా అక్కర్లేదనలేదు: రవిచంద్ర

అమరావతి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరం లేదని గానీ.. మాకు ప్యాకేజీయే కావాలని గానీ టీడీపీ ఏనాడూ, ఎవ్వరినీ కోరలేదని టీడీపీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర స్పష్టం చేశారు. '2017 మార్చి 31 తర్వాత దేశంలో ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఉండదని ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఆనాడు చెప్పారు. హోదా అనే పేరు కావాలా.. రాష్ట్ర ప్రయోజనాలకు నిధులు కావాలా అని మనల్ని అడిగారు. హోదాకు మించిన ప్రయోజనాలు కల్పిస్తామంటేనే ప్యాకేజీకి టీడీపీ ప్రభుత్వం అంగీకరించింది. ఢిల్లీకి మించిన రాజధాని ఏపీకి కడతామన్నారు. మా మిత్రపక్షంగా ఉన్న బీజేపీ చెప్పిన మాటలను నమ్మాం. కానీ మొండిచేయి చూపడం వల్లే పార్లమెంటులో నిలదీస్తున్నాం. ఇచ్చినమాట ప్రకారం కేంద్రం రాష్ట్రానికి సాయం చేస్తుందని మార్చి5 వరకు ఎదురు చూస్తాం' అని చెప్పారు. హామీల అమలుపై రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడే నేతలను కలుపుకెళ్తామని చెప్పారు.



ప్రత్యేక హోదా సాధన సమితి...ఉద్యమ పాటల ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ పాల్గొన్నారు. విభజన హామీల సాధనకి కసితో పోరాడాలని పిలుపునిచ్చారు. -విజయవాడ

ఉద్యోగులకు డీఏ పెంపు

2.096 శాతం పెరుగుదల.. ఏసీబీలో కొత్తగా 350 పోస్టులు

▸ రెవెన్యూ సహాయకులకు అదనంగా రూ.300

▸ 4,188 కోట్లతో నాన్-అమృత్ పట్టణాల అభివృద్ధి


▸ పోలవరం 'నవయుగ'కు 1244 కోట్లు మంజూరు

▸ రాష్ట్ర కేబినెట్ నిర్ణయాలు: మంత్రి కాల్వ

అమరావతి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త. ఉద్యోగులకు ఒక విడత కరవు భత్యాన్ని మంజూరు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ అంశంపై చర్చించి.. 2015 వేతన సవరణ మేరకు 22.008 శాతం నుంచి 24.104 శాతం మేరకు డీఏ పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. అంటే 2.096 శాతం పెంచారు. యూజీసీ స్కేల్ వర్తించే వారికి డీఏ 132 నుంచి 136 శాతానికి పెరగనుంది. పెంచిన కరవు భత్యం నగదు రూపంలో ఈ ఏడాది ఏప్రిల్ 1న తీసుకునే మార్చి నెల జీతం నుంచి అందిస్తారు. పాత బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాలోకి జమ చేస్తారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులకు మార్చి నెల వేతనం నుంచే డీఏ పెంపు వర్తింపచేయనున్నారు. కరవు భత్యం పెంపు వల్ల ప్రతి నెలా రూ. 69.91 కోట్లు, ఏడాదికి రూ. 838.87 కోట్ల చొప్పున ఖర్చవుతుంది. గ్రామ రెవెన్యూ సహాయకులకు ఇస్తున్న మొత్తానికి అదనంగా నెలకు రూ.300 చొప్పున తాత్కాలికంగా పెంచనున్నారు. ఈ రెండూ కలిపి ప్రభుత్వంపై రూ.845.44 కోట్ల భారం పడుతుంది. కేబినెట్ భేటీ అనంతరం సమాచార పౌరసంబంధాల మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆ వివరాలు వెల్లడించారు.

ఇవే నిర్ణయాలు..

- పోలవరం ప్రాజెక్టులో కాంక్రీట్ పనులు చేపట్టేందుకు ముందుకొచ్చిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీకి రూ.1244.36 కోట్ల మంజూరుకు పరిపాలన అనుమతులు.
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి ఎటువంటి భయాలు లేకుండా, వివాదరహితంగా ఉండేలా చూడటానికి ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి బోర్డు (ఏపీఈడీబీ)కి స్వయం ప్రతిపత్తి కల్పించే ముసాయిదా బిల్లుకు ఆమోదం. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు, పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీలకు కూడా స్వయం ప్రతిపత్తి కల్పించేలా బిల్లు రూపొందించారు.
- విశాఖపట్నం, తిరుపతిల్లో కుటుంబ వినోద కేంద్రాలను నెలకొల్పాలన్న టూరిజం ప్రతిపాదనలకు మంత్రివర్గం పచ్చజెండా. విశాఖలో జీవీఎంసీ పరిధిలో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ సెంటర్ ఎఫ్ఈసీ ఏర్పాటుకు స్పై (ఎస్‌పీఐ) సినిమాస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు లీజు కింద 2.7 ఎకరాల కేటాయింపు. లీజు కింద తొలి ఏడాది రూ.4.284 కోట్లు చెల్లించాలి. ఏటికేడాదీ లీజు మొత్తం పెంచేందుకు ఒప్పందం. మొత్తం రూ.25 కోట్ల వ్యయమయ్యే ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తిచేయాలి. ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో దీనిని చేపడతారు. తిరుపతి అన్నమయ్య సర్కిల్‌లో ఎఫ్ఈసీ ఏర్పాటుకు ఇదే ఎస్‌పీఐకి 3.72 ఎకరాలు లీజు ప్రాతిపదికన కేటాయింపు. లీజు కాలపరిమితి 33 ఏళ్లు. లీజు రూపంలో మొదటి ఏడాది రూ.3.265 కోట్లు చెల్లించాల్సి వుంటుంది. ఏడాదికి 5శాతం చొప్పున లీజు మొత్తాన్ని పెంచేలా ఒప్పందం ఉంటుంది. పీపీపీ పద్ధతిలో రెండేళ్లలో పూర్తి చేయాలి. 23 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కన్వెన్షన్ సెంటర్, 80వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫుడ్ కోర్టులు, వాణిజ్య సముదాయం ఏర్పాటు చేస్తారు. ఆరు మల్టీ ప్లెక్స్ స్క్రీన్‌లతో ఐమాక్స్ థియేటర్, 3, స్టార్ హోటళ్లు నిర్మిస్తారు. ప్రతిపాదించిన రూముల కంటే ఎక్కువ సంఖ్యలో గదులు నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు.
- కేంద్ర ప్రభుత్వ అమృత్ పథకం పరిధిలోకి రాని (నాన్-అమృత్) పట్టణాల్లో రూ.4,188.71 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టేలా మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది.
- ఏసీబీని మరింత బలోపేతం చేసేందుకు కొత్తగా 350 పోస్టుల భర్తీకి కేబినెట్ అనుమతి. 300 పోస్టులు నేరుగా, మరో 50 ఔట్‌సోర్సింగ్ ద్వారా భర్తీ చేస్తారు.
- కృష్ణా జిల్లా గన్నవరంలోని అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు కోసం కొత్తగా 25 పోస్టులు మంజూరు.
- విజయవాడ విద్యాధరపురంలో 13వ వార్డులో ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటుకు 0.92 సెంట్ల భూమి కేటాయింపు.
- పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం సంచాం గ్రామంలోని 44.97 ఎకరాలు ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయింపు.



ఏసీబీ మరింత పటిష్ఠం

25 ఏళ్ల తర్వాత పూర్తిస్థాయి సిబ్బంది

అమరావతి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): అవినీతిపరుల భరతం పడుతోన్న ఏసీబీని రాష్ట్ర ప్రభుత్వం మరింత బలోపేతం చేసింది. ప్రస్తుతమున్న సిబ్బంది సరిపోవడంలేదని, అదనంగా 419 మందిని కేటాయించాలని ఏసీబీ డీజీ ఆర్పీ ఠాకూర్ చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. సచివాలయంలో బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశం ఏసీబీకి 350 అదనపు పోస్టుల మంజూరు చేసేందుకు పచ్చజెండా ఊపింది. దీంతో పలు జిల్లాల్లో ఏసీబీకి సిబ్బంది కొరత తీరబోతోంది. ఏపీని అవినీతిరహిత రాష్ట్రంగా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న సీఎం చంద్రబాబు ఏసీబీకి అందిస్తోన్న సహకారం చరిత్రలో ఎన్నడూ లేదని ఏసీబీ డీజీ ఆర్పీ ఠాకూర్ అన్నారు. ఏసీబీ చరిత్రలో ప్రభుత్వాల నుంచి ఇంత సహకారం ఎన్నడూ చూడలేదన్నారు. రాష్ట్ర విభజన నాటికి ఒక్క జిల్లాలో కూడా ఏసీబీకి సొంత భవనం లేదని, సరిగ్గా ఏడాదిలో ఐదు పూర్తికాగా.. నిర్మాణంలో ఉన్న మిగతా 8 ఈ ఏడాది మే లోపు ప్రారంభం అవుతాయన్నారు. అవినీతి కేసుల్లో శిక్షల శాతం పెంచేందుకు వినియోగిస్తున్న టెక్నాలజీకి నిధులిచ్చిన సీఎం వీటి విచారణకు ఐదు ప్రత్యేక కోర్టులు మంజూరు చేశారని చెప్పారు. అవినీతి సొమ్ము జప్తునకు రూపొందించిన కొత్త చట్టాలకు సైతం త్వరలో ఆమోదం లభించే అవకాశం ఉందన్నారు.

భూ రికార్డులు సరిచేయడమెలా?!

▸ మంత్రివర్గ సమావేశంలో 'భూధార్'పై చర్చ

▸ ఆర్‌టీజీ లెక్కలతో విభేదించిన మంత్రులు

అమరావతి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): భూముల సరిహద్దులు క్షేత్రస్థాయిలో ఎలా ఉన్నాయో అదేవిధంగా రికార్డుల్లోనూ ఏకరూపత తెచ్చే అంశంపై బుధవారం మంత్రివర్గం సమావేశంలో చర్చ జరిగింది. దీనిపై మరికొంత లోతుగా అధ్యయనం చేసి పరిష్కార మార్గాలు వెతకాలని నిర్ణయించారు. భూ రికార్డుల ప్రక్షాళనకు చేపట్టిన 'భూధార్' కార్యక్రమంపై ఐటీ సలహాదారు జె. సత్యనారాయణ ప్రజంటేషన్ ఇచ్చారు. కృష్ణాజిల్లాలో మూడు ప్రాంతాల్లో లైడార్ టెక్నాలజీ ద్వారా ఏరియల్ సర్వే చేయించామని, క్షేత్ర స్థాయిలో భూముల సరిహద్దులు ఎలా ఉన్నాయో సమగ్రంగా వచ్చిందని చెప్పారు. కానీ ప్రస్తుతం యజమానుల వద్ద ఉన్న డాక్యుమెంట్లలో వివరాలకు... ఈ సర్వేకు సరిపోవడం లేదని తెలిపారు. 72శాతం భూముల వివరాలు మాత్రమే డాక్యుమెంట్లతో సరిపోతున్నాయని పేర్కొన్నారు. సర్వేలో నమోదైన సరిహద్దుల ప్రకారం రైతులు తమ డాక్యుమెంట్లలో సవరణలకు అంగీకరిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఏరియల్ సర్వేకు అనుగుణంగా భూమి కొలతలు నిర్ధారించి ఆ వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేస్తే ఇకపై భూ తగాదాలు ఉండబోవని ఆయన వివరించారు. రెవెన్యూ, సర్వే శాఖ, ఐటీ అధికారులు కలసి ఈ సమస్యను ఎలా పరిష్కరించాలో ఆలోచించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారంపై రియల్ టైం గవర్నెన్స్ కేంద్రం తరపున అహ్మద్‌బాబు ఇచ్చిన లెక్కలతో కొందరు మంత్రులు విభేదించారు. గ్రామీణ ప్రాంతాల్లో పక్కా ఇళ్ల కోసం వచ్చిన 10లక్షల దరఖాస్తులను ఆర్థికేతర సమస్యగా పేర్కొంటూ ఆర్‌టీజీ కేంద్రం వాటిని ఆ శాఖకు బదిలీ చేసింది. దీనిపై గృహ నిర్మాణ మంత్రి కాల్వ శ్రీనివాసులు అభ్యంతరం తెలిపారు. దీంతో పొరపాటు జరిగిందని, వాటిని సరిగ్గా చూసుకోకుండా గృహ నిర్మాణశాఖకు బదిలీ చేశామని అహ్మద్‌బాబు అంగీకరించారు. వెంటనే ఆర్అండ్‌బీ, పంచాయితీరాజ్ శాఖల నుంచీ అభ్యంతరాలు రావడంతో ఆర్‌టీజీలో వినతుల పరిశీలనపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని సీఎస్ దినేశ్ కుమార్ సూచించారు. మంత్రివర్గ సమావేశానికి వచ్చేముందే ఆర్‌టీజీ అధికారులు లెక్కలను పరిశీలించుకొని రావాలని సీఎం వ్యాఖ్యానించారు. మంత్రులు మరింత శ్రద్ధపెట్టి కేంద్రం నుంచి మరిన్ని ఎక్కువ నిధులు పొందే ప్రయత్నం చేయాలన్నారు.



కూతురితో సెరెనా



చాంపియన్ ఆసీస్

• ముక్కోణపు ఫైనల్లో కివీస్‌పై గెలుపు

ఆక్లండ్: న్యూజిలాండ్‌తో బుధవారం వర్షం బారిన పడిన ముక్కోణపు టీ-20 సిరీస్ ఫైనల్లో ఆస్ట్రేలియా 19 పరుగుల (డక్‌వర్త్ లూయిస్)తో గెలుపొందింది. అయితే దశాంశమానం తేడాతో త్రుటిలో నెంబర్ వన్ ర్యాంక్‌కు చేరుకొనే అవకాశం కోల్పోయింది. లేదంటే ఆసీస్ తొలిసారిగా టీ-20 ర్యాంకింగ్స్‌లో టాప్‌లో నిలిచేది. టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 150 పరుగులే చేయగలిగింది. న్యూజిలాండ్ జట్టులో రాస్ టేలర్ (43 నాటౌట్)దే అత్యధిక స్కోరు. మన్రో (29), గప్తిల్ (21) పర్లేదనిపించారు. లక్ష్య ఛేదనలో ఆసీస్ ఓపెనర్లు వార్నర్ (23 బంతుల్లో 25), షార్ట్ (30 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 50) అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. ఎనిమిది ఓవర్లలోనే 72 పరుగులు జోడించి జట్టును విజయం దిశ గా నడిపించారు. ఆస్ట్రేలి యా 14.4 ఓవర్లలో 121/3 ఉన్న దశలో మ్యాచ్‌ను వరుణుడు అడ్డుకున్నాడు. వర్షం ఆగకపోవడంతో డక్‌వర్త్ లూయిస్ నిబంధన ప్రకారం ఆసీస్ 19 పరుగులతో విజయం సాధించినట్టు అంపైర్లు ప్రకటించారు. దాంతో ఇంగ్లండ్ మూడోజట్టుగా జరిగిన ఈ టోర్నీలో ఐదు మ్యాచ్‌ల్లో ఒక్క ఓటమి కూడా లేకుండా వార్నర్ సేన ట్రోఫీని కైవసం చేసుకుంది.

'నెంబర్ వన్'పై గందరగోళం

టీ-20ల్లో నెంబర్ వన్ ర్యాంకింగ్‌పై గందరగోళం ఏర్పడింది. ర్యాంకులపై ఐసీసీ ప్రకటించిన లెక్కలు తప్పని తేలింది. కివీస్, ఇంగ్లండ్‌లతో జరిగిన ముక్కోణపు సిరీస్‌లో అజేయంగా నిలిస్తే టాప్ ర్యాంక్ ఆసీస్‌దేనని గత వారం ఐసీసీ లెక్కలు వేసింది. కానీ ముక్కోణపు సిరీస్‌లో ఆస్ట్రేలియా అజేయంగా నిలిచినా.. దశాంశమానం తేడాతో పాకిస్థాన్ జట్టే అగ్రస్థానంలో కొనసాగుతోంది. 125.65 పాయింట్లతో ఆసీస్ రెండోస్థానంలో ఉండగా, 125.84 పాయింట్లతో పాక్ టాప్‌లోనే నిలిచింది.

బౌలర్ తలను తాకి.. సిక్సర్!



ఆక్లండ్: బ్యాట్స్‌మన్ కొట్టిన బంతి బౌండ్రీలైన్ దాటే క్రమంలో బౌలర్ తలను తాకి సిక్సర్ వెళ్తే...వామ్మో వింటే ఒళ్లు జలదరిస్తుంది. కాంట్‌బర్రీ కెప్టెన్ ఆండ్రూ ఎలిస్ వేసిన బంతిని ఆక్లండ్ జట్టు ఓపెనర్ జీత్ రావల్ బలంగా కొట్టాడు. అయితే ఆ బంతి ఎలిస్ తలను తాకుతూ బౌండరీ అవల పడింది. అంపైర్ దానిని సిక్సర్‌గా ప్రకటించాడు. కాగా..ఎలిస్ తలకు బంతి తాకడంతో మైదానంలోని ఆటగాళ్లు, అంపైర్లు, స్టేడియంలోని ప్రేక్షకులు ఆందోళన చెందారు. కానీ బంతికి చేతిని అడ్డం పెట్టడంతో..ఎలిస్‌కు ప్రమాదం తప్పింది. దాంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

కుమ్మేసిన క్లాసెన్, డుమిని!

• రెండో టీ-20లో సఫారీల గెలుపు • మనీష్, ధోనీ మెరుపులు వృథా

సిరీస్ లక్ష్యంగా బరిలోకి దిగిన టీమిండియాకు షాక్! తొలి టీ-20లో చిత్తుగా ఓడిన సౌతాఫ్రికా చావోరేవో పోరులో చెలరేగి ఆడింది..! రెండో టీ-20లో భారత్‌ను ఓడించి సిరీస్ ఆశలు సజీవంగా నిలబెట్టుకుంది..! రోహిత్, విరాట్ విఫలమైనా.. మనీష్ పాండే, మహేంద్రసింగ్ ధోనీ మెరుపులతో భారీ స్కోరు చేసినా.. బౌలింగ్ వైఫల్యంతో భారత్ దాన్ని కాపాడుకోలేకపోయింది..! హిన్రిచ్ క్లాసెన్ కొడితే సిక్సర్ కొట్టాలన్నట్టుగా చెలరేగి ఆడుతూ పర్యాటక బౌలర్లపై తన కసినంతా తీర్చుకున్నాడు..! కెప్టెన్ డుమిని కూడా చెలరేగి ఆడడంతో కొండంత లక్ష్యాన్ని సౌతాఫ్రికా సునాయాసంగా ఛేదించింది..! భారత్‌ను దెబ్బకు దెబ్బ తీసి 1-1తో సిరీస్ సమం చేసింది..! శనివారం జరిగే మూడో మ్యాచ్‌ను ఆసక్తికరంగా మార్చింది..!



డుమిని (64 నాటౌట్)

సెంచూరియన్: తొలి టీ-20లో ఓటమి నుంచి దక్షిణాఫ్రికా వెంటనే తేరుకుంది. హిన్రిచ్ క్లాసెన్ (30 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్సర్లతో 69) వీరబాదుడుకు తోడు జేపీ డుమిని (40 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 64 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోవడంతో బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 189 పరుగుల లక్ష్యాన్ని సౌతాఫ్రికా మరో 8 బంతులు మిగిలుండగానే నాలుగు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. అంతకుముందు మనీష్ పాండే (48 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 79 నాటౌట్), ధోనీ (28 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 52 నాటౌట్) ధనాధన్ బ్యాటింగ్‌తో విజృంభించడంతో తొలుత భారత్ నాలుగు వికెట్లకు 188 పరుగుల భారీ స్కోరు చేసింది. సురేశ్ రైనా (24 బంతుల్లో 5 ఫోర్లతో 31), శిఖర్ ధవన్ (14 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 24) కూడా మెరిశారు. కానీ, బౌలర్ల వైఫల్యంతో కోహ్లీసేన ఓటమి తప్పించుకోలేకపోయింది.

క్లాసెన్ వీరబాదుడు..

ఓపెనర్ హెన్‌డ్రిక్స్ (26) మెరుపులతో భారీ ఛేదనను సౌతాఫ్రికా ధాటిగానే ఆరంభించింది. తొలి రెండు ఓవర్లలో నాలుగు పరుగులే వచ్చినా.. మూడు, నాలుగు ఓవర్లలో రెండేసి బౌండ్రీలతో హెన్‌డ్రిక్స్ జోరు చూపాడు. అయితే, మరో ఎండ్‌లో పరుగులు తీసేందుకు ఇబ్బంది పడ్డ స్మట్స్ (2)ను ఉనాద్కట్, తర్వాతి ఓవర్లో హెన్‌డ్రిక్స్‌ను శార్దూల్ అవుట్ చేయడంతో ఆతిథ్య జట్టు 38/2తో వెనుకంజ వేసింది. కానీ, ఉనాద్కట్ వేసిన తర్వాతి ఓవర్లోనే రెండు సిక్సర్లు కొట్టిన క్లాసెన్ సఫారీలపై ఒత్తిడి తగ్గించాడు. ఆ వెంటనే చాహల్ బౌలింగ్‌లో మరో భారీ సిక్సర్ కొట్టాడతను. మరో ఎండ్‌లో కెప్టెన్ డుమిని క్రీజులో పాతుకుపోయాడు. స్ట్రయిక్ రొటేట్ చేస్తూ క్లాసెన్‌కు సహకారం అందించాడు. దాంతో, క్రమంగా భారత్‌పై ఒత్తిడి మొదలైంది. స్వేచ్ఛగా ఆడిన క్లాసెన్ స్పిన్నర్ చాహల్ లక్ష్యంగా చేసుకొని స్వేచ్ఛగా షాట్లు కొట్టాడు. అతను వేసిన 11వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదాడు. అందులో రివర్స్ స్వీప్ షాట్‌తోనూ కొట్టిన సిక్సర్‌కు ప్రేక్షకులు ఆశ్చర్యపోయారు. దాంతో, ఆ ఓవర్లోనే సఫారీల స్కోరు వంద దాటగా.. పాండ్యా బౌలింగ్‌లో బౌండ్రీతో క్లాసెన్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. చాహల్ తర్వాతి ఓవర్లో క్లాసెన్ రెండు సిక్సర్లు, ఫోర్, డుమిని సిక్సర్‌తో 23 పరుగులు పిండుకోవడంతో మ్యాచ్ సఫారీల వైపు మొగ్గింది. తర్వాతి ఓవర్లో క్లాసెన్‌ను ఉనాద్కట్ అవుట్ చేసి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. కాసేపటికే పాండ్యా బౌలింగ్‌లో మిల్లర్ (5) వెనుదిరగడంతో భారత శిబిరంలో మళ్లీ ఆశలు చిగురించాయి. కానీ, చాహల్ వేసిన తర్వాతి ఓవర్లో డుమినిని స్టంపౌట్ చేసే అవకాశాన్ని ధోనీ వదిలేశాడు. దీన్ని సద్వినియోగం చేసుకున్న డుమిని... బెహర్డీన్ (16 నాటౌట్)తో జట్టును లక్ష్యానికి చేరువ చేశాడు. ఉనాద్కట్ బౌలింగ్‌లో రెండు సిక్సర్లతో మ్యాచ్‌ను ముగించాడు.

రోహిత్ డకౌట్.. మనీష్, ధోనీ ఫటాఫట్..

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ రోహిత్ (1) తానెదుర్కొన్న తొలి బంతికే గోల్డెన్ డకౌటై నిరాశ పరిచాడు. దలా రెండో ఓవర్లో అతణ్ణి వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. అంతకుముందు ఇన్నింగ్స్ మొదటి బంతికే ధవన్‌ను కూడా మోరిస్ ఎల్బీగా అవుట్ చేశాడు. కానీ, డీఆర్‌ఎస్‌లో బంతి ముందుగా బ్యాట్‌కు తగిలినట్టు తేలడంతో బతికిపోయిన ధవన్.. వన్‌డౌన్‌లో వచ్చిన సురేశ్ రైనాతో కలిసి బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. దలా బౌలింగ్‌లో ఫోర్ కొట్టిన రైనా బౌండ్రీల ఖాతా తెరవగా.. మోరిస్ వేసి న మూడో ఓవర్లో ధవన్ రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో రెచ్చిపోయాడు. ఆపై, ప్యాటర్సన్ బౌలింగ్‌లో రైనా మూడు ఫోర్లు బాదడంతో 4 ఓవర్లకే భారత్ నలభై పరుగులు చేసింది. కానీ, డుమిని బౌలింగ్‌లో బౌండ్రీ కొట్టిన ధవన్ తర్వాతి బంతికే మరో షాట్ ఆడే ప్రయత్నంలో బెహర్డీన్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఆ తర్వాతి ఓవర్లోనే భారత్‌కు మరో షాక్ తగిలింది. భీకర ఫామ్‌లో ఉన్న కెప్టెన్ కోహ్లీ (1) ఈ పర్యటనలో సింగిల్ డిజిట్‌కే అవుటయ్యాడు. ఈ దశలో రైనాతో పాటు మనీష్ పాండే కొద్దిసేపు జాగ్రత్తపడ్డారు. దాంతో 9 ఓవర్లకు పర్యాటక జట్టు 66/3తో నిలిచింది. క్రీజులో కుదురుకున్నాక పాండే ఒక్కసారిగా వేగం పెంచాడు. స్పిన్నర్ షంసి వేసిన పదో ఓవర్లో ఫోర్, రెండు సిక్సర్లతో విజృంభించాడు. రైనాను పెహ్లుక్వాయో అవుట్ చేసినా అతను ఏ మాత్రం వెనక్కు తగ్గలేదు. నాణ్యమైన షాట్లతో బౌండ్రీలు రాబట్టి స్కోరుబోర్డును పరిగెత్తించాడు. దలా వేసిన 13వ ఓవర్లో వరుస రెండు ఫోర్లు రాబట్టిన అతనికి ధోనీ నుంచి సహకారం లభించింది. గత మ్యాచ్‌లో నెమ్మదిగా ఆడి విమర్శల పాలైన మహీ ఈ పోరులో తనలోని మునుపటి హిట్టర్‌ను నిద్రలేపాడు. మనీష్ మాత్రం తనదైన షాట్లతో అలరించాడు. ఆఫ్‌స్టంప్‌నకు ఆవలగా మోరిస్ వేసిన బంతిని అక్రాస్ ద లైన్ షాట్‌తో మిడ్‌వికెట్ మీదుగా కొట్టిన భారీ సిక్సర్ అతని ఇన్నింగ్స్‌కే హైలైట్. ఆపై దలా బౌలింగ్‌లో మరో రెండు ఫోర్లు రాబట్టాడు. అప్పటికి 18 ఓవర్లకు జట్టు స్కోరు 157/4. పాండే 76 పరుగులతో సెంచరీ చేసేలా కనిపించాడు. కానీ, చివరి రెండు ఓవర్లలో మూడు బంతులు మాత్రమే ఆడే అవకాశం రావడంతో అతను ఆ మార్కు చేరుకోలేకపోయాడు. అయితే, ఆఖర్లో ధోనీ తనదైనశైలిలో చెలరేగాడు. 19, 20 ఓవర్లలో తానెదుర్కొన్న 9 బంతుల్లోనే 28 పరుగులు రాబట్టి జట్టుకు భారీ స్కోరందించాడు. మోరిస్ బౌలింగ్‌లో బౌండ్రీ, సిక్సర్ బాదిన మహీ.. చివరి ఓవర్లో ప్యాటర్సన్ వేసిన షార్ట్ బాల్‌ను ఎక్స్‌ట్రా కవర్ మీదుగా కొట్టిన సిక్సర్ ఆకట్టుకుంది.



మనీష్ పాండే (79 నాటౌట్)

స్కోరుబోర్డు

భారత్: ధవన్ (సి) బెహర్డీన్ (బి) డుమిని 24, రోహిత్ (ఎల్బీ) దలా 0, రైనా (ఎల్బీ) పెహ్లుక్వాయో 31, కోహ్లీ (సి) క్లాసెన్ (బి) దలా 1, మనీష్ (నాటౌట్) 79, ధోనీ (నాటౌట్) 52; **ఎక్స్‌ట్రాలు: 1; మొత్తం: 20 ఓవర్లలో 188/4; వికెట్ల పతనం:** 1-0, 2-44, 3-45, 4-90; **బౌలింగ్:** మోరిస్ 4-1-42-0, దలా 4-1-28-2, ప్యాటర్సన్ 4-0-51-0, డుమిని 2-0-13-1, షంసి 2-0-24-0, పెహ్లుక్వాయో 2-0-15-1, స్మట్స్ 2-0-15-0.

దక్షిణాఫ్రికా: హెన్‌డ్రిక్స్ (సి) పాండ్యా (బి) శార్దూల్ 26, స్మట్స్ (సి) రైనా (బి) ఉనద్కట్ 2, డుమిని (నాటౌట్) 64, క్లాసెన్ (సి) ధోనీ (బి) ఉనద్కట్ 69, మిల్లర్ (సి) శార్దూల్ (బి) హార్దిక్ 5, బెహర్డీన్ (నాటౌట్) 16; **ఎక్స్‌ట్రాలు: 7; మొత్తం: 18.4 ఓవర్లలో 189/4; వికెట్ల పతనం:** 1-24, 2-38, 3-131, 4-141; **బౌలింగ్:** భువనేశ్వర్ 3-0-19-0, శార్దూల్ 4-0-31-1, ఉనద్కట్ 3.4-0-42-2, హార్దిక్ పాండ్యా 4-0-31-1, చాహల్ 4-0-64-0.

మరణం అంచులదాకా వెళ్లా..

లాస్ ఏంజిల్స్: దిగ్గజ టెన్నిస్ క్రీడాకారిణి సెరెనా విలియమ్స్ బిడ్డకు జన్మనివ్వడం కోసం దాదాపు ఏడాది ఆటకు దూరంగా ఉంది. గత సెప్టెంబరులో కూతురుకు జన్మనిచ్చిన ఆమె..ఆ చిన్నారికి ఒలింపియా అని పేరు పెట్టుకొని మాతృత్వ మధురిమలు ఆస్వాదిస్తోంది. కానీ ప్రస వం అనంతరం సెరెనా తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంది. ఓ దశలో ఆమె బతకడం కూడా కష్టమని ఆందోళన చెందారు. హార్ట్‌బీట్ బాగా పెరగడంతో సెరెనాకు అత్యవసరంగా సిజేరియన్ చేయాల్సి వచ్చింది. శస్త్రచికిత్స విజయవంతం అయినా అనంతరం ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టడంతో ఆమె తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. 'బిడ్డకు జన్మనిచ్చాక దాదాపు చావుదాకా వెళ్లొచ్చా' అని సెరెనా బుధవారం చెప్పుకొచ్చింది. ఆరు రోజులపాటు మృత్యువుతో పోరాడినట్టు తెలిపింది. 2001లోనూ ఓసారి సెరెనాకు ఇలాంటి సమస్యే ఎదురైంది. అప్పట్లో ఓ రెస్టారెంట్‌లో అద్దం పగిలి గాజు ముక్క ఒకటి ఎగిరి వచ్చి సెరెనా కాలికి తగలడంతో రక్తం గడ్డకట్టుకుపోయింది. ఆ గాయం నుంచి బయటపడేందుకు ఆమెకు ఏడాది పట్టింది. 'నా వైద్య చరిత్ర దృష్ట్యా.. రక్తం గడ్డకట్టే సమస్యతో ఎప్పుడు ప్రాణం పోతుందోనని భయపడుతుండేదానిని' అని సెరెనా పేర్కొంది.

పావనికి కాంస్యం



విశాఖపట్నం (స్పోర్ట్స్): ఆంధ్ర లిఫ్టర్ కేవీఎల్ పావనీకుమారి జాతీయ యూత్, జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించింది. ఇక్కడి పోర్టు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఈ పోటీల యూత్ మహిళల 44 కిలోల విభాగంలో పాల్గొన్న పావని...స్నాచ్‌లో 57, క్లీన్ అండ్ జర్క్‌లో 63... మొత్తంగా 129 కిలోల బరువెత్తి కాంస్య పతకం సాధించింది. ఇదే కేటగిరీలో మహారాష్ట్రకు చెందిన కుషాలి గంగుర్దే స్నాచ్‌లో 61 కిలోల బరువెత్తి రజత పతకంతో సరిపెట్టుకున్నది. మణిపూర్‌కు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి ఊర్మిళాదేవి కొత్త రికార్డును నెలకొల్పేందుకు చేసిన యత్నంలో విఫలమైనా స్నాచ్‌లో 60 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్‌లో 78 కిలోలు, మొత్తం 138 కిలోల బరువెత్తి స్వర్ణ పతకం సాధించింది.

అమ్మాయిల ఆట రద్దు

• నాలుగో టీ-20 వర్షార్పణం

సెంచూరియన్:వరుసగా రెండో సిరీస్‌పై గురిపెట్టిన భారత మహిళల జట్టు ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. సౌతాఫ్రికాతో నాలుగో టీ-20 మ్యాచ్ వర్షం కారణంగా అర్ధంతరంగా రద్దయింది. ఈ పోరులో నెగ్గి మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్ గెలవాలనుకున్న టీమిండియా ఆఖరి పోరు వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా 15.3 ఓవర్లకు 130/3 స్కోరుతో ఉన్నప్పుడు వర్షంతో ఆట నిలిచింది. ఓపెనర్లు లిజెల్లీ లీ (58 నాటౌట్), కెప్టెన్ వాన్ నీకెర్క్ (55) తొలి వికెట్‌కు 103 రన్స్ జోడించారు. అయితే, భారత బౌలర్లు వెంటవెంటనే 3 వికెట్లు పడగొట్టి రేసులో కొచ్చారు. కానీ, పర్యాటక జోరుకు బ్రేకులు వేసేలా వర్షం రావడం.. తర్వాత ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ఐదు టీ-20ల సిరీస్‌లో ప్రస్తుతం భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. 24న చివరి మ్యాచ్ జరగనుంది.



అలినా జగితోవా



లిండ్సే వోన్



మారిట్ బోర్గెన్

'వింటర్'లో రికార్డుల జోరు

ప్యాంగ్‌చాంగ్: టీనేజ్ సంచలనం అలినా జగితోవా, స్కీయింగ్ బ్యూటీ లిండ్సే వోన్, వెటరన్ స్టార్ మారిట్ బోర్గెన్.. ఈ ముగ్గురే బుధవారం వింటర్ ఒలింపిక్స్ పోటీల్లో ప్రత్యేక ఆకర్షణ. వీరిలో తొలిసారి విశ్వక్రీడల్లో తలపడుతున్న 15ఏళ్ల రష్యన్ చిన్నది జగితోవా ఫిగర్ స్కేటింగ్‌లో ప్రపంచ రికార్డును బద్దలు కొట్టింది. తన చివరి ఒలింపిక్స్‌లో స్వర్ణంతో సత్తా చాటుతుందనుకున్న 33ఏళ్ల అమెరికా స్కీయర్ లిండ్సే వోన్ కాంస్యంతో వీడ్కోలు పలకగా.. నార్వేకు చెందిన 37ఏళ్ల మారిట్ క్రాస్ కంట్రీ స్కీయింగ్‌లో ఓవరాల్‌గా 14వ పతకంతో వింటర్ ఒలింపిక్స్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన అథ్లెట్‌గా నిలవడం విశేషం. ఫిగర్ స్కేటింగ్ టీమ్ ఈవెంట్ షార్ట్ ప్రోగ్రామ్‌లో రష్యాకు చెందిన 15ఏళ్ల జగితోవా రికార్డుస్థాయిలో 240 పాయింట్లు స్కోరుచేసి.. అంతకంటే ముందు తన దేశానికే చెందిన మద్వెదెవా చేసిన 238 పాయింట్ల ప్రపంచ రికార్డును బద్దలుకొట్టింది. ఇలా జగితోవా అత్యధిక స్కోరు నమోదుచేసి తన జట్టును ఫైనల్ చేర్చడంలో కీలక పాత్ర పోషించింది. ఇక మహిళల స్కీయింగ్‌లో గత ఒలింపిక్స్ (2014 సోచి)లో విజేతగా నిలిచి ఫేవరెట్‌గా ఈసారి బరిలోకి దిగిన అమెరిన్ స్టార్ లిండ్సే వోన్‌కు ఈసారి నిరాశే ఎదురైంది. 33ఏళ్ల లిండ్సే మూడోస్థానంలో నిలిచి కాంస్య పతకంతో వింటర్ ఒలింపిక్స్‌కు బైబై చెప్పింది. సోఫియా గాజియా (ఇటలీ)కు స్వర్ణం, రాగన్‌హిల్డ్ మోవిన్‌కెల్ (నార్వే)కు రజతం దక్కాయి. మహిళల క్రాస్‌కంట్రీ స్కీయింగ్ స్ప్రింట్ ఫ్రీ టీమ్ ఈవెంట్‌లో నార్వే జోడీ మారిట్ బోర్గెన్- ఓలె ఎయినర్ కాంస్య పతకం సాధించింది. 37ఏళ్ల బోర్గెన్‌కిది కెరీర్‌లో 14వ ఒలింపిక్ పతకం. దీంతో సోవియట్ జిమ్నాస్ట్ లారిసా లాత్నినా (18 పతకాలు) తర్వాత వింటర్ గేమ్స్ చరిత్రలో అత్యధిక పతకాలు నెగ్గిన అథ్లెట్‌గా బోర్గెన్ రికార్డు సృష్టించింది.

నన్ను ఫిక్స్ చేయమన్నారు!

కౌలాలంపూర్: బ్యాడ్మింటన్‌లో కూడా ఫిక్సింగ్ కలకలం మొదలైంది. మ్యాచ్‌ను ఫిక్స్ చేయాల్సిందిగా బుకీలు ఓసారి తనను సంప్రదించారని.. అయితే దానిని తిరస్కరించానని మలేసియా స్టార్ షట్లర్ లీ చోంగ్ వి వెల్లడించాడు. ఫిక్సింగ్ ఆరోపణల విచారణను ఎదుర్కొంటున్న ఇద్దరు సహచర క్రీడాకారులను చూసి తలదించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని లీ ఆవేదన వ్యక్తం చేశాడు. దేశ గౌరవమే తనకు ముఖ్యమని చెప్పాడు. ఫిక్సింగ్ ఆరోపణలపై ఇద్దరు మలేసియా ప్లేయర్లను బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బీడబ్ల్యూఎఫ్) ఈ నెల చివర్లో విచారించనుంది. అయితే ఫిక్సర్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరూ థామస్ కప్‌లో కూడా పాల్గొన్నారని సమాచారం.



లీ చోంగ్ వి



కజకిస్థాన్‌లోని అల్మాటీలో ఇటీవల ముగిసిన ఇండో-కజక్ మాస్టర్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన ఏపీ క్రీడాకారులను సచివాలయంలో అభినందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

25 నుంచి సూర్యలంకలో జాతీయ బీచ్ కబడ్డీ

బాపట్ల: గుంటూరుజిల్లా బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరం జాతీయస్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు ముస్తాబైంది. ఆంధ్రప్రదేశ్ కబడ్డీ సంఘం నిర్వహించనున్న ఈ పోటీలను వేగేశ్న ఫౌండేషన్ ఛైర్మన్ వేగేశ్న నరేంద్రవర్మ స్పాన్సర్ చేస్తున్నారు. ఈనెల 25 నుంచి 28 వరకు ప్రతిరోజు సాయంత్రం 4 నుంచి 9 గంటల వరకు పోటీలు జరుగుతాయి. 25 రాష్ట్రాల నుంచి 25 మహిళల, 25 పురుషుల జట్లు పోటీల్లో పాల్గొంటాయి. పోటీలను డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు.

ఇక తెలుగులో ఈ-మెయిల్ అడ్రస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ఇప్పటివరకు ఇంగ్లిష్‌కే పరిమితమైన ఈ-మెయిల్ అడ్రస్.. ఇప్పుడు తెలుగులోనూ అందుబాటులోకి వచ్చింది. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మైక్రోసాఫ్ట్ సంస్థ బుధవారం ఈ నిర్ణయం తీసుకుంది.



తెలుగుతోపాటు హిందీ, తమిళం, ఉర్దూ, మరాఠీ, బెంగాలీ, పంజాబీ, గుజరాతీ, సింధీ, బోడో, డోగ్రి, కొంకణి, మైథిలి, మణిపురీ, నేపాలీ భాషల్లోనూ ఈ-మెయిల్ అడ్రస్‌లను మైక్రోసాఫ్ట్ అందుబాటులోకి తెచ్చింది. భవిష్యత్తులో యాప్‌లు, ఇతర సర్వీసుల్లోనూ ఈ భాషలను అందుబాటులోకి తెస్తామని ప్రకటించింది. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో మాతృభాష అవరోధం కాకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇండియా సీవోవో మిథుల్ పటేల్ తెలిపారు. కాగా, డొమైన్ల రిజిస్ట్రేషన్ల సంఖ్య 33.24కోట్లకు చేరిందని ఇంటర్నెట్ సెక్యూరిటీ సంస్థ వెరిసైన్ ప్రకటించింది. 2017 చివరి మూడు నెలల్లో 17లక్షల డొమైన్లు రిజిస్టర్ అయినట్లు పేర్కొంది.

తెలుగులోనూ ఈ-నామ్ వెబ్‌సైట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: ఈ-నామ్ (ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్) వెబ్‌సైట్ తెలుగులోనూ అందుబాటులోకి వచ్చింది. ఇప్పటివరకు హిందీ, ఇంగ్లిష్ భాషల్లో మాత్రమే ఉన్న



ఈ వెబ్‌సైట్‌ను తెలుగుతోపాటు గుజరాతీ, మరాఠీ, తమిళ్, బెంగాళీ, ఒడియా వంటి ఆరు ప్రాంతీయ భాషల్లో అందుబాటులోకి తీసుకువచ్చారు. దీన్ని బుధవారం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాధా మోహన్‌సింగ్ ఆవిష్కరించారు. ఈ-నామ్ మొబైల్ యాప్‌లోనూ పలు కొత్త ఫీచర్లను రూపొందించారు. బీమ్, ఇతర యాప్‌ల ద్వారా మార్కెటింగ్ లావాదేవీలు కొనసాగించే సౌకర్యాన్ని రైతులకు కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ-నామ్ ద్వారా రైతులకు ఆన్‌లైన్ మార్కెటింగ్ సౌకర్యాలు పెరిగాయని, ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. దేశంలో ప్రస్తుతం 479 మార్కెట్లు ఈ-నామ్ పరిధిలో ఉన్నాయని, వచ్చే నెల నాటికి ఆ సంఖ్య 585కు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వడ్డీరేటును 8.55 శాతానికి తగ్గించిన ఈపీఎఫ్‌వో



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21 : ఉద్యోగుల పీఎఫ్ వడ్డీరేటును 2017-18 సంవత్సరానికి ఈపీఎఫ్‌వో బుధవారం 8.55 శాతానికి తగ్గించింది. వడ్డీరేటును తగ్గించడం వరుసగా ఇది మూడోసారి. 2015-16లో ఈ వడ్డీరేటు 8.80 శాతం, 2016-17లో 8.65 శాతంగా ఉండింది. ఈ ఆర్థిక సంవత్సరం 8.65 శాతం వడ్డీరేటు కొనసాగించడానికి ఈపీఎఫ్‌వో తన పెట్టుబడుల్లో కొంత భాగం (రూ.2,886 కోట్ల విలువ చేసే) ఈ నెలలో ఎక్స్‌చేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (ఈటీఎఫ్) లో విక్రయించింది. ఫలితంగా సంస్థ రూ.1,054 కోట్ల రిటర్నులు ఆర్జించింది. 2015 ఆగస్టు నుంచి ఈపీఎఫ్‌వో.. ఈటీఎఫ్‌లో పెట్టుబడులు పెడుతోంది. ఇప్పటి వరకు రూ.44,000 కోట్లు పెట్టుబడి పెట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ గాంగ్వర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో భవిష్యత్తు గురించి అంచనా వేయడం కష్టమన్నారు. గత ఆర్థిక ఏడాది ఉద్యోగులకు 8.65 శాతం వడ్డీ చెల్లించామని, ఫలితంగా రూ.695 కోట్లు మిగిలాయి అని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 8.55 శాతం వడ్డీ చెల్లించాలని నిర్ణయించామని ఈపీఎఫ్‌వో ట్రస్టీల సమావేశం అనంతరం మంత్రి చెప్పారు.



13కాదు.. పదే

మొబైల్ నంబర్ అంకెల్లో ఎలాంటి మార్పు లేదు

టెలికం ఆపరేటింగ్ సంస్థల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: "మీ మొబైల్ నంబర్ ఇక నుంచి 13 అంకెల్లో ఉండబోతోంది. ఈ ఏడాది చివరి వరకు అన్ని నంబర్లు మారిపోతాయి.." అంటూ బుధవారం సాయంత్రం వరకు మీడియాలో, సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. అయ్యో.. ప్రస్తుతం ఉన్న 10 అంకెలనే గుర్తుంచుకోలేకపోతున్నాం.. ఇక 13 అయితే ఎలా అని బాధపడుతున్నారా?! బాధపడకండి! మీ నంబర్ 13 అంకెల్లోకి మారే ప్రసక్తే లేదు! మారేది కేవలం మిషన్ టు మిషన్ సిమ్ నంబర్లు మాత్రమే. ఈ విషయాన్ని ఎయిర్‌టెల్, రిలయెన్స్ జియో వంటి టెలికం ఆపరేటింగ్ సంస్థలతోపాటు సెల్యూలార్ ఆపరేషన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ధ్రువీకరించాయి. సాధారణ మొబైల్ నంబర్లు ఎప్పటిలాగే 10 అంకెలతో కొనసాగుతాయని, కొత్తగా వచ్చే మొబైల్ సిమ్‌ల విషయంలోనూ ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశాయి. అన్ని టెలికం ఆపరేటర్లకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ఇటీవల జారీ చేసిన ఆదేశాలు తప్పుగా ప్రచారమయ్యాయని, దీంతో కోట్లాది మంది వినియోగదారులు ఆందోళనకు గురయ్యారని తెలిపాయి. మిషన్ టు మిషన్ సిమ్ నంబర్లను 13 అంకెలుగా అభివృద్ధి చేయాలని డీఓటీ ఆదేశించిందని వెల్లడించాయి. మిషన్ టు మిషన్ సిమ్‌లను స్మార్ట్ ఎలక్ట్రిసిటీ మీటర్లు, వాహనాల ట్రాకింగ్, ట్రాఫిక్ నియంత్రణ, టెలిమెడిసిన్, విమానాల నిర్వహణ వంటి వ్యవస్థల్లో ఉపయోగిస్తారు. సిమ్ కార్డుల నంబర్లు ప్రస్తుతం 10 అంకెలుగా ఉండగా భద్రతా కారణాల దృష్ట్యా 13 అంకెలుగా అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 వరకు అభివృద్ధి చేయాలని డీఓటీ స్పష్టం చేసింది. వీటిని జూలై 1 నుంచి 13 అంకెల నంబర్లతో అందుబాటులోకి తేవాలని ఆదేశించింది.



నరిసెట్టి రాజుకు అవార్డు అందజేస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, చిత్రంలో యార్లగడ్డ, జస్టిస్ లావు నాగేశ్వరరావు

పారదర్శకతతోనే పత్రికలకు విశ్వసనీయత

- **ఉపరాష్ట్రపతి వెంకయ్య**
- **నరిసెట్టి రాజుకు చందూర్ పురస్కార ప్రదానం**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటిస్తే పత్రికల ప్రమాణాలు, విశ్వసనీయత పెరుగుతాయని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చెప్పారు. మీడియా సత్యానికి దగ్గరగా, సంచలనానికి దూరంగా ఉండాలని.. జర్నలిస్టులంటే సమాజాన్ని అద్దంలో చూపేవారని అన్నారు. ప్రముఖ అంతర్జాతీయ జర్నలిస్టు నరిసెట్టి రాజుకు బుధవారం ప్రతిష్ఠాత్మక ఎన్.ఆర్.చందూర్ అవార్డును ప్రదానం చేసిన అనంతరం వెంకయ్య మాట్లాడుతూ.. రాజకీయ పార్టీలే పత్రికలు నడిపితే నిష్పాక్షికత ఉండదన్నారు. కొందరు వ్యక్తుల కోసం పత్రికలు నడపడం వల్ల మీడియా విలువ పడిపోతుందని చెప్పారు. మీడియాకు స్వీయనియంత్రణ అవసరమన్నారు. స్వాతంత్ర్య పోరాట కాలం నుంచి ఇప్పటివరకూ తెలుగు జర్నలిస్టులు సత్తా చాటుతూనే ఉన్నారన్నారు. సీనియర్ జర్నలిస్టు నరిసెట్టి ఇన్నయ్య కుమారుడైన నరిసెట్టి రాజును చిన్నప్పుడు చూశానని.. ఇప్పుడాయన వాల్‌స్ట్రీట్ జర్నల్, వాషింగ్టన్ పోస్ట్ వంటి అంతర్జాతీయ పత్రికలకు మేనేజింగ్ ఎడిటర్ స్థాయికి ఎదగడం మనందరికీ గర్వకారణమన్నారు. రాజు భారత్‌లో మింట్ లాంటి బిజినెస్ పత్రికను స్థాపించి అత్యధిక సర్క్యులేషన్ ఉన్న పత్రికగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ విధానాలను విమర్శనాత్మకంగా విశ్లేషించే బాధ్యత పత్రికలకున్నదని చెప్పారు. పత్రికలపై నియంత్రణ విధించేందుకు కోర్టులు కూడా వ్యతిరేకమని, పత్రికలే స్వీయ నియంత్రణ విధించుకోవాలని స్పష్టం చేశారు.

మృతభాషగా తెలుగు: యార్లగడ్డ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): తెలుగు మృత భాషగా మారుతోందని మాజీ ఎంపీ, కేంద్రీయ హిందీ సమితి సభ్యులు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు భాషకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, వాడుకలో లేని భాష భవిష్యత్తులో మనుగడ సాధించలేదని ఆయన అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ప్రాథమిక విద్య తెలుగులోనే ఉండాలని చెబుతున్న ప్రభుత్వాలు దాని అమలుతో విఫలమవుతున్నాయన్నారు. తెలుగులో నామఫలకాలు పెట్టాలని ఆయన లక్ష్మీప్రసాద్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీ భవన్ డిప్యూటీ కమిషనర్ సూర్యనారాయణ, ఆంధ్రా అసోసియేషన్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

టీడీపీకి వంటేరు గుడ్‌బై?

వచ్చేనెల్లో కాంగ్రెస్‌లో చేరిక?

హైదరాబాద్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): టీడీపీ-టీఎస్ నుంచి మరో ఇద్దరు సీనియర్ నాయకులు సైకిల్ దిగబోతున్నారా? ఈ నేతలపై కాంగ్రెస్ నుంచి ఒత్తిడి వస్తోందా? అంటే.. అవుననే పార్టీ వర్గాల నుంచి సమాధానం వస్తోంది. పాత కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ ముఖ్య నేతతో పాటు, గజ్వేల్‌కు చెందిన టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి వచ్చేనెలలో కాంగ్రెస్‌లో చేరేందుకు భూమిక సిద్ధమైంది. గత ఎన్నికల్లో ఆయన గజ్వేల్ నుంచి సీఎం కేసీఆర్‌కు గట్టిపోటీ ఇచ్చారు. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన నర్సారెడ్డి టీఆర్ఎస్‌లో చేరిపోయారు. ఆయనకు రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కింది. దీంతో, గజ్వేల్‌లో గట్టి నాయకుడి కోసం అన్వేషించిన కాంగ్రెస్ పార్టీ వంటేరుపై దృష్టి సారించింది. ఒక దశలో ఆయన టీఆర్ఎస్‌లో చేరుతారన్న ప్రచారం జరిగింది. కొద్దిరోజులుగా సమీకరణాలు మారడంతో ఆయన కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధం అవుతున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై గట్టిగా పోరాడిన వంటేరు... టీడీపీ నాయకత్వం పట్ల అసంతృప్తిగా ఉన్నారు. కొద్దిరోజుల నుంచి ఆయన ఎన్టీఆర్ భవన్‌కూ దూరంగా ఉంటున్నారు. ఓయూ ఘటనకు సంబంధించిన కేసులో తాను చంచల్‌గూడ జైలులో ఉన్నప్పుడు పార్టీ పట్టించుకోలేదని ఆయన అసంతృప్తిగా ఉన్నట్లు అనుచరులు చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి ఒత్తిడి వస్తున్నా చంద్రబాబుతో చర్చించిన తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకోవాలని ఆయన యోచిస్తున్నారు.

తెలంగాణ సీఎం సోదరి మృతి

- **అంత్యక్రియల్లో పాల్గొన్న కేసీఆర్**

అల్వాల్/హైదరాబాద్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి విమలాబాయి(86) కన్నుమూశారు. గత కొద్దిరోజులుగా సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆమె బుధవారం అక్కడే తుది శ్వాస విడిచారు.



ఆస్పత్రి నుంచి విమలాబాయి భౌతిక కాయాన్ని అల్వాల్‌లోని స్వగృహానికి తరలించారు. విమలాబాయి కేసీఆర్‌కు రెండో సోదరి. సీఎంకు మొత్తం 9 మంది సోదరీమణులు ఉన్నారు. మధ్యాహ్నం అల్వాల్ చేరుకొన్న కేసీఆర్ సోదరి మృతదేహాన్ని చూసి ఒక్కసారిగా విలపించారు. బంధువులు ఓదార్చినప్పటికీ ఆయన జేబురుమాలు అడ్డుపెట్టుకొని ఏడవడం కనిపించింది. అనంతరం ఆయన ఆర్టీసీ కాలనీలోని శ్మశాన వాటికలో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



తాజ్‌మహల్ సమాధే..

శివాలయం కాదు

- **పురావస్తు శాఖ స్పష్టీకరణ**

ఆగ్రా, ఫిబ్రవరి 21: ప్రపంచ సుందర కట్టడం- తాజ్ మహల్ - మొఘల్ చక్రవర్తి షాజహాన్, ఆయన భార్య ముంతాజ్‌ల సమాధే తప్ప శివాలయం కాదని పురావస్తు శాఖ (ఏఎస్ఐ) తేల్చిచెప్పింది. ఈ మేరకు ఆగ్రా కోర్టులో ఓ అఫిడవిట్ దాఖలు చేసింది. ముంతాజ్ స్మృతి చిహ్నంగా షాజహాన్ ఈ ప్రేమమందిరాన్ని నిర్మించాడని ఏఎస్ఐ తరపు న్యాయవాది అంజనీ శర్మ అఫిడవిట్‌లో తెలిపారు. అది సమాధి కాదని, 'తేజోమహాలయ్' పేరుతో ఉన్న శివాలయమని చేస్తున్న వాదనలు ఊహాజనితమని పేర్కొన్నారు. తాజ్ దేశ సంస్కృతీ చిహ్నమని, ఒక ఘన చరిత్రకు సాక్షి అని, దీన్ని పేరు మార్చడం వారసత్వ సాంస్కృతిక చరిత్రను కాలరాయడమే అవుతుందని ఏఎస్ఐ పేర్కొంది.

కేజ్రీవాల్ క్షమాపణ చెప్పాలి

- **ఐఏఎస్ అధికారుల సంఘం**

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఫిబ్రవరి 21: ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్షు ప్రకాశ్‌పై దాడి నేపథ్యంలో సీఎం కేజ్రీవాల్ క్షమాపణ చెప్పాలని ఐఏఎస్ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. క్షమాపణ చెప్పేవరకు సీఎం, మంత్రుల భేటీకి హాజరుకాబోమని అధికారులు స్పష్టం చేశారు. సీఎస్‌పై దాడిని ఖండిస్తూ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి బుధవారం విధులకు హాజరయ్యారు. మరోవైపు ఈ కేసులో ఆప్ ఎమ్మెల్యే అమానుతుల్లా ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సలహాదారుడు వీకే జైన్‌ను 3 గంటల పాటు విచారించారు. అన్షు ప్రకాశ్ ఫిర్యాదు మేరకే జైన్‌ను విచారించినట్లు ఢిల్లీ డీసీపీ మధుర్ వర్మ తెలిపారు. మరోసారి ఆయనను విచారించనున్నట్లు వెల్లడించారు. మరోవైపు సీఎస్- ఆప్ ఎమ్మెల్యేల గొడవలో తక్షణమే జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రజా ప్రతినిధులు, అధికారుల మధ్య గొడవల వల్ల ప్రజలు ఇబ్బంది పడతారని, తక్షణమే జోక్యం చేసుకోవాలని న్యాయవాది కేఎస్ వాహి హైకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేశారు.

భర్త పురుషాంగం

కోసేసిన భార్య

జలంధర్, ఫిబ్రవరి 21: తన భర్త వివాహేతర సంబంధం పెట్టుకున్నందుకు భార్య విశ్వరూపం ప్రదర్శించింది. అతని పురుషాంగాన్ని కోసి టాయిలెట్‌లో పడేసిందని పోలీసులు తెలిపారు. బాధితుడు జోగిందర్‌సింగ్ తీవ్రంగా గాయపడి స్థానిక ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య పోరాడుతున్నాడు. రాత్రి జోగిందర్ నిద్రపోతుండగా ఆయన భార్య సుఖ్‌వంత్ కౌర్ ఈ దారుణానికి ఒడిగట్టిందని జలంధర్ ఏసీపీ సతీందర్ కుమార్ తెలిపారు. తన భర్త ఇంకో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ఆమె అనుమానం పెంచుకుందని ఏసీపీ చెప్పారు. భర్త నిద్రిస్తుండగా ఆమె ఆయన తలపై రాడ్డుతో కొట్టడంతో ఆయన అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. అనంతరం ఆమె అతని పురుషాంగాన్ని కోసేసి ఇంట్లోని టాయిలెట్‌లో పడేసిందని ఏసీపీ వివరించారు. తీవ్రంగా రక్తస్రావం కావడంతో బాధితుడి పరిస్థితి విషమంగా ఉంది.

వృద్ధాశ్రమంలో శవ దందా!

మృతదేహాలను కుళ్లబెట్టి
ఎముకలు విదేశాలకు..
కాంచీపురంలో ఘోరం

చెన్నై, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): పట్టెడన్నం పెడతారని వెడితే, కనీసం పాడెకు కూడా కాకుండా చేస్తున్న దుర్మార్గమిది! వృద్ధాశ్రమం ముసుగులో వారి శవాలతో దందా చేస్తున్న దారుణ ఉదంతమిది. వృద్ధాశ్రమంలో చనిపోయిన వారి మృతదేహాలను కుళ్లబెట్టి, బాగా ఎండిన తరువాత ఎముకలను విదేశాలకు అమ్ముకొంటున్న ఓ సంస్థ తీరు నివ్వెరపరుస్తోంది. వృద్ధులను ఎంచుకొని చంపి మరీ ఈ సంస్థ 'శవ' వ్యాపారం చేస్తున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బుధవారం కూరగాయల వ్యాన్‌లో ఈ వృద్ధాశ్రమ నిర్వాహకులు మృతదేహంతో పాటు తరలిస్తున్న ఇద్దరు వృద్ధులను చెన్నై తాంబరంలో వీరు కాపాడారు. కాంచీపురంలోని పాలేశ్వరం గ్రామంలో 19 ఎకరాల విస్తీర్ణంలో విదేశీ నిధులతో సెయింట్ జోసెఫ్ కరుణై ఇల్లమ్' పేరిట వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. నిరాశ్రయులైన వృద్ధులు, మహిళలు, మతిస్థిమితం కోల్పోయినవారు సుమారు 300 మందికిపైగా ఉన్నారు. వీరిలో ఏపీకి చెందిన వృద్ధులు కూడా ఉన్నారు. ఏడేళ్లుగా ఆ వృద్ధాశ్రమం పనితీరుపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వృద్ధాశ్రమం వెనుక భాగంలో విపరీతంగా దుర్వాసన వస్తున్నదని అధికారులకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో చెన్నైలోని తాంబరంలోని ఇరుంబులియూరులోని వృద్ధాశ్రమానికి చెందిన విజయకుమార్(75).. ప్రభుత్వ ఆసుపత్రిలో రెండురోజుల క్రితం మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం విజయకుమార్ మృతదేహాన్ని, సెల్వరాజ్(72), అన్నమ్మాళ్(74) అనే ఇద్దరు వృద్ధులను ఈ వృద్ధాశ్రమం నుండి కాయగూరల వ్యాన్‌లో పాలేశ్వరం ఆశ్రమానికి కొందరు తరలించడానికి ప్రయత్నించారు. తిరుముక్కూడల్ రహదారి వద్ద ఆ వ్యాన్‌లో ఉన్న అన్నమ్మాళ్ 'కాపాడండి కాపాడండి' అంటూ బిగ్గరగా కేకలు పెట్టడంతో స్థానికులు చుట్టుముట్టి నిలిపివేశారు. వ్యాన్ తలుపులు తెరచి చూడగా, కూరగాయల బస్తాలు, గుడ్డతో చుట్టి ఉన్న విజయకుమార్ మృతదేహం కనిపించాయి. సెల్వరాజ్, అన్నమ్మాళ్‌లను వారు కాపాడారు. "మా ఇరువురినీ పాలేశ్వరం వృద్ధాశ్రమానికి అక్రమంగా తరలిస్తున్నారు. ఆ ఆశ్రమానికి వెళితే మా ప్రాణాలు పోతాయి" అని అన్నమ్మాళ్ వాపోయింది. దీంతో ఆ వ్యాన్‌ను నిర్బంధించి డ్రైవర్ రాజేశ్‌ను పోలీసులకు అప్పగించారు. కాగా, తాంబరం ఆశ్రమం నుండి తనను కిడ్నాప్ చేసి చేసుకెళుతున్నట్లు అన్నమ్మాళ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నెలకు 40 శవాలు

కరుణై ఇల్లంలో నెలకు కనీసం 40 మంది చనిపోతున్నట్లు అధికారుల విచారణలో తేలినట్లు సమాచారం. బుధవారం ఉదయం ఆర్డీవో రాజు, తహసిల్దార్ అఖిలాదేవి తనిఖీలు జరపగా దిగ్భ్రాంతికర విషయాలు తెలిశాయి. ఆ ఆశ్రమానికి చేరిన వారి సంఖ్యకు, అందులో ప్రస్తుతం వున్న సంఖ్యకు పొంతనే లేదు. ఆశ్రమంలో మృతిచెందిన వృద్ధుల మృతదేహాలను శ్మశానాలకు తరలించకుండా ఆ ఆశ్రమం వెనుక 20 అడుగుల పొడవు, 40 అడుగుల వెడల్పు కలిగిన తొట్టెలాంటి గదిలో పేర్చిపెడుతున్నారు. ఆ శవాలు బాగా కుళ్లిపోయిన తరువాత మాంసపు భాగాలు ఆ గది దిగువనున్న గోతిలో పడిపోతాయి. ఆ తర్వాత ఎముకల గూళ్లను ఆశ్రమ నిర్వాహకులు విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని కూడా అధికారులకు ఫిర్యాదు అందింది. కాగా, సెయింట్ జోసెఫ్ హోస్పిస్ సంస్థ ఆధ్వర్యంలో దిండుగల్, వేలూరు, దిండుగల్ ప్రాంతాల్లో నడుపుతున్న వృద్ధాశ్రమాలలోనూ అధికారులు విచారణ జరుపుతున్నారు. సెయింట్ జోసెఫ్ హోస్పిస్ సంస్థ నడుపుతున్న ఈ వృద్ధాశ్రమంలో స్థానికులను చేర్చుకోవడం లేదని, ఇతర జిల్లాలకు చెందినవారికి మాత్రమే ఆశ్రయం ఇస్తున్నారని పాలేశ్వరం గ్రామస్థులు వెల్లడించారు.



అన్నమ్మాళ్




శవం పక్కనే వృద్ధుడు సెల్వరాజ్

మొబైల్‌కు రక్షణ కవచం

- **'ఎం-కవచ్' ప్రారంభమై నేటికి ఏడాది పూర్తి**

హైదరాబాద్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో ప్రపంచమంతా అరచేతిలోకి వచ్చేసింది. షాపింగ్ నుంచి బ్యాంకు లావాదేవీల వరకు అన్ని పనులూ చేతిలో ఉండే స్మార్ట్‌ఫోన్‌తోనే చేసేస్తున్నారు. ఇందుకోసం రకరకాల యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుంటున్నారు. ఉచితమే కదా అని ఇన్‌స్టాల్ చేసుకునే కొన్ని యాప్‌లతో మొబైళ్లలోకి మాల్‌వేర్‌లు ప్రవేశిస్తున్నాయి. వీటి ద్వారా సైబర్ నేరగాళ్లు మన మొబైల్ డేటాను తస్కరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సైబర్ నేరగాళ్ల ముప్పును తప్పించుకునేందుకు హైదరాబాద్‌లోని సీడాక్ సాయంతో కేంద్ర ప్రభుత్వం 'ఎం-కవచ్' యాప్‌ను గత ఏడాది అందుబాటులోకి తీసుకొచ్చింది. మొబైళ్లలోని వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించే మాల్‌వేర్లను ఈ యాప్ అడ్డుకుంటుంది.



ఇందులో ఉండే 'యాంటీ థెఫ్ట్' ఫీచర్ ద్వారా ఫోన్ పోగొట్టుకున్నా, ఎవరైనా దొంగిలించినా గుర్తించవచ్చు. దొంగిలించిన వారు మొబైల్‌లో వేరే సిమ్ వేస్తే గుర్తించి ప్రత్యామ్నాయంగా ఇచ్చిన నంబరుకు మెసేజ్ పంపుతుంది. అందులో ఉండే లింక్ ద్వారా మొబైల్‌ను లాక్ చేయవచ్చు. ఆసందేశంతో మొబైల్‌లోని డేటాను తొలగించొచ్చు. ఈ యాప్ అందుబాటులోకి వచ్చి గురువారంతో ఏడాది పూర్తవుతుంది. ఇప్పటివరకు ఈ యాప్‌ను 2.5లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు.

'ఎం-కవచ్' మరిన్ని ప్రత్యేకతలు

- రిమోట్ లాక్ సదుపాయం కలదు.
- బ్లూటూత్, వైఫై, కెమెరా, మొబైల్ డేటాను ఇతరులు వినియోగించకుండా చేయొచ్చు.
- మన స్మార్ట్‌ఫోన్‌లో ఏ యాప్‌లు సురక్షితమైనవో తెలియజేస్తుంది. ఏదైనా మాల్‌వేర్ ఉంటే వెంటనే అప్రమత్తం చేస్తుంది.
- ఇంటర్‌నెట్ వినియోగించేపుడు ఏవైనా అవాంతరాలుంటే.. ఆ పేజీ సురక్షితం కాదని హెచ్చరిస్తుంది.

పీఎన్‌బీ జీఎం జిందాల్ అరెస్టు

నీరవ్‌కు ఎల్‌వోయూలు ఆయన హయాంలోనే మొదలు..

- **ఏడోరోజూ కొనసాగిన ఈడీ సోదాలు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: పీఎన్‌బీ కుంభకోణంలో సీబీ ఐ, ఈడీ దర్యాప్తు ముమ్మరంగా జరుగుతోంది. సీబీఐ అధికారులు బుధవారం పంజాబ్ నేషనల్ బ్యాంకు జీఎం రాజేశ్ జిందాల్‌ను అరెస్టు చేశారు. రూ.11,400 కోట్ల కుంభకోణం జరిగిన ముంబైలోని బ్రాడీ రోడ్డు పీఎన్‌బీ శాఖ అధిపతిగా 2009-11 వరకు పనిచేసిన జిందాల్‌ను అధికారులు విచారిస్తున్నారు. నీరవ్ మోదీ కంపెనీలకు అడ్డగోలుగా ఎల్‌వోయూలు జారీచేయడం ఈయన కాలంలోనే ప్రారంభమైందని తెలిపారు. జిందాల్ ప్రస్తుతం ఢిల్లీలోని పీఎన్‌బీ ప్రధాన కార్యాలయంలో జీఎంగా పనిచేస్తున్నారు. సీబీఐ అధికారులు ముంబైకి 100 కిలోమీటర్ల దూరంలో అరేబియా సముద్ర తీరంలో ఉన్న నీరవ్ ఫాంహౌస్‌కు సీలు వేశారు. 1.5 ఎకరాల్లో ఉన్న ఈ విలాసవంతమైన ఫాంహౌస్‌ను నీరవ్ 2004లో రూ.32 కోట్లకు కొనుగోలు చేశారు. ఈ కేసులో అరెస్టు చేసిన ఆరుగురు వ్యక్తులను సీబీఐ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి మార్చి 3 వరకు రిమాండ్ విధించారు. మరోవైపు ఈడీ అధికారులు ఏడో రోజూ దాడులు కొనసాగించారు. కుంభకోణం ప్రధాన సూత్రధారులైన నీరవ్, మెహుల్ చోక్సీలకు చెందిన సంస్థల్లో విస్తృత తనిఖీలు చేస్తున్నారు. బుధవారం ముంబైలోని 4 డొల్ల కంపెనీలు సహా దేశవ్యాప్తంగా 17 చోట్ల సోదాలు చేశారు. నీరవ్ మనీలాండరింగ్‌కు ఉపయోగించిన డొల్ల కంపెనీలపై ఆదాయ పన్ను(ఐటీ) శాఖ కూడా చర్యలు తీసుకుంటోంది. రాబో యే రోజుల్లో మరిన్ని డొల్ల కంపెనీలు బయటపడతాయని ఓ అధికారి చెప్పారు. ఈ కేసులో ఇప్పటికే రూ.5,726 కోట్ల విలువైన వజ్రాలు, బంగారు ఆభరణాలు, ఇతర రాళ్లను సీజ్ చేశారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మరిన్ని ఆస్తులను సీజ్ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఐటీ శాఖ బుధవారం నీరవ్‌కు చెందిన రూ.145.74 కోట్లను అటాచ్ చేసింది. ఇప్పటివరకు 141 బ్యాంకు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లను అటాచ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

లాల్ బహదూర్ బాకీ పడ్డపుడు!

ఒకరికి కోట్లకు బలిసిన అవినీతి. మరొకరిది ప్రధాని తనయుడైనా అప్పు తీర్చాలని ఆశయం. పంజాబ్ నేషనల్ బ్యాంకుకు వేలకోట్లు బకాయి పడిన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ వాటిని చెల్లించే ప్రసక్తే లేదని బల్లగుద్ది నిస్సిగ్గుగా చెప్పారు.



మరోపక్క ఇదే బ్యాంకుకు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి తనయుడు అనిల్ శాస్త్రి తన తండ్రి చేసిన కారు రుణం అప్పు తాలూఖా పైసాతో సహా చెల్లించేశారు. 1964లో ప్రధాని హోదాలో ఉన్న లాల్ బహదూర్ శాస్త్రి రూ.12000కు పాత ఫియట్ కారును చూశారు. తన దగ్గర రూ.7 వేలు ఉన్నాయి. చివరకు పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.5 వేలు రుణం ఇచ్చింది. వాటితో కారును కొన్నారు. 1966లో ఆయన చనిపోగానే తల్లి ఆదేశంపై శాస్త్రి తనయులు అప్పు తీర్చారు.

పీఎన్‌బీపై సిట్ అక్కర్లేదు: కేంద్రం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంపై సిట్‌తో విచారణ జరిపించాల్సిన అవసరం లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇప్పటికే కేసు నమోదైందని, దర్యాప్తు జరుగుతోందని వివరించింది. పీఎన్‌బీ కుంభకోణంపై సిట్‌తో దర్యాప్తు జరిపించాలని, విదేశాలకు పారిపోయిన నీరవ్‌ను ఇక్కడికి రప్పించాలని కోరుతూ న్యాయవాది వినీత్ ధండా పిల్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. కేంద్రం తరపున అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ వాదనలు వినిపించారు.

నీరవ్, రాఫెల్ ఉండగా కొత్త ఐడియాలెందుకు?

- **స్కాంలపై మోదీ నోరు విప్పాలి: రాహుల్**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: రాఫెల్, నీరవ్ మోదీ కుంభకోణాలపై ప్రధాని మోదీ తన మౌనాన్ని వీడాల్సిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఫిబ్రవరిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమానికి ఐడియాలివ్వాల్సిందిగా ప్రధాని కోరగా, దానికి రాహుల్ వ్యంగ్యంగా స్పందించారు. "మన్‌కీ బాత్ పేరిట మీరు చేసే ఏకపాత్రాభియనంలో మీరు వేటి గురించి మాట్లాడాలని ప్రజలు కోరుకుంటున్నారో అవి మీ మనసుకు తెలుసు ఇంకా కొత్తగా ఐడియాలు ఎందుకు" అన్నారు.

టీచర్.. నిన్ను రేప్ చేస్తా

గుర్గావ్ విద్యార్థి దుడుకు చేష్ట

టీచర్‌తో సెక్స్ కు మరో స్టూడెంట్ మెయిల్

గుర్గావ్, ఫిబ్రవరి 21: ఢిల్లీ శివార్లలోని గుర్గావ్ లోని ర్యాన్ పబ్లిక్ స్కూలు విద్యార్థి హత్యోదంతం ఇంకా మరువకముందే మరో కార్పొరేట్ స్కూలు విద్యార్థులు శ్రుతి మించి ప్రవర్తిస్తున్న వైనం తాజాగా బయటపడింది. చదువు చెబుతున్న టీచర్‌ను, ఆమె కూతుర్ని రేప్ చేస్తానంటూ ఓ పదమూడేళ్ల విద్యార్థి ఫేస్‌బుక్‌లో పోస్ట్ పెట్టడం సంచలనం రేపింది. ఆమె వెంటనే దీనిపై స్కూలు యాజమాన్యానికి, జిల్లా శిశు సంక్షేమ అధికారిణికి ఫిర్యాదు చేసింది. ఈ పోస్ట్ పెట్టిన విద్యార్థికి, టీచర్ కూతురు క్లాస్‌మేట్. దీనిని చూసిన దగ్గర నుంచి ఆ విద్యార్థిని స్కూలుకు వెళ్లడం మానేసింది.. ఇంట్లో భయంతో ఓ గదిలో తలుపేసుక్కూచుంది. ఇక మరో విద్యార్థి ఇంకో అడుగు ముందుకేసి- 'మీతో సెక్స్‌కు, కేండిల్‌లైట్ డేటింగ్‌కు, జాయ్‌రైడ్‌కు నేను రెడీ..' అని ఏకంగా మరో టీచర్‌కు ఈమెయిల్ పంపాడు. ఇది మరింత వివాదాస్పదంగా మారింది.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Balanagar (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.